# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## గురువారం, డిసెంబర్ 20, 2001

**11శా. స. VI స. వాల్యూం -- III నంబరు -- 2**

**శకసంవత్సరము - 1923, అగ్రాయణ -29**

***THURSDAY, THE 20th DECEMBER, 2001***

**11 L.A. VI S. VOL-- III No. 2**
**29 - AGRAYAN , 1923 - S.E.**

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఆరవ సమావేశము : రెండవ రోజు )
గురువారము, డిసెంబర్ 20, 2001
సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. ప్రకటన

ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి

7. సభాకార్యక్రమము

8. సంతాప ప్రతిపాదనలు

కొంతమంది మాజీ శాసనసభ్యుల మృతి పట్ల

9. ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయాలు

   1. జైళ్లలో ఖైదీల సమస్యల గురించి
   2. సోమశిల ప్రాజెక్టు క్రింద సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించుట గురించి

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

   1. తోటపల్లి రెగ్యులేటర్‌ను రిజర్వాయరుగా మార్చుట మరియు పెద్దగడ్డ జలాశయ నిర్మాణము గురిం చి
   2. పనికి ఆహారం పథకం అములులో అవకతవకల గురించి

11. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

12. సభా సమక్షంలో పెట్టిన పత్రము

13 ప్రభుత్వ బిల్లు

**2001,** ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

14. లఘు చర్చ

వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురించి

15. ప్రభుత్వ తీర్మానము

పనికి ఆహారం పథకాన్ని వచ్చే వర్షాకాలం వరకు కొనసాగించాలని కోరుతూ

------

## సభాకార్యక్రమము

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డి (మడకసిర):- అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు నల్ల బెల్లంపై నిషేధాన్ని ఎత్తివేస్తామని ఒప్పుకున్నారు. అలా చెప్పి ఈ రోజు నిషేధాన్ని కంటిన్యూ చేస్తే రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీసం వారిని ఒక స్టేట్‌మెంట్‌తో నయినా యిక్కడకు రమ్మని చెప్పండి .

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, దయచేసి మా అడ్జర్న్‌మెంట్ మోషన్ అడ్మిట్ చేయండి.

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajashekar Reddy and others regarding restriction imposed on the sale of black jaggary in the tate, Adjournment Motion given notice of by Sri N. Narasimhaiah regarding agitation by sugar crane growers in the state in general and in Chittur in particular over restriction imposed on the sale of black jaggary and the Adjournment Motion given notice of by Sri K. Chandrasekhar Rao regarding restriction imposed on the sale of black jaggary have been disallowed and if you all come in another form, I will definitely allow.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి ః– అధ్యక్షా, ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనా లేదు.

శ్రీ టి. సీతారాం ః– అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఈ విషయమై మీటింగు అరేంజ్ చేయడం జరిగింది. అందుకు సంబంధించిన అధికారులందరినీ ఉదయం 10.30 గంటలకు సమావేశానికి ఎలవ్ చేస్తున్నాము. ఆ మీటింగులో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది .

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డి ః– అధ్యక్షా, ఆల్ పార్టీలను మీటింగుకు పిలవమనండి. హౌస్ జరుగుతున్నది. ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్స్‌ను మీటింగుకు పిలవమనండి.

శ్రీ టి. సీతారాం ః– అధ్యక్షా, మేము మీటింగులో తీసుకున్న నిర్ణయాన్ని సభకు వచ్చి తెలియజేస్తాము.

(అంతరాయం )

మేము తీసుకున్న నిర్ణయాన్ని సభకు తెలియజేస్తాము. ప్రభుత్వానికి రైతుల పట్ల సంపూర్ణ విశ్వాసం వుంది. మేము తీసుకున్న నిర్ణయాన్ని సభకు తెలియజేస్తాము.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి ః– అధ్యక్షా, రైతుల మీద మాకూ విశ్వాసం వుంది. దానిని మీరు పరిగణనలోకి తీసుకోవాలి.

మేడమ్ స్పీకర్ ః– గవర్నమెంటు తరఫున వారు చెప్పారు. లేదంటే మీరు వేరే విధంగా రండి.

డా.వై.ఎస్.రాజ శేఖర రెడ్డి (పులివెందుల)ః– అధ్యక్షా, ఈ సమస్య పైన మేము వాయిదా తీర్మానము యిచ్చాము. దానికి ప్రభుత్వం రెస్పాండ్ అయింది. మీటింగు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి చర్యా పారదర్శకంగా వుండాలి. ఆ మీటింగుకు అన్ని పార్టీల వారిని , ఫ్లోర్ లీడర్స్‌ను పిలవాలి. హౌస్ లో మేము రైజ్ చేసిన ఇష్యూలో ఫ్లోర్ లీడర్స్, ఆల్ పార్టీలకు చెందిన ప్రతినిధులను తీసుకునే సంప్రదాయాలు వున్నాయి. దానిని వారు పాటించాలి. అసలు ఆయన ఏ విధమైన మీటింగుకు పిలిచారో మాకు తెలియదు. ఆయన మీటింగులో మిగిలిన పార్టీల ప్రతినిధులను పిలిస్తే యిబ్బంది కలుగుతుందా? వారికి ఏమయినా నష్టం వాటిల్లుతుందా చెప్పమనండి?
ఉ. 8.40

శ్రీ కె.చంద్రశేఖరరావు(సిద్దిపేట); అధ్యక్షా, వాయిదా తీర్మానం ఇస్తే మీరు డిస్ఎలౌ చేశారు . ప్రతిపక్షాలు అడ్డుకోవలసిన పెద్ద విశేషమైన అంశం ఏమిలేదు. ప్రభుత్వం కూడా పంతానికి పోవలసిన అవసరం లేదు. సమస్య వుంది రైతులోకం ఆందోళనలో వుంది. ప్రభుత్వం పెట్టే మీటింగ్‌లో ప్రతిపక్షాలను కలవవచ్చు. అందులో ఏమివుంది పెద్ద బ్రహ్మరహస్యం. దానికి అంత పంతానికి పోవడం ఎందుకండీ.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఇంతకు ముందే మంత్రిగారు చెప్పారు. ఈ యొక్క నల్లబెల్లం విషయం ప్రభుత్వ దృష్టికి రావడం ప్రభుత్వం దాని మీద కాన్‌సెంట్రేట్ చేయడం జరిగింది. ఇవాళ గం . 10.30 ని.లకు మీటింగ్ పెట్టి దాని మీద ఒక నిర్ణయం తీసుకోడానికి ప్రభుత్వం ఫర్మ్‌గా వుంది. వారు ఇచ్చింది ఎడ్జర్నమెంటు మోషన్, ఎడ్జర్నమెంటు మోషన్ మీద మంత్రిగారు మీటింగ్ గురించి వివరాలు చెప్పడం జరిగింది. మీరు ఆల్‌రెడీ దీనిని కన్‌వర్టు చేసి వేరే రూలు క్రింద రమ్మన్నారు. వేరే రూలు క్రింద వస్తే అది ఎప్పుడైన డిస్‌కస్ చేయవచ్చు. దానికి ప్రభుత్వానికి ఏమి అభ్యంతరం లేదు. ముఖ్యంగా ఇవాళ ప్రభుత్వం ఈ ఇస్యూ మీద కేంద్రీకరించి సాయంత్రం లోపల ఒక నిర్ణయం తీసుకొని హౌస్‌కి తెలియపరుస్తాము. ఈ హౌస్‌కి తెలియపర్చిన తరువాత వాళ్లకి ఏమైనా అభ్యంతరాలు వుంటే మళ్లీ డిస్‌కస్ చేయవచ్చు మాకు అభ్యంతరం లేదు.

డా .వై.ఎస్.రాజశేఖరరెడ్డి;అధ్యక్షా, ఆ మీటింగ్‌కు మిగిలిన ప్రతిపక్షాలను పిలవండి వాళ్ల అభిప్రాయాలు కూడా వినండి. ప్రభుత్వాన్ని ఒక నిర్ణయం తీసుకొమని అంటున్నాము, తప్పు ఏమిటి? ఈ హౌస్‌ను కాన్ఫిడెన్సులోకి తీసుకోవడంలో ఏమైనా తప్పు వున్నదో చెప్పమనండి . అది రహస్యమైన మీటింగా ఎవరు వినకూడని మీటింగా చెప్పమనండి. గం .10.30 ని.లకు మీటింగ్ పెట్టామని అంటున్నారు ఆ మీటింగ్‌లో రైతులయొక్క బాధలు ప్రతిపక్షపార్టీలకు సంబంధించిన ప్రతినిధుల ద్వారా వినమని కోరుతున్నాము. అంతకంటే మేము ఏమి కోరడం లేదు. అది తప్పా, చేయకూడని పనా చెప్పమనండి.

శ్రీ టి.సీతారామ్; అధ్యక్షా, మేము అధికారులతో డిపార్టుమెంటల్ మీటింగ్ పెట్టి ఈ సమస్య మీద డిస్‌కస్ చేస్తున్నాము. దాంట్లో తీసుకున్న నిర్ణయాలు సభకు తెలియచేస్తామని అన్నాము. మేము సభకు తెలియచేసిన తరువాత దాని మీద ఏమైనా అభిప్రాయలు వుంటే తెలియచేయండి. డిస్‌కస్ చేయండి. అవసరం అనుకొంటే వాళ్ల అభిప్రాయలు చెప్పమనండి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ గవర్నమెంటు అనవసరంగా రిజిడ్‌గా వున్నది. ఆ మీటింగ్‌లో శాసన సభకు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన శాసన సభ్యుల ద్వారా వినమంటే దానికి ప్రెస్టేజ్‌కి పోతున్నారు. మాకు అయితే అర్థం కావడం లేదు. గవర్నమెంటు అనవసరంగా ప్రెస్టేజ్‌కు పోతుంది.

SRI Y. RAMAKRISHNUDU: It is not at all an all party meeting. It is only an internal departmental meeting wherein a decision will be taken by the Government and when Assembly Session is on, it is the duty of the Government to inform the same to the august House. The Chair has already disallowed the Adjournment Motions given by various parties in the House. More than that there is no need to tell anything. I request the Chair to take-up the Question Hour.

MADAM SPEAKER: Let us go to Question Hour.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, ఆ మీటింగ్‌కు ఫ్లోర్ లీడర్సును పలివండి.

మేడమ్ స్పీకర్: దివాకరరెడ్డిగారు మీరు కూర్చోండి. వారి అభిప్రాయలు వారు చెప్పారు, మీ అభిప్రాయలు వీరు చెప్పారు. కూర్చోండి, ప్లీజ్.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నిన్న బిజినెస్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. అసెంబ్లీ సమావేశాలు 100 రోజులకు పెంచాలని మేము చాలా గట్టిగా కోరాము. కేవలం 50 రోజుల మటుకే కుదించి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.

ప్రజా ప్రాముఖ్యం గల సమస్యలు చాలా వున్నాయి. ఉదాహరణకు ఈ సెషన్‌లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు, పనికి ఆహారం పథకం, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఆస్థుల అమ్మకాలు, బలహీనవర్గాల గృహనిర్మాణంలో జరుగుతున్న అవకతవకలు, నేరచరిత్ర, అవినీతిపరులకు మంత్రివర్గంలో స్థానం, వెలుగోడు,అలగనూరు ప్రాజెక్టులలో జరిగిన అవకతవకలు, ప్రభుత్వ ఆసుపత్రులలో రుసుము వసూలు, ఇండియా సిమెంటు కంపెనీలకు కోట్లాది రూపాయాలు పన్నులలో రాయితీలు, భూకుంభకోణాలు, అర్చకుల సమస్యలు, ప్రయివేటు విధ్యుత్ ప్రాజెక్టులు .

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I am on Point of Order.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు,...............

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I am on a Point of Order.

MADAM SPEAKER: Yes, what is your Point of Order?

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, మన బిజినెస్ రూల్సు ప్రకారంగా, మన ట్రెడిషన్ ప్రకారంగా మొదట క్వొశ్చన్ అవర్ వుంటుంది. క్వొశ్చన్ అవర్ అయిన తరువాత సభ్యులు సభ్యులకు ఏమైన అభ్యంతారాలు వుంటే అప్పుడు రైజ్ చేయవచ్చు. జీరో అవర్లో రెయిజ్ చేయవచ్చు లేకపోతే స్పెషల్ మెన్షన్ క్రింద మీ దగ్గర పర్మిషన్ తీసుకొని రెయిజ్ చేయవచ్చు. అందువల్ల క్వొశ్చన్ అవర్లో ఏ విధమైనటువంటి పాయింట్సు రెయిజ్ చేయడానికి వీలులేదు. ఎడ్జెర్నమెంటు మోషన్ ఇచ్చారు అది అయిపోయింది క్వొశ్చన్ అవర్ అయిపోయిన తరువాత జీరో అవర్ వస్తుంది. జీరో అవర్లో వాళ్లకి ఏదైనా అబ్జక్షన్ వుంటే రెయిజ్ చేయవచ్చు. దానికి గవర్నమెంటు తరఫున రిప్లయి చెప్పడానికి సిద్దముగా వున్నాము. మధ్యలో లేచి మా పాయింట్ ఆఫ్ ఆర్డర్ వినండి అని చెప్పడం ఇది సరైన పద్దతి కాదు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మీ పర్మిషన్‌తో నేను మాట్లాడడం జరిగింది. నేను మాట్లాడుతున్నప్పుడు మైక్ కట్ కావడం చాలా విచారకరం . దయచేసి ఇటువంటి పరిస్థితులు రానీయకుండా చూడండి.

MADAM SPEAKER: I have called you several times, but you are not listening to me. If you don't listen to me, what can I do?

DR. Y.S. RAJASHEKHAR REDDY: Madam Speaker, ఎయిడెడ్ లెక్చరర్సు, ఉపాధ్యాయుల సమస్యలు,ఎస్.సి., ఎస్.టి., మహిళలపైన జరుగుతున్న అత్యాచారాలు, వాటర్ రెగ్యులేటరీ కమీషన్, బిసి, ఎస్.సి., ఎస్.టి , విద్యార్థులకు స్కాలర్‌షిప్పు చెల్లింపులు,గ్రామ సచివాలయం, స్థానిక సంస్థలకు అధికారాలు, గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, జె.కె.ట్రస్టుస్కామ్, అనియత విద్యాభోధకుల సమస్యలు, విద్యాసంస్థలలో ర్యాగింగ్,కుప్పం ప్రాజెక్టు, రెండవ విడత ప్రయివేటీకరణ, పెండింగ్ ప్రాజెక్టులు, ఇటువంటివి చాలా చాలా సమస్యలు ఉన్నాయి. నిన్నేమో కండోలెన్సు మోషన్సుతో సమయం గడిచిపోయింది. ఈ సమస్యలు గురించి మాట్లాడడానికి ఈ పది రోజులు చాలవు . ప్రతి సంవత్సరం కనీసం వంద రోజులు సమావేశాలు ఏర్పాటు చేయాలని స్పీకర్ల సమావేశాల్లో చాలా సార్లు నిర్ణయం తీసుకోబడ్డది. కాని ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చలనం లేదు ,స్పందనలేదు. గత నెలలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన బాలయోగిగారు లోకసభ స్పీకర్‌గా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ప్రభుత్వ పక్షాలు, ప్రతిపక్షాలు అన్నీ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లను పిలపించి పెట్టిన మీటింగ్‌లో కూడా పెద్ద రాష్ట్రాలకు సంబంధించిన అసెంబ్లీలో వంద రోజులు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయించాలని, చిన్న రాష్ట్రాలకు సంబంధించిన అసెంబ్లీలు 60 రోజులు ఖచ్చితంగా సమావేశంకావాలని వారు చెప్పిన ఆ రికమెండేషన్ కూడా పెడచెవిన పెట్టారు. అంతకు

ముందు మూడు సంవత్సరాల క్రితం స్పీకర్సు కాన్ఫరెన్సు లో చేసిన ఇదే రికమెండేషన్‌ను పెడచెవిన పెట్టారు. ఈ ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణలకు వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం ఏమాత్రం చెలనం లేకుండా స్పందన లేకుండా ఉన్నందులకు నిరసనగా ఇవాళ మేము గం .9.30 ని.ల దాకా లేచి నిలబడి క్వొశ్చన్ అవర్లోపాల్గొనే కార్యక్రమలు చేయాలని అనుకున్నాము. మా సభ్యులు అందరూ కూడా ఈ గంట సేపు లేచి నిలబడతారు. మేము అందరం లేచి నిలబడతాము.

( కాంగ్రేస్ సభ్యులు అందరు తమ తమ స్థానాలలో నుంచి లేచి నిలబడ్డారు.)

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులకు సబ్‌మిషన్ చేద్దామని అనుకున్నాను. అధ్యక్షా, నాగరిక ప్రపంచంలో మనం కొన్ని పద్దతులను అవలంబిస్తున్నాము. ఆ పద్దతి ప్రకారంగానే మేము వెళ్లడం జరుగుతున్నది. మన రూల్సులో క్వొశ్చన్ అవర్‌తో మన సభను ప్రారంబించాలి. గౌరవ ప్రతిపక్ష నాయకునికి తెలియని విషయం కానే కాదు.
ఉ.8.50

ప్రజాస్వామ్యంలో ఇతరుల హక్కులను హరించేట్లు ప్రవర్తించటం వారికి తగదు. Let us evolve some procedure where we can function democratically within a frame work. మా ఇష్టం వచ్చింది మేము చేస్తాము, హౌస్‌ను మా ఇష్టం వచ్చిన ట్లు నడపాలంటే this is nothing but a feudal tendency. This is totally incorrect. This demonstrates their undemocratic attitude. వారు అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని రోజులు హౌస్ నడిపారు? 38 రోజులు మాత్రమే నడిపారు. 5 సంవత్సరాల యావరేజ్ తీసుకుంటే ఏనాడు 45 రోజులు దాటలేదు. వారి పరిపాలనలో ఉన్న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈనాటికీ హౌస్ 42 రోజులకు మించి నడపటంలేదు. These are dual standards. These are incorrect. We have certain rules and procedures and we have to work accordingly. హౌస్ టైమ్ వృథా చేయటం, హౌస్ ఛీజీటౌటఛ్చీటలో ఉన్నప్పుడు వారు మాత్రమే మాట్లాడి మిగిలిన వారెవరూ మాట్లాడరాదని చెప్పటం తగదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): నిన్న ఉదయం మనం బి.ఎ.సి.లో డిస్కస్ చేసినప్పుడు మాట్లాడవలసిన అంశాలు చాలా ఉన్నాయని, టైమ్ సరిపోదు కాబట్టి వర్కింగ్ డేస్ పెంచాలని మొదలగు విషయాలన్నీ మాట్లాడుకున్నాము. అదే సందర్భంలో హౌస్ ఏవిధంగా కండక్ట్ చేసుకోవాలనే అంశంపై రాజశేఖరరె డ్డిగారు మాట్లాడుతూ హౌస్ ఆర్డర్‌లో ఉన్నప్పుడు మాత్రమే మైక్ ఇవ్వాలని, మిగిలిన సమయాల్లో మైక్ ఇవ్వకూడదని సజస్ట్ చేశారు. ఇది క్వశ్చన్ అవర్‌కు ఉద్దేశించబడిన సమయం. క్వశ్చన్ అవర్ అందరు సభ్యులకూ సంబంధించినది. హౌస్‌లో సభ్యులు ఈవిధంగా ప్రొటెస్ట్ చేసి నిలబడితే హౌస్ ఆర్డర్‌లో ఉన్నట్లా, లేనట్లా? రాజశేఖరరెడ్డిగారు చెప్పాలి. హౌస్ ఆర్డర్‌లో ఉందంటే ఈవిధంగానే సభ్యులు నిలబడి క్వశ్చన్ అవర్ పూర్తిచేయవచ్చు, ఆర్డర్‌లో లేదంటే అందుకు ఎవరు కారణమో చెప్పాలి.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్): గవర్నమెంట్ ఆర్డర్‌లో ఉందా? What is happening? Do you like it?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: శ్రీనివాస్‌గారూ, ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో ఏది ఇష్టమో, ఏది కష్టమో, ఏది ప్రజలకు అవసరమైనదో, ఏది అనవసరమైనదో డిస్కస్ చేయటానికే మనం ఇక్కడకు వచ్చాము. మీరు మీ అభిప్రాయాలు చెప్పటానికి, మేము మా అభిప్రాయాలు చెప్పటానికి, ప్రభుత్వం తరపున వారు సమాధానం చెప్పటానికి ఇక్కడ అవకాశం ఉన్నది. ప్రభుత్వాన్ని పశ్నలు అడగటానికే మనం ఈ హౌస్‌కు వచ్చాము. ప్రజలకు సంబంధించిన ఇష్యూస్ అడగటానికి సిద్ధంగా లేనట్లయితే మనం ఎందుకొరకు ఈ హౌస్‌కు వచ్చాము? డెమొక్రటిక్ సిస్టమ్‌లో అడిగే హక్కు మనకు ఉన్నది. ఆ హక్కును సద్వినియోగం చేసుకోవాలి. దానికి పద్ధతులు ఉన్నాయి. ఏ పద్ధతిలో చేయాలనుకుంటున్నారో తెలియచేయవలసినదిగా రాజశేఖరరెడ్డిగారిని

రిక్వెస్ట్ చేస్తున్నాను. నిన్న మీరు బి.ఎ.సి.లో మాట్లాడినదానికి, ఈరోజు ఇక్కడ చేస్తున్నదానికి వ్యత్యాసాన్ని ఎక్స్‌ప్లెయిన్ చేసి చెప్పండి. Is the House in order? If you want to protest, you can protest or stage a walk-out. Then we can proceed with the Question hour. హౌస్ ఆర్డర్‌లో ఉందంటే క్వశ్చన్ అవర్ మనం తీసుకోవచ్చు. హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు మిగిలిన సబ్జక్ట్స్ ఏవీ తీసుకోవద్దని నిన్న మీరే చెప్పారు. అందుకు స్పీకర్‌గారు యాక్సెప్ట్ చేశారు. దాని విషయం చెప్పండి.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రేకల్): తమరి ద్వారా గౌరవసభ్యులందరినీ కోరేదేమంటే ప్రత్యేకించి బి.ఎ.సి.లో మనం అనేక విషయాలు చర్చించాము. అదే సందర్భంలో టైమ్ సరిపోవటం లేదని చెప్పాము. పెట్టిన రోజులు కూడా క్రిటికల్‌గా సెట్ చేసి అటూ, ఇటూ కదలకుండా చేస్తున్నారు. శనివారం, ఆదివారం కూడా పెట్టడంవలన, మినిమమ్ రిలీఫ్ లేకపోవటంవలన సరైన విధానంలో సభలో వివిధ అంశాలను ప్రెజంట్ చేసే పరిస్థితి లేదని చెప్పాము. అయినప్పటికీ ప్రభుత్వం వినకుండా 30వ తేదీ దాటవద్దని, 31వ తేదీ దాటవద్దని గత సెషన్‌లో పెట్టినట్లే ఇప్పుడు కూడా పెట్టటం జరిగింది. ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌కు, అపోజిషన్ లీడర్స్ కాన్ఫరెన్స్‌కు మనందరం అటెండ్ అయ్యాము. అక్కడ అనుకున్నదేమంటే ప్రభుత్వం సమస్యలను పరిశీలించి పాజిటివ్ నేచర్‌తో ముందుకురావాలని, ప్రభుత్వం రెచ్చగొట్టే ధోరణిలో మరియు దాటవేసే ధోరణిలో ఉండకూడదని అనుకున్నాము. అది మరచిపోయి ప్రతిపక్షాలు కలసిరావటంలేదంటే ఏవిధంగా కరెక్ట్? ప్రస్తుత పార్లమెంట్ స్పీకర్ బాలయోగిగారు శాసనసభ సంవత్సరంలో 100 రోజులు సమావేశమవ్వాలని చెప్పారు. మన రాష్ట్రానికి చెందిని మన స్పీకర్‌ను కూడా ఆనర్‌చేయటానికి, ఒక్క మాటైనా వినటానికి కూడా సిద్ధంగా లేకపోతే ఎట్లా? ప్రభుత్వం ఈ అంశాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకపోతే ఎట్లా?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి): స్పీకర్ విచక్షణాధికారానికి సంబంధించి Rule.38 says that "Unless the Speaker otherwise directs that the first hour of every sitting shall be available for asking and answering of the questions." క్వశ్చన్ అవర్‌ను ఇంటెన్షనల్‌గా ప్రతిసారీ నిరోధించటం సరైనది కాదు. Rule 5(a) of the Rules says that "Every Member shall also take an oath before taking his seat to the effect that he would abide by the Rules, observes etiquette and respect the conventions of the House.' ఈనాడు తీసుకున్న oath కు భిన్నంగా వ్యవహరిస్తాము, లేచి నిలబడతామంటే ఎట్లా? నిలబడి ఉంటే హౌస్ ఆర్డర్‌లో ఉన్నట్లు ఎట్లా అవుతుంది? బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకోవాలిగాని క్వశ్చన్ అవర్‌ను నిరోధించే హక్కు వారికి లేదు. ఇది సరైన విధానం కాదు. ప్రజాస్వామ్యంలో అందరికీ అవకాశం ఉండాలి.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి, let us go to question hour.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ గౌరవసభ్యులు లేచి నిలబడితే హౌస్ ఆర్డర్‌లో ఉన్నట్లా, లేనట్లా అనే విషయాన్ని నన్ను క్లారిఫై చేయమని కోరారు. హౌస్ ఆర్డర్‌లో ఉందనుకుంటే రెగ్యులర్ బిజినెస్ టేకప్ చేయమని, హౌస్ ఆర్డర్‌లో లేదనుకుంటే ఆర్డర్‌లోకి తెచ్చే బాధ్యతను నన్ను తీసుకోమని అనటం జరిగింది. ఈ పద్ధతిలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడవలసిన బాధ్యత ప్రతిపక్షంపైన, ప్రభుత్వంపైన ఉన్నది. అసలు అన్నింటికంటే ముఖ్యంగా ఈ సభకు మనలను ఎన్నికచేసి పంపిన ప్రజలకు మనం పూర్తి బాధ్యత వహించవలసి ఉన్నది. వారి ప్రతినిధులుగా మనం వారి సమస్యలను చర్చించాలి. అందుకు సమయం చాలటంలేదు. స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో ప్రధాన ప్రతిపక్షాలు, ప్రభుత్వం చేసిన రికమండేషన్స్ ప్రకారం వివిధ రాష్ట్ర అసెంబ్లీలలో ప్రజా సమస్యలను చర్చించటం కోసం 100 రోజులపాటు సభ నిర్వహించాలి.

MADAM SPEAKER: There are so many recommendations. మీరు అది ఒక్కటే చెబుతున్నారు. అందుకనే నేను నిన్న బి.ఎ.సి. మీటింగ్‌లో చెప్పాను. డ్రాఫ్ట్ పూర్తయినది. స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో చేసిన రిజల్యూషన్స్ తాలూకు కాపీని మెంబర్స్ అందరకూ పంపిస్తాను. మీరందరూ చూడండి, చూసిన తరువాత డిస్కస్ చేద్దామని చెప్పాను.

ఉ 9.00

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మీరు చెప్పిన విషయం కూడా వాస్తవమే. కాని అన్నింటికంటె ముఖ్యంగా వార్తా పత్రికలలో చాలా ప్రముఖంగా వచ్చిన రెకమెండేషన్ ఇది. అటువంటపుడు ఈ రెకమెండేషన్ పట్ల స్పందించవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం . అయితే ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. అవసరమైన విషయాలపై ప్రభుత్వం స్పందించడం కోసం మహాత్మాగాంధీ గారు సత్యాగ్రహం చేస్తూ వచ్చారు. ఎప్పుడు అవసరమైతే అప్పుడు ప్రభుత్వం స్పందించకపోతే సత్యాగ్రహం చేయడం మహాత్మాగాంధీ గారు ఈ దేశానికి చెప్పిన పాఠం . ఈనాడు ప్రభుత్వం స్పందించడం లేదు కాబట్టి నిలబడి మమ్ములను మేము శిక్షించుకుంటున్నాం . ప్రభుత్వాన్ని కన్విన్స్ చేయలేకపోయామని మమ్మల్ని మేము శిక్షించుకుంటున్నాం . మేము పడుతున్న కష్టాలను చూసి ప్రభుత్వ పక్షానికి ఏమైనా కనికరం కలుగుతుందేమోననే ఉద్దేశ్యంతో మేము ఈ విధంగా నిలబడుతున్నామే తప్ప ఈ హౌస్‌ను డిసార్డర్‌లో పెట్టడం కోసం, ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయాలని, క్వశ్చన్ అవర్ జరగకుండా చేయాలనే ఉద్దేశ్యం మాకు ఏమాత్రం లేదు . ఎటువంటి దురుద్దేశ్యం లేదు కాబట్టే మేము నిలబడి క్వశ్చన్ అవర్‌లో పార్టిసిపేట్ చేస్తున్నాం, నుంచొని పార్టిసిపేట్ చేయడానికి మాకు అవకాశం ఇవ్వండి. మా కష్టాలను, మా శిక్షను చూసైనా ప్రభుత్వానికి సంతోషం కలుగుతుందేమో? దాని వల్ల ప్రజలకు కూడా సంతోషం కలుగుతుందేమోనని మా సభ్యులందరినీ లేచి నిలబడమని కోరుతున్నాను.

(డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులంతా తమతమ సీట్ల లో లేచి నిలబడ్డారు.)

MADAM SPEAKER: I have to take a decision.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్ రెడ్డి గారు తనకు అనుకూలంగా నిలబడమని, మళ్లీ కూర్చోమని, ఆ తర్వాత మళ్లీ నిలబడమని తమ సభ్యులను కోరుతున్నారు.

(అంతరాయం)

I am telling you as to how they are maintaining discipline. తాను మాట్లాడుతున్నపుడు కూర్చోమని చెప్పడం, ప్రభుత్వం వైపు నుంచి ఎవరైనా మాట్లాడుతున్నపుడు లేచి నిలబడమని చెబుతున్నారు. హౌస్‌కు సంబంధించి చాలా రూల్స్, రూలింగ్స్ వున్నాయి. స్పీకర్ గారి మీద ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని వుంది, దాన్ని మీరు పాటిస్తున్నారా? పోడియం వద్దకు రాకూడదని వుంది, మీరు దాన్ని పాటిస్తున్నారా? హౌస్‌లో ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయకూడదని వుంది, దాన్ని మీరు పాటిస్తున్నారా? అదే విధంగా హౌస్‌లో ఎవ్వరూ కూడా నిలబడకూడదని వుంది, మీరు దాన్ని పాటిస్తున్నారా? అలాగే పర్మిషన్ లేకుండా ఏవిధమైన ప్లకార్డ్స్ తీసుకరావద్దని ఇప్పుడు కూడా రూల్స్‌లో వుంది, దాన్ని మీరు పాటిస్తున్నారా? అసభ్య పదజాలాన్ని హౌస్‌లో వాడకూడదని వుంది, దాన్ని మీరు పాటిస్తున్నారా? ఈ రూల్స్ అన్నీ వున్నాయి, వీటిలో ఏ ఒక్కటి కూడా మీరు పాటించరు. ఈ హౌస్ జరగకుండా చేయాలన్నదే మీ ప్రధాన ఉద్దేశ్యం . పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయంలో ఏ పొలిటికల్ పార్టీ ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో కూడా స్పీకర్ గారు ఏర్పాటు చేసిన బిఏసి మీటింగు నుంచి వాకౌట్ చేయలేదు. ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు వ్యతిరేకంగా మీరు బిఏసి నుంచి వాకౌట్ చేశారు. ఇదేనా మీ డిసిప్లిన్? ఎప్పుడు వీలైతే అప్పుడు ఇన్‌డిసిప్లిన్‌గా బిహేవ్ చేస్తున్నారు. ప్రజల సమస్యల పట్ల మీకు ఏవిధమైన అవగాహన లేదు, స్పృహ లేదు. ప్రజా సమస్యల

పరిష్కారంలో భాగస్వాములం కావాలన్నది కూడా మీకు లేదు. కెమెరాలు ఇక్కడ వున్నాయి కాబట్టి కేవలం పబ్లిసిటీ ద్వారా ప్రజల దృష్టిని ఆకర్శించాలనే భావన తప్ప మరొకటి కాదు. అసలు ఈ హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడానికి మీకు ఏమి హక్కు వుంది? This House belongs to all the 294 Members. They do not have any right to stall the House. డిసిప్లిన్‌గా వుండవలసినపుడు ఇన్‌డిసిప్లిన్‌గా బిహేవ్ చేస్తూ వంద రోజుల పాటు హౌస్ నడపాలంటూ ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడం సబబు కాదు. నిజంగా మీకు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి వుంటే వాటి గురించి డిస్కస్ చేద్దాం, Government is prepared to answer all questions. ఆ డెప్త్ మీకు లేదు. ఎంతసేపూ పత్రికలలో వేయించుకోవాలనే తపన తప్ప ఏమీ లేదు. ఎడ్జోర్న్‌మెంటు మోషన్ టైము అయిపోయింది. ఆల్‌రెడీ క్వశ్చన్ అవర్ జరుగుతోంది. రైతులకు సంబంధించిన అంశం పెండింగులో వుంది, అదే విధంగా ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం, వీటి మీద మాట్లాడండి. చర్చల ద్వారా విషయాల గురించి ప్రజలకు తెలియజేయండి, అంతే గాని ఇన్‌డిసిప్లిన్ యాక్షన్స్ ద్వారా ప్రజలకు నచ్చ జెప్పడం మంచి పద్ధతి కాదు. As long as any Member is obstructing the House, if his behaviour is not disciplined in the House, then he should not be given the mike. Whether he is a Leader or a Deputy Leader or a Member, he should not be given the mike. That is my submission.

మేడమ్ స్పీకర్: దయచేసి అందరూ ఛైర్‌తో సహరించాలని కోరుతున్నాను. మీరు సహకరించకపోతే క్వశ్చన్ అవర్‌ను క్యాన్సిల్ చేయాలా? ఆల్‌రెడీ గం . 9.05 ని.లు అయింది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: ప్రభుత్వం వాళ్లు బిఏసి లో మా ఇష్టం అంటారు, ఇక్కడ కూడా మా ఇష్టమే అంటారు. ఇక మా గ్రీవెన్సెస్ ఎవరికి చెప్పుకోమంటారు అధ్యక్షా.

మేడమ్ స్పీకర్: దయచేసి అందరూ కూర్చోండి. క్వశ్చన్ అవర్ పూర్తి కానీయండి, తర్వాత మాట్లాడవచ్చు.

SRI D.SRINIVAS: You are curbing the rights of 294 Members.

మేడమ్ స్పీకర్: శ్రీనివాస్ గారూ దయచేసి కూర్చోండి. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. క్వశ్చన్ అవర్ పూర్తి కానీయండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, సభా సమయాన్ని వృధా చేయాలని మాకు కూడా లేదు, హౌస్‌ను వంద రోజులు పెట్టమని కోరుతున్నామంతే. Fag end of the year లో హౌస్ ను పెట్టి దొంగల్లా పారిపోవాలని చూస్తున్నారు ప్రభుత్వం వాళ్లు.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి, ఇదేమి పద్ధతండీ? మీరు ఈ విధంగా చేస్తే నేను ఎలా హౌస్‌ను కండక్ట్ చేసేది?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: మీరు వంద రోజులు సభ పెడతామని హామీ ఇవ్వండి, అప్పుడు మేము కూర్చుంటాం .You are empowered. You can say. వంద రోజులు సభను నడుపుతామని చెప్పండి.

మేడమ్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. ఆల్ రెడీ 45 నిముషాలు అయిపోయింది. మీరు ఈవిధంగా బిహేవ్ చేస్తే హౌస్ ఎలా నడుస్తుంది?

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ప్రజలకు ఏమి మెసేజ్ పోతోందంటే the Hon'ble Minister for Legislative Affairs has given a direction to the Speaker as to not give mike to the Leader of the Opposition.

మేడమ్ స్పీకర్ః వారు నాకు ఏమీ డైరెక్షన్స్ ఇవ్వరు. Nobody has given direction to me.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః ప్రతి సంవత్సరం వంద రోజులు సభ నడుపుతామని మీరు ఒకసారి చెబితే చాలు, ఇక వాళ్లను అడగాల్సిన అవసరం లేదు. సభను ఎన్ని రోజులు నడపాలనే విషయంలో మీకు అధికారం వుంది, మీకున్న అధికారాన్ని వినియోగించండి, ఒక్క సెకను కూడా ఆలస్యం చేయకుండా కూర్చుంటాం .

మేడమ్ స్పీకర్ః దయచేసి అందరూ కూర్చోండి. మీరు కూర్చోకపోతే All questions are deemed to have been answered అని చెప్పవలసి వస్తుంది. Now let us go to........

(INTERRUPTION)

What to do then? The House is not in order.

ఉ.9.10

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్, ఉదయం తొమ్మిదిన్నర వరకు క్వశ్చన్ అవర్ ఉంటుంది. ఎనిమిదిన్నర నుండి తొమ్మిదిన్నర వరకు ఫస్టవర్ క్వశ్చనవర్ జరుపుకుంటూ వస్తున్నాం . దానికి భిన్నంగా ఈ రోజున ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వారు ఈ క్వశ్చనవర్ జరగకుండా చూస్తామని, తొమ్మిదిన్నర వరకు నిలబడే ఉంటామని చెబుతున్నారు. మీరేమో క్వశ్చనవర్ క్యాన్సిల్ చేస్తామంటున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః మేము అలా అనలేదు మేడమ్ స్పీకర్......

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్, మీరు క్వశ్చనవర్ క్యాన్సిల్ చేయకుండా హౌస్‌ను అడ్జర్న్ చేయండి. కావాలంటే ఆల్ పార్టీ మీటింగ్ పిలవండి. Let the minutes be recorded. ఏ విషయాలు మాట్లాడాలి, ఏ విషయాలు మాట్లాడ కూడదని బి.ఏ.సి.లో నిర్ణయించడం జరిగింది. అక్కడ మాట్లాడినప్పుడు పదకొండు పన్నెండు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని, శనివారాలు మరియు రెండు ఆదివారాలు కూడా కూర్చోవాలని నిర్ణయించుకున్న తరువాత మళ్లీ ఈ రోజు ఈ విధంగా చేయడం సమంజసం కాదు. But today they are not supposed to take away the question hour. దానిని దృష్టిలో పెట్టుకొని మీరు క్వశ్చనవర్ క్యాన్సిల్ చేస్తామంటే ఎలా? మా సజెషన్ కూడా వినండి. లేదంటే హౌస్‌ను అడ్జర్న్ చేయండి. బి.ఏ.సి.పెట్టండి. అందరి అభిప్రాయాలు వినండి. దాని ప్రకారం ఏం చేయాలో నిర్ణయించండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః మేడమ్ స్పీకర్, హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు ఎవరికీ మైక్ ఇవ్వవద్దని వారే నిన్న సజెస్ట్ చేశారు. మరి ఆయనకు మైక్ ఏవిధంగా ఇచ్చారు?

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మైకు ఎవరికి ఇచ్చారు, ఇప్పుడు ఎవరు మాట్లాడుతున్నారు? వారు మాట్లాడదలచుకున్నప్పుడల్లా వారికి మైకు ఇస్తారు. మేము అడిగినప్పుడు మాత్రం మాకు మైకు ఇవ్వరా? ఇదేమి న్యాయం? ఎందుకు ఈ డిస్క్రిమినేషన్? వారికి మైక్ ఇచ్చారు కాబట్టి మాకు కూడా మాట్లాడడానికి మైక్ ఇవ్వండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః రాజశేఖర రెడ్డి గారూ, మీరు అడిగినప్పుడల్లా మైక్ ఇస్తున్నాను కదా. దయచేసి మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః సజెషన్ చెప్పడానికే నాకు మైక్ ఇచ్చారు. Everybody wants that the House should transact business for more number of days.హౌస్‌లో మీరు మాట్లాడుతున్నారు మేము మాట్లాడడం లేదనే ఇంప్రెషన్స్ బయటికి పోతున్నాయి. ఇది సరియైనది కాదు. క్వశ్చన్ అవర్ అనేది మొత్తం 294 మంది సభ్యులకు సంబంధించిన విషయం. కాబట్టి క్వశ్చన్ అవర్‌ను ఎటువంటి పరిస్థితులలోనూ వృథా కానివ్వకూడదు. అంతగా ఇంపార్టెంట్ విషయమైనప్పుడు క్వశ్చన్ అవర్ పూర్తయిన తరువాత మాట్లాడవచ్చును కదా.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, బి.ఎ.సి.లో సంవత్సరంలో వంద రోజుల పాటు శాసన సభ సమావేశాలు జరపాలని చెప్పాము. మేము ఈ రోజు క్వశ్చన్ అవర్‌ను జరపకుండా అడ్డుపడడం లేదు. మేము ఇప్పుడు కూడా చెబుతున్నాం . మీరు క్వశ్చన్ అవర్ జరుపుకోండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. We will participate in the Question hour. It is not that we are not willing to participate in the Question hour. మేము కూడా క్వశ్చన్ అవర్‌లో పార్టిసిపేట్ చేస్తామంటున్నాం. మేము కావాలంటే నిలబడే క్వశ్చన్ అవర్‌లో పాల్గొంటాము. నిలబడే సప్లిమెంటరీలు అడుగుతాము. బి.ఎ.సి.లో మీరు, వారు అందరం ఒప్పుకున్నాము. ఒక డెసిషన్ తీసుకున్నాము. గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డి గారు మేము క్వశ్చన్ అవర్ జరగకుండా అడ్డుపడుతున్నామంటున్నారు. మేము నిలబడే క్వశ్చన్లు అడుగుతాము. మమ్మల్ని మేమే శిక్షించుకుంటున్నాము తప్ప ఎవరికీ అడ్డు పడడం లేదు. మా ఇబ్బందులను చూసైనా ఈ ప్రభుత్వం మేలైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాము తప్ప మరొకటి కాదు.

మేడమ్ స్పీకర్ః రాజశేఖర రెడ్డి గారూ, ఇప్పుడు హౌస్ ఆర్డర్‌లో ఉన్నట్లా లేదా?

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఆ విషయం మీరే తీర్మానం చేయండి.

MADAM SPEAKER : It is not correct.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః కనీసం మమ్మల్ని మేమైనా శిక్షంచుకొనే అవకాశమివ్వండి. మా కష్టాలను చూసైనా ప్రభుత్వం కళ్లు తెరుస్తుందేమోనని మా ఆశ.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am on a Point of Order.

MADAM SPEAKER: Yes. What is your Point of Order and under which Rule?

SRI P.ASHOK GAJAPATHI RAJU: As per Article 194, there is a freedom of Speech in this House. There is no freedom of obstructing the House. It is a violation of the Constitution in spirit, in practice in any way, rules, conventions and anything that one looks at it. అధ్యక్షా, గౌ.ప్రతిపక్ష నాయకులు హౌస్ డిజార్డర్‌లో ఉన్నప్పుడు ఎవరికీ మైకు ఇవ్వవద్దని కోరారు. ఈ రోజు హౌస్ డిజార్డర్‌లో పెట్టుకొని ఆయనే మాట్లాడుతున్నారు. అంటే ఆయన చెప్పిన దానిపై ఆయనకే గౌరవం లేదు. నేను పాయింటాఫ్ ఆర్డర్ లేవనెత్తినప్పటికీ ఆయన మాట్లాడుతునే ఉన్నారు. పాయింటాఫ్ ఆర్డర్‌కు ప్రిసిడెన్స్ లేకుండా పాయింటాఫ్ ఫిలిబస్టరింగ్....కు వెళ్లిపోవడంలో వారి ఉద్దేశం ఒకటే. అదేమంటే ఈ రోజు food for work మీద తమరు చర్చ పెట్టారు. అది చర్చకు వస్తే తమ బండారం బయటపడుతుందేమోనని గౌరవ సభ్యులు దానిని చర్చకు రానివ్వకుండా చేయడం కోసం ఈ విధంగా చేస్తున్నట్లు ఒక ప్రక్క కనబడుతున్నది. మరో ప్రక్క గౌరవ సభ్యులు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం స్పందించడం వలన ప్రజల సమస్యలు ఎక్కడ పరిష్కారమౌతాయోనన్న భయంతో ఈ విధంగా అడ్డుపడి ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరగకుండా ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా చేయడం కోసం ఈ విధంగా చేయడం న్యాయంగా ఉందా? What is that he is talking ? They might have a right to raise the matter. But

they have no right to stop another Member from raising the matter. I can only submit to you that this is not the first time that such thing has happened. It is a consistent effort to undermine Democracy in the name of Democracy. This is the unfortunate situation.
ఉ. 9.20

అధ్యక్షా స్పీకర్స్ కాన్ఫరెన్సులోను, ఈ డిస్కషన్సు అయ్యేటప్పుడు ఏఏ రాష్ట్రాలు ఎన్నిసార్లు కూర్చుంటున్నాయో, ఆ స్టాటిస్టిక్స్ కూడా బయట పెట్టారు. వాళ్ల పీరియడ్‌లో ఎలాగుంది? నేను చాలా శ్రద్ధతో వ్రాసుకొన్నాను. అది కూడా చదవమంటే చదువుతాను. I have been a Member of this House from the VI Assembly. In the Congress regimes, we have sat for 40 days and sometimes 36 days. In certain States, where the Congress is in power, they have sat only for 16 days.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూర్)ః ఆయనకు మైకు ఎలా ఇచ్చారు?

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారికి డెమొక్రటిక్ పద్ధతులు పెరుగుతాయి. అధికారంలోకి వచ్చేసరికి ఫ్యూడల్ ఆలోచనలు థింగ్స్ పెరుగుతాయి. Since independence, this trend is visible. This deserves condemnation from all sections of the population. This is my submission. I request the Chair to direct the Leader of the Opposition to behave like a Parliamentarian.

(అంతరాయం )

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, మాకు రాని మైకు, వారికి ఎలా వచ్చింది?

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, మాకు ఎటువంటి దురుద్దేశం లేదు. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు........

(అంతరాయం )

శనివారం, ఆదివారం హౌస్ పెట్టవద్దని మేము కోరాము. వంద రోజులు హౌస్ పెట్టమని కోరాము, వారు కూడా కోరారు. ఫైనల్ రిజల్టు ఏమి వచ్చింది? మేము అడిగిన దానికి ఒప్పుకోలేదు. మీ లెక్క ప్రకారం హౌస్ పదకొండు రోజులు పెట్టుకోవలసి ఉంటే, ఈ డేట్ నిర్ణయం చేసి పందొమ్మిదవ తేది నుండి అసెంబ్లీ పెట్టి సాటర్‌డే, సండే కూర్చోవలసినంత ఎమర్జెన్సీ ఏమి వచ్చింది? స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో వంద రోజులు పెట్టాలని నిర్ణయం జరిగిన దాని మీద గవర్నమెంట్ యొక్క స్టాండ్ ఏమిటి? ఈ ప్రభుత్వం అసెంబ్లీ పెట్టడానికి భయపడుతుందని ప్రజలకు ఒక ఫీలింగ్ ఉంది, మాకు ఒక ఫీలింగ్ ఉంది.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః బిఎసిలో ఇవన్నీ డిస్కస్ చేద్దాము.

శ్రీ డి.శ్రీనివాస్ః పదకొండు రోజులన్నప్పుడు బిఎసిలో ఒక డెమొక్రటిక్ వేలో ప్రెజెంట్ చేసిన వారికి గౌరవం ఉంటే ఇటువంటి పరిస్థితి రాదు. పార్లమెంట్‌లో చూస్తున్నాము. అసెంబ్లీలో చూస్తున్నాము. బిఎసిలో ప్రతిపక్షానికి గౌరవం లేదు. వారి ఫ్రెండ్లీ పార్టీకి గౌరవం లేదు. వన్ వే పోతామంటే ఎలా? మాకు ప్రొసీడింగ్సు ఆపాలని లేదు.

MADAM SPEAKER: You were not there in the BAC.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, అసెంబ్లీ వ్యవహారాలలో గవర్నమెంట్ యొక్క స్టాండ్ ఏమిటి? ఇంత ఎమర్జెన్సీగా పది రోజులున్నప్పుడు పిలువ వలసిన అవసరం ఏమిటి?లేదా పదవ తేది నుండి అసెంబ్లీ పెట్టినట్లయితే బాగుండేది కదా. అశోక్‌గారు లేని పోని ఆరోపణలు చేస్తే ఎలా?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, బిఎసిలో డిస్కషన్ చేసినప్పుడు యాభై రోజుల కంటే ఎక్కువ నడపాలని డిస్కస్ చేసిన తరువాత కనీసం పన్నెండు రోజులనే విషయం వచ్చింది. రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ సాటర్‌డే మరియు రెండు సండేలు అయినా కూర్చుంటామన్న తరువాత పదకొండు రోజులు కూర్చుంటామంటే, ముప్పైవ తేది, ఇరవై మూడవ తేది సండేలలో ఏదైనా ఒక సండే మీరే డిసైడ్ చేయండని అన్నారు. శ్రీనివాస్‌గారు నిన్న బిఎసి మీటింగులో లేరు. నిన్న శ్రీనివాస్‌గారు చెప్పినట్లుగా డిస్కస్ చేయలేదని కాదు. అన్ని విషయాలు డిస్కస్ చేశాము. సబ్జెక్ట్సు ఏమి డిస్కస్ చేయాలనేది, అర్థగంట సేపు చర్చకు ఏమి డిస్కస్ చేయాలనేది కూడా నిర్ణయం చేశాము. ఆ విధంగా వారి అభిప్రాయాలు తెలియ చేస్తూ ఎక్కువ రోజులు యాక్సెప్ట్ చేయలేదు కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నామని రాజశేఖర్ రెడ్డిగారు చెప్పారు. అప్పుడు మీరు కూడా వారిని వెళ్లవద్దని రెక్వెస్ట్ చేశారు. వారు కూర్చున్న తరువాత కొంచెం సేపు డిస్కస్ చేసిన తరువాత వాకౌట్ చేస్తున్నామని చెప్పి వారు వెళ్లిపోయారు. తరువాత మిత్రులు, నర్సింహులుగారు, ఒవైసీగారు మనందరం కూర్చుని 23వ తేది, 25వ తేది లలో తప్ప 31వ తేది వరకు కూర్చుందామని నిర్ణయం చేశాము. రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు మాట్లాడుకున్న ఆఫెనవర్ డిస్కషన్స్, 304 డిస్కషన్స్‌నే ఓకే చేశాము. దానిని పార్టీ లీడర్సు మిగతా సభ్యులకు తెలియ చేయడం లేదు. కాబట్టి మీరిక్కడ ఉండి బులిటన్ ఇస్తున్నారు. అప్పుడు మీరు డిక్లేర్ చేయండి, అందరూ వింటారు. ఆ విధంగా నిర్ణయం చేశాక, అలా డిస్కస్ చేయలేదని అనడం, డిస్కషన్సులో లేనివారు కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతామంటే టైమ్ ఇస్తున్నారు. దానిని అడ్వాంటేజ్‌గా తీసుకుంటున్నారు. అంతేకాకుండా హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు మంత్రులకు కాని, ముఖ్యమంత్రిగారికి కాని మైకు ఇవ్వవద్దని రాజశేఖర్ రెడ్డిగారు అన్నారు. బిజినెస్ ముందుకు వెళ్లకుండా చూడమని చెప్పారు. అప్పుడు అందరం యాక్సెప్ట్ చేశాము. ఆ విధంగా హౌస్ ఆర్డర్‌లో ఉన్నప్పుడే మాట్లాడాలని అందరం అనుకున్నాము. ఆ విధంగా ఒప్పుకున్నారు. ఏ సభ్యుడైనా మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా నిలబడి ఉంటే హౌస్ డిజార్డర్‌లో ఉన్నట్టు అవుతుంది. వారు అందరూ హౌస్‌లో నిలబడి ప్రొటెస్ట్ చేస్తాము, సెల్ఫ్ పనిష్మెంట్ ఇచ్చుకుంటున్నామంటే ఎలా? ఇక్కడే ఎందుకు నిలబడాలి? బెంచి మీద కూడా నిలబడ వచ్చు, ఇంకా ఏమైనా చేయవచ్చు. ఎవరిష్టం వచ్చినట్లు వారు చేయాడానికి వీలు లేదు. ఈ హౌస్ నడవడానికి కొన్ని నార్మ్స్ ఫిక్స్ చేసుకున్నాము. ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు వేరే సభ్యులు లేచి నిలబడకూడదని మనం అనుకున్నాము. మీకు మీరు పనిష్మెంట్ ఇచ్చుకోవాలంటే అదర్ వేస్ ఉన్నాయి. మీరు బయటకు వెళ్లవచ్చు. ప్రొటెస్ట్ చేయవచ్చు. హంగర్ స్ట్రైక్ చేయవచ్చు, రిలే హంగర్ స్ట్రైక్ చేయవచ్చు. ఇండెఫినెట్ స్ట్రైక్ చేయవచ్చు. ఇవన్నీ మీరింతకుముందు చేశారు. ఇప్పుడు కూడా మీకు ఆప్షన్సు ఉన్నాయి. సబ్జక్ట్సు చాలా ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతానికి సంబందించిన అనేక విషయాలు, రైతుల యొక్క సమస్యలు డిస్కస్ చేయవలసిన అవసరం ఉంది. మినిమమ్ సపోర్టు ప్రైస్ రావడం లేదు., అమ్ముకుందామంటే కొనడం లేదు. డిస్కస్ చేయవలసినవి చాలా ఉన్నాయి. అవసరంగా సమయం వృధా చేస్తున్నారు, ఎందుకిలా చేస్తున్నారని అడుగుతున్నాము. హౌస్ డిజార్డర్‌లో ఉన్నప్పుడు వీటి గురించి తెలియ చేయడానికి మాకు మైకు ఇవ్వాలి కాబట్టి ఇస్తున్నారు. ధన్యవాదాలు. మాకెందుకు మైకు ఇస్తున్నారని అడగడం బాగాలేదు. వారు ఆ విధంగా నిలబడి ఇలాగే డిస్ట్రబ్ చేస్తామంటే సరైంది కాదు. ఈ రోజు కాంగ్రెసు సభ్యుల బిహేవియర్‌కు సంబంధించి మా పార్టీ తరపున దీనిని నేను స్ట్రాంగ్‌గా కండెమ్ చేస్తున్నాను. ఈ పద్ధతిని నేను నిరసిస్తున్నాను.

మేడమ్ స్పీకర్ః రాజశేఖర్ రెడ్డిగారు మీ మెంబర్స్‌ని కూర్చోమని చెప్పండి.

(అంతరాయం )

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు వారికి మాత్రమే మైకులు ఇస్తారు, మాకు మైకులు ఇవ్వరా? ఈ విధంగా చట్టం ఉందా? ఆయనగారు అర్థ గంట సేపు ఊకదంపుడుగా వాయించారు. మేము మాట్లాడితే ఆయనకు విపరీతంగా కోపం వస్తుంది. ఎందుకంత కోపం నాయనా? బిజెపి పార్టీ ఝూౌట్ఛ జూౌడ్ఘజ్బూజ్ఛిజ్ఛి జుజీుజగా మీకు తెలుసు. వారిష్టం వచ్చినట్లుగా ఊక దంపుడు ఉపన్యాసములు ఇచ్చి, మేము మాట్లాడితే ఎందుకంత కోపం ? ఇంద్రసేనారెడ్డిగారు ఇది చాలా తప్పండి. మేము చాలా క్లియర్‌గా ఇంకా ఎక్కువ అంశాలు రావలసిన అవసరం ఉంది కాబట్టి మీకు సంబంధించిన అనేక రకాలైన అవకాశాలు ఇచ్చాము. మేము చాలా గట్టిగా అడిగాము. బిఎసిలో ప్రభుత్వాన్ని అడిగినా కూడా ప్రభుత్వమే స్పందించకపోతే, కనీసం ఒక గంట సేపైనా మమ్ములను మేము శిక్షించుకున్నట్టు ఈ విధంగా నిలబడాలని అనుకున్నాము. హౌస్ ఆర్డర్‌లో ఉందా, లేదా? అనే విషయాన్ని మీరే తేల్చండి. అవసరమైతే హౌస్‌లో ఇంకా ఎక్కువ విషయాలు చర్చించడానికి ఆదివారాలైనా కూర్చుంటామన్నాము తప్ప ఇంకొకటి కాదు.

ఉ . 9.30

ఏది ఏమైనా, 9 .30 వరకు నిరసనను తెలియచేశాము . మీ పర్మిషన్‌తో మేము ఇప్పుడు కూర్చుంటాము అధ్యక్షా – థాంక్యూ .

MADAM SPEAKER: Question Hour is over.

(INTERRUPTIONS)

శ్రీ జి . బుచ్చయ్య చౌదరి క్వశ్చన్ అవర్ తీసుకొండి.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి)ః– రూలింగు ఇవ్వాలని కోరారు .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER:All the questions are deemed to have been answered.
(Annexure - 1)

SRI ASADUDDIN OWAISI: Please, postpone them.

శ్రీ పి . అశోకగజపతిరాజుః– అధ్యక్షా, మనకు ఒక విచిత్రమైన పరిస్థితి ఏమిటంటె, the Members who are raising the questions are getting them postponed because the other Members did not want them.

MADAM SPEAKER: They are not postponed. All the questions are deemed to have been answered.

SRI P. ASHOK GAJAPATHI RAJU: It is even worse. This is a serious problem. I know that you have no option but there is a practical problem here. We have Rule 38 which says that the House starts with Question Hour. We have our Leader of Opposition who says that when the House is in disorder, except me no one has the right to get the mike. He gets the mike. No body has right to speak, except one Hon'ble Member. This is our biggest problem. My submission to the Chair is that is there any

method by which we can make the Leader of the Opposition more democratic so that we can address ourselves in the right earnest to the problems of the people of the State.

MADAM SPEAKER: Let us go to Short Notice Question No.3808-D. Minister for Endowments ....

(Interruption from Dr. D. Sivaram)

శ్రీ వై . రామకృష్ణుడు :- సభ జరుగుచున్నప్పుడు, సభ ఎవరి వల్ల ఎంత టైమ్ వేస్టు అయింది రికార్డ్ చేయవలసి వుంది . దానికి పూర్తిగా – స్వయంగా అపొజిషన్ లీడరుగారే మాట్లాడడం నెంబరు వన్ ... స్టాల్ చేయడం వల్ల మొత్తం క్వశ్చన్ అవర్ పోయింది . టైమ్ వేస్టు చేస్తే రికార్డ్ చేయవలసిన అవసరం వుంది . ఏ పార్టీ అయినా చేస్తే ఆ సమయాన్ని రికార్డ్ చేయాలని నా రెక్వెస్టు .

మేడమ్ స్పీకర్ : బి.ఎ.సి. లో నిర్ణయం తీసుకున్నాము కాదా ....

**రాష్ట్రంలోని వివిధ దేవాలయాలలో సేవల నిలిపివేత**

స్వల్ప వ్యవధి ప్రశ్న : నెం . 10 ఎ . ( 3808)

సర్వశ్రీ వై . ఎస్ . రాజశేఖరరెడ్డి, డి . శ్రీధర్ బాబు(మంథని), కన్నా లక్ష్మీ నారాయణ(పెదకూరపాడు), కె వెంకట రెడ్డి(నల్గొండ): గౌరవనీయులైన దేవాదాయశాఖా మంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం అర్చకులను వేధిస్తున్నందున రాష్ట్రంలోని వివిధ దేవాలయాలలో సేవలను నిలిపి వేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, సమస్యను పంపిష్కరించుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి. శివరామరాజు )**

అ) లేదండి

ఆ) గౌరవ సుప్రీం కోర్టు, గౌరవ హైకోర్టు ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించడం అవుతున్నది .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, అర్చకులు ఈ రాష్ట్రంలో చాలా ఇబ్బంధులు పడుతున్నారు . వారికి ఎన్నో రకాలైన ఇబ్బంధులున్నాయి . అంటె, చాలా మంది అర్చకులు చాలా దేవాలయాలలో దేవుడికి నైవేద్యం పెడుతూ, ఎవరు అయినా వచ్చి వారికి కూడా పెడితే తప్ప వారంతట వారికి రెండు పూటలా తిండి నోచుకోని దయనీయ పరిస్థితుల్లో వున్నారు . కొత్త కొత్త చట్టాలు తెచ్చి, రిటైర్మెంటు ఏజ్ తీసుకొచ్చి, తగ్గించి వారిని పూర్తిగా బజారు పాలు చేశారు . దాని వల్ల చాలా మంది అర్చకులు ఆత్మహత్యలు చేసుకోవడం, గుండె ఆగి చనిపోతున్నారు . పెద్ద పెద్ద దేవాలయాలు వున్నాయి రాష్ట్రంలో . పెద్ద పెద్ద దేవాలయాలకు చాలా ఎక్కువ ఆదాయం వుంది . ఏదో రకంగా కన్సాలిడేట్ చేసి పెద్ద దేవాలయాలకు సంబంధించిన ఆదాయాలతో చిన్న చిన్న దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులకు ఒక స్కేలు ఫిక్సు చేయవలసిన అవసరం వుంది . ఏదో చిన్న స్కేలు అయినా ఇవ్వండి? నాలుగవ తరగతి ఉద్యోగులకు ఇచ్చిన స్కేలు అయినా అర్చకులకు ఇవ్వండి. రెండుపూటలు, మూడుపూటలు తినడానికి తిండి ఏర్పాటు చేయండి? కట్టుకోవడానికి బట్టలు వుండేటట్లు ఏర్పాటు చేయండి. తిరుపతి దేవాలయం, శ్రీశైలం, సింహాచలం దేవాలయాలు వున్నాయి . బాగా డబ్బులు వున్న దేవాలయాలు నుండి కొద్దిగా అయినా

వీరికి ఇచ్చి మొత్తం మీద హిందూ దేవాలయాల చట్టం ప్రకారం ఆ విధంగా చేయాలి . ఆ డబ్బు తీసుకువచ్చి ఇస్తే మొత్తం చిన్న చిన్న దేవాలయాలలో పనిచేస్తున్న పూజారులకు కొంత వెసులుబాటు వచ్చేటట్లు రూల్సు ఫ్రేమ్ చేయండి. వారిని బ్రతికించండి. నిలబెట్టండి అని సవినయంగా మంత్రిగారిని కోరుతున్నాను . సుప్రింకోర్టు, హైకోర్టు జడ్జిమెంట్లు అడ్డం వచ్చినా దానికి సంబంధించి శాసనసభలో అవసరం అయితే చట్టాలు చేస్తాము . కాని, వారిని మటుకు నెలబెట్టండి? వారికి వేరే కార్యక్రమాలు లేవు చేసుకోవడానికి . వేరే పనులు వారు చేయలేరు కాబట్టి, వారి రిటైర్మెంటు ఏజ్ తగ్గించకుండా నిలబెట్టండి? వారిని బ్రతుకనీయండని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ డి . శివరామరాజు :– మేడమ్ స్పీకర్గారు, ప్రతిపక్ష నాయకులు అర్చకుల పట్ల అవేదనను వ్యక్తపరిచారు . దానిని ఈ ప్రభుత్వం హృదయపూర్వకంగా స్వీకరించి తమరు చెప్పిన పద్ధతిలో మాకు కొన్ని అడ్డంకులు కోర్టులో వచ్చినా, వారి భుక్తికి ఏదోరకంగా పెద్ద దేవాలయాల నుంచి డైవర్టు చేసి ఈ చిన్న దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులకు తగిన భోజనం కలుగచేయాలని ఇచ్చిన సూచన హర్షింపతగినది . తప్పనిసరిగా, కొత్త చట్టాన్ని తీసుకురావలసి వుంది . గౌరవ రాజశేఖరరెడ్డిగారికి మనవిచేసేది ఏమిటంటె, అర్చకులు 1987లో ఏక్టు ప్రకారం వంశపారంపర్య వాక్కులు చెల్లవని ఆ ఏక్టులో పొందుపర్చడం వల్ల ఈ అర్చకులు సుప్రీం కోర్టుకు వెళ్లడం జరిగింది . 1996లో ఈ అర్చకులకు ఇచ్చిన వంశపారంపర్య హక్కును చట్టరిత్యా ఒప్పుకుని రెండు కమిటిలను వేయడం జరిగింది . ఒక కమిటి వారి వెల్ఫేర్ గురించి, మరొక కమిటి వారికి జీతభత్యాలు నిర్ణయించి టెంపుల్ యాజమాన్యం తీసుకునే పద్ధతిలో వారు తీర్పు చెప్పడం జరిగింది .

ఉ.9.40

ఆ ప్రకారంగా ఆ నాటి ప్రభుత్వం రెండు రిపోర్ట్స్ను సుప్రింకోర్టుకు ఇచ్చింది. సుప్రిం కోర్టు ఆ ప్రకారంగా 6ఎ, 6బి,6సి టెంపుల్స్ను వర్గీకరణ చేస్తూ, 6ఎ, 6బి టెంపుల్స్కు వేతన స్కేల్స్ వర్తింపచేయాలని, 6 సి టెంపుల్స్లో గల సిబ్బంది అక్కడ గల సర్వీస్ ఇనాములతో సర్వీస్ చేయాలని, సుప్రిం కోర్టు అంగీకరించి, తీర్పు ఇచ్చింది. వారు చెప్పినట్లు 6 సి టెంపుల్స్లో దారుణమైన ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయి. ఎ,బి,సి టెంపుల్స్లో గల స్థిర చరాస్థులు అన్యాక్రాంతం కావడం వల్ల, ఇన్కం సరిగ్గా లేక అర్చకుల జీతభత్యాలకు కూడా తక్కువ అవుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. వారు చెప్పిన సలహా ప్రకారం ఎంత వీలు ఉంటుందో అంత చేస్తాము. కోర్టు ఏం చెబుతున్నా, దేవాలయాలలో పని చేసే సిబ్బంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్తో సహా, అసిస్టెంట్ కమీషనర్తో సహా, పద్దులు వ్రాసే గుమాస్తాలే. గర్భగుడిలో భగవంతునికి సేవ చేసి, భక్తులను రంజింప చేసే కార్యక్రమం అర్చకులది. వారి విషయంలో ఎట్టి పరిస్థితిలోను తగిన న్యాయం చెయ్యడానికి గాను ప్రతిపక్ష నాయకుల సూచనలు ప్రభుత్వం అక్షరాలా పాటిస్తుందని నేను తెలియచేస్తున్నాను.

## సాగుకు వినియోగించిన నీటిని కొలుచుటకై మీటర్లను ఏర్పాటు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. (10–బి) (3808 –ఎల్.)

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం), శ్రీ నోముల నర్సింహయ్య గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వ్యవసాయానికి నీటి ఛార్జిల రెగ్యులేటరీ రెవ్యూ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం నిజమేనా? అయితే ఉత్తర్వుల ప్రతిని సభాసమక్షంలో ఉంచుతారా?

ఆ) ఉపయోగించిన నీటి పరిణామం ఆధారంగా ఛార్జి చేయడానికి నీటి వనరులను ప్రైవేటీకరించేందుకు నీటి పారుదలకు మీటర్లను అమర్చిన విషయం నిజమేనా?

ఇ) ప్రభుత్వం ఈ విషయంలో పారదర్శక విధానాన్ని అనుసరిస్తున్నదా?

**భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)**

అ) అవునండీ (అనుబంధము-2)

ఆ) లేదండీ

ఇ) అవునండీ

శ్రీ నోముల నర్సింహయ్య: దీనికి సంబంధించి, ఇది ప్రధానమైన ప్రశ్న. మంత్రిగారు సమాధానం తెలివిగా చెప్పారు. మొదటి ప్రశ్నకు అవును అని చెప్పారు. రెండవ ప్రశ్నకు లేదు అని చెప్పారు. ఉన్న పీటముడి ఇక్కడే ఉంది. రైతులకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్‌లోని మొదటి పేరాలో వివరంగా ఉంది. నీరు దుర్వినియోగం అవుతోంది. కాలువల వెంట అటూ, ఇటూ పోతున్నది. నీరు వృధా అవుతున్నది. దానిని సరిచెయ్యడానికి మీటర్స్ పెడుతున్నాము అన్నారు. రైతులకు ఎంత ఆయకట్టు ఉందో, ఎంత మేరకు నీరు పారుతుందో అంత వరకే ఎక్కడయినా సరే నీరు ఉపయోగిస్తుంది. దానికి అదనంగా పోయే దానికి రైతు మీద భారం వెయ్యము అని చెప్పడం అంటే తాటిచెట్టు ఎందుకు ఎక్కావ అంటే బర్రె దూడ గడ్డి కోసం అని అన్నట్లుగా ఉంది. ప్రభుత్వం ఏం చేస్తోంది? ఐ.డి ఏం చేసున్నట్లు? వృధాగా పోయే నీటి కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారు? ఏఏ ప్రాజెక్టుల క్రింద ఎంత నీరు వృధాగా పోతోంది అనేది లెక్కలు ఏమయినా తేలాయా? దాని వల్ల ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందవలసింది వృధా అవుతోంది అనేది తేలిందా? అదీ వివరం లేదు. ఎ.పి. ఎకనమిక్ రీస్ట్రక్చర్‌కి తెచ్చిన లోన్‌లోనే ఈ వాటర్‌కు సంబంధించిన వరకూ మీటర్లు పెట్టి రైతుల మీద భారం వేయడానికి సిద్ధపడ్డారు అని అనిపిస్తోంది. దానిని మభ్య పెట్టి రైతుల సంక్షేమం కోసం అంటే ఎట్లా? ఇది అన్యాయం. మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వాలి. పైగా రైతులను మభ్యపెట్టే పరిస్థితికి ప్రయత్నం చేస్తున్నారు. మేము సూటిగా అడిగాము. మీటర్లు పెట్టారు. రైతుల మీద అదనపు భారం వేస్తారా అంటే ఆ విషయం ఏదీ లేదు. మంత్రిగారు సూటిగా సమాధానం ఇవ్వాలి.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, మొదటి ప్రశ్నకు అవును అనీ, రెండవ ప్రశ్నకు లేదు అనీ మూడవ ప్రశ్నకు అవును అనీ చెప్పారు. ప్రభుత్వం పారదర్శక విధానాన్ని అనుసరిస్తున్నదా అంటే అవును అన్నారు. అసలు పారదర్శకత అంటే ఏమిటి? వ్యవసాయానికి సంబంధించి రైతులకు మీటర్లు పెట్టి, నీటి పన్నును వసూలు చెయ్యడానికి చూస్తున్నారు.ప్రైవేటుపరం చెయ్యడానికి ఇదొక భాగం కాదా అంటే లేదు అన్నారు. సరైన విధంగా చెప్పాలి. ప్రపంచ బ్యాంకు కండిషన్స్ ఆధారంగా రైతు పండించే పంటకు వినియోగించుకునే నీటికి కూడా పథకం ప్రకారం ప్రభుత్వం ప్రైవెటైజ్ చెయ్యడానికి గాను తీసుకునే చర్యలలో ఇదొక భాగం అవునా, కాదా? మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కడియం శ్రీహరి: వాటర్ రెగ్యులేటరీ రెవ్యూ కమిషన్ 1997లో ఏర్పాటు చేసిన విషయం వాస్తవమా అంటే దానికి నేను అవును అని చెప్పాను. The Water Regulatory Review Commission covers the water utilization of industrial water, power generation water and agriculture water. దాని కోసం ఏర్పాటు చేశాము తప్ప కేవలం వ్యవసాయం కోసం

ఇచ్చే నీటి గురించి ఏర్పాటు చేశాము అనడం వాస్తవం కాదు. 1997లో ఈ యాక్ట్ వచ్చింది. ఎ.పి.ఆర్.పి లోన్ 1999లో వచ్చింది. లోన్ కండిషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని వాటర్ రెగ్యులేటరీ కమిషన్ వచ్చింది అనడం వాస్తవం కాదు. దానికీ, దీనికీ సంబంధం లేదు. యాక్ట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. ' To promote economy in the use of water allocated, to monitor flow of water for irrigation, to conduct water budgeting and also to conduct periodical social audit as may be prescribed. ' ట్రాన్స్‌పరెన్సీ గురించి చెప్పారు. వాస్తవంగా వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌తో పీరియాడికల్‌గా చర్చించి వారి రిజల్యూషన్ ప్రకారమే, వారి ఆమోదం మేరకే ఈ డివైసెస్ ఉపయోగించడం జరిగింది. ఇర్రిగేషన్ డిపార్ట్‌మెంట్ మెయిన్ కెనాల్స్ మీద కానీ బ్రాంచి కెనాల్స్ మీద కానీ గేజింగ్ డివైసెస్ ఉన్నాయి. ఎంత వాటర్ ఇస్తున్నాము అనేదానికి పెట్టాము. టోటల్ కమాండ్ ఏరియాలో వాటర్ మిస్‌యూజ్ అవుతోంది. ఆయకట్టుకు ఉపయోగపడడం లేదు. ఇచ్చే వాటర్‌ను సద్వినియోగం చేసుకుని, పొదుపుగా నీరు వాడుకోవడం కోసం ఈ డివైసెస్ ఉపయోగించాలి అన్నాము తప్ప వ్యవసాయానికి ఇచ్చే వాటర్ మీద ఛార్జెస్ పెంచడం అనేది ప్రభుత్వ ఆలోచన కాదు అని చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. పేరా నెం.5 చూడండి. ఆర్డర్‌లో ఉంది. It is very clear. " The Consultant referred to above will be appointed by the Committee and will have expertise in economic and financial disciplines. "

నేను అడిగాను. కావాలని చెప్పి ప్రపంచ బ్యాంక్ కండిషన్స్ కాకపోతే ఏమిటి? మరొక మాట అన్నారు. బడ్జెట్ తక్కువ ఉందని అంటున్నారు. Para 3 of the Order says that " The Government is of the view that there is an urgent need for greater attention paid to the maintenance of the Irrigation Projects / Schemes already commissioned and the water rates should be enhanced periodically to meet the increasing maintenance requirements. "

ఉ 9.50

మీరు ప్రైవేటైజ్ చేయబోతున్నారు. అధ్యక్షా, ఇది ప్రైవేటైజేషన్ కోసం కాకపోతే మరి ఏమిటి? నేను ఇంతకు ముందే చెప్పాను. తాటి చెట్టు మీదకు ఎందుకు ఎక్కావు అంటే దూడ మేత కోసం అన్నట్లు ఉంది. మీరు కావాలని సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. మీరు ప్రైవేటైజేషన్ చేయబోతున్నారు. వాస్తవం కాదా? మినిస్టర్ గారిని కాదూ అని స్ట్రెయిట్‌గా చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి:- ప్రభుత్వం దేనిని ప్రైవేటైజేషన్ చేయబోతున్నది అని సభ్యులు భావిస్తున్నారో చెప్పండి. మీరు సభాధ్యక్షుల ద్వారా చెబితే నేను సమాధానం చెబుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- మరొకసారి చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి:- ప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేయబోతున్నది అంటున్నారు కదా. దేనిని ప్రభుత్వం ప్రైవేటైజ్ చేయబోతున్నది అని మీరు భావిస్తున్నారు? ఏ విధంగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నామో చెప్పండి.

SRI NOMULA NARASIMHAIAH : Madam Speaker, the Minister is trying to escape from the problem and his responsibility. నేను అంటున్నాను. రైతులకు ఇప్పటిదాకా ప్రాజెక్టుల ద్వారా ఇస్తున్న నీరు రైతుల వాడుకున్న మేరకు నీటి తీరువా రు.200 లు పే చేస్తే సరిపోతుంది. కానీ మీటర్ పెట్టడం ద్వారా ఎక్కడో దుర్వినియోగం అయ్యే నీరు మీరు ఏ రకంగా కంట్రోలు చేయగలరు? ఐబి అథారిటీస్ ఎక్కడో ఉంటారు. కనీసం మీరు ప్రాపర్ బడ్జెట్ ఇవ్వకుండా మీరు దాని కోసం మీటర్ పెడుతున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సప్లయిడ్ వాటర్‌ని అంతా కూడా మీరు ప్రైవేటైజ్ చేయడం కోసం రైతుల నెత్తిన రాయి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ కడియం శ్రీహరి: పూర్తిగా అవాస్తవమైన విషయం ఊహించి మాట్లాడడం తప్ప వాస్తవానికి చాలా దూరంగా ఉంది. కెనాల్ సిస్టం కాని, టనెల్ సిస్టం కాని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటైజ్ చేయడానికి ఎలాంటిప్రయత్నం చేయడం లేదు. అలాంటి డైరెక్షన్స్ మాకు ఎవరూ ఇవ్వడం లేదు. 1997 లో యాక్ట్ వచ్చింది. 1999 లో ఎ.పి.ఆర్.పి లోన్ వచ్చింది. ఎ.పిఆర్.పి కండిషనాలిటీకి ఈ యాక్టుకు ఎలాంటి సంబంధం లేదన్న విషయం గౌరవ సభ్యులు తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను. వాటర్ ఆడిట్ కొరకు వాటర్ పోతోంది కాబట్టి ప్రాపర్‌గా వాడుకోవడానికి మాత్రమే ఈ మెజరింగ్ డివైస్. వాటర్ బోర్డు ఆ మెజరింగ్ డివైస్ ద్వారా ఎంత వాటర్ యూజ్ చేస్తున్నారో దానిని బేస్ చేసుకుని వాటర్ ఛార్జెస్ రైజ్ చేయాలనే ఆలోచనరాష్ట్ర ప్రభుత్వానికి లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ప్రభుత్వం ఇచ్చిన జీఓ గురించి మంత్రి గారిని చెప్పమనండి. మూడవ పేరాలో వాటర్ రేట్ షుడ్ బి ఎన్‌హేన్స్డ్ అన్నారు. వాటి గురించి కొంచెం వివరంగా చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి:- నేను మొన్న ఈ శాఖ బాధ్యతలు తీసుకున్న తరువాత నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ పైన టేలెండ్ వరకు వెళ్లాను. 12,500 క్యూసెక్స్ రైట్ కెనాల్‌లోడిస్చార్జ్ చేస్తున్నారు. దాదాపు 10,000 క్యూసెక్స్ లెఫ్ట్ కెనాల్‌లో డిస్చార్జ్ చేస్తున్నారు. రైట్ కెనాల్‌కు సంబంధించి 12,500 లలో యాక్చ్యుయల్ యుటిలైజేషన్ 8,000 క్యూసెక్స్ సరిగా జరగడం లేదు. అదే విధంగా లెఫ్ట్ కెనాల్‌లో 10,000 క్యూసెక్స్ వాటర్ డిస్చార్జ్ చేస్తే 7,000 క్యూసెక్స్ కూడా సరిగా అకౌంటింగ్ కావడం లేదు. కెనాల్ సిస్టంలో ఉన్న లోపాలు కావచ్చు. సీపేజ్ కావచ్చు. వాటర్ యుటిలైజేషన్ సరిగా లేకపోవడం వల్ల కావచ్చు. కెనాల్ మెయిన్‌టెనెన్స్ సరిగా లేకపోవడం వల్ల కావచ్చు. మూడు వేలు దానిలో, నాలుగు వేలు దీనిలో మొత్తం 7,000 క్యూసెక్స్ వాటర్ అన్‌ఎకౌంటబుల్ అంటే ఎక్కడా దొరకడం లేదు. ఎక్కడికి పోతున్నదో దొరకడం లేదు. నేను ఎన్ ఎస్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు సైట్ నుంచి మునగాల హెడ్ రెగ్యులేటరీ వరకు వచ్చేస రికి ఆ మధ్యలోనే చిలకుర్తి, కోదాడ, మిర్యాలగూడ కాన్‌స్టిట్యుయన్సీలో వాగులు పొంగి పొరలి పోతున్నాయి. వర్షాలు కూడా లేవు. నర్సింహయ్య గారు చూసే ఉంటారు. ఆయనకు తెలుసు. ఆ వేస్టేజ్ ఆఫ్ వాటర్ అరికట్టడానికి ఎక్కడికక్కడ బ్రాంచ్ కెనాల్ ఏ మైనర్‌లో, ఏ మేజర్‌లో ఏ రకంగా వాటర్ వెళుతున్నదో అని తెలుసుకోవడానికి మాత్రమే మెజరింగ్ డివైస్ పెడుతున్నాము. వాటర్ రేట్స్ పెంచడానికి, మెజరింగ్ డివైస్ పెట్టడానికి ఎలాంటి సంబంధం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ మెజరింగ్ డివైస్ పొదుపుగా నీటిని వాడుకోవడానికి ఉపయోగిస్తున్నాము. అందులో నీటి వినియోగదారుల సంఘాలు తీర్మానం చేసి మేము వాటర్ డివైస్ పెట్టుకుంటాము అంటున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- నేను అడిగిన దానికి సమాధానం చెప్పమనండి. మూడవ పేజీలో ఆ లైన్ చదవమనండి.

మేడమ్ స్పీకర్:- లెటహిమ్ కంప్లీట్.

శ్రీ కడియం శ్రీహరి:- ట్రాన్స్పరన్సీ అంటే నీటి వినియోగదారుల సంఘాల తీర్మానం మేరకే వాటర్ మెజరింగ్ డివైస్ ఇన్‌స్టాల్ చేస్తున్నాము. రెండవది ఎన్‌హేన్స్‌మెంట్ ఆఫ్ రేట్స్ గురించి ఇంద్రసేనా రెడ్డి గారు అడుగుతున్నారు. మెయిన్‌టెనెన్స్

కోసం వాటర్ ఛార్జెస్ పెంచవలసిన అవసరం ఉంది అని దీనిలో పొందుపరచారు. దాని మీద మీ అభిప్రాయం ఏమిటి అన్నారు. దాని పైన ప్రభుత్వం ఏ రకమైన నిర్ణయం తీసుకోలేదు. వాటర్ ఛార్జెస్ పెంచడానికి మేము ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదు అని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- దానిలో అదే ఉంది.

శ్రీ సున్నం రాజయ్య:- మంత్రి గారు వాటర్ రెగ్యులేషన్‌లో ఉన్న రేట్లను అమలుపరచడానికి 1997-99 లోలెక్కలు తీసుకు వస్తున్నారు. ఎప్పుడు కూడా ఏ ప్రభుత్వం కూడా వాటర్ రెగ్యులేషన్ నీటిని వినియోగించని రైతులకు పన్నులు వేయలేదు. అదనపు ఛార్జీలను పెట్టి రైతుల పైన భారాన్ని మోపుతూ తప్పుడు తడకలతో సమాధానం ఇస్తున్నారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. దానికి సిపిఎమ్ పార్టీ తరపున మా నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, గవర్నమెంట్ మొన్న 8 డిసెంబరున ఇచ్చిన దానిలో పేరా 3 లో .... it was told that the " water rates should be enhanced ". క్లియర్‌కట్‌గా ఎన్‌హేన్స్ చేస్తాము చేయాలి అన్నది దానిలో స్పష్టంగా ఉంది. 4 రోజుల క్రింద జీఓ ఇచ్చారు. అసెంబ్లీ స్టార్ట్ కాకముందు బయటకు వచ్చింది. కాబట్టి మంత్రి గారు ఖచ్చితంగా మేము ఎట్టి పరిస్థితిలో ఏ రకమైన ఛార్జెస్ దీని విషయంలో పెంచము - దీనిలో వచ్చింది పొరపాటు అని చెప్పమనండి. లేకపోతే మా పార్టీ తరఫున వారు సమాధానం ఇచ్చిన తరువాత చెబుతాము.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన జీఓ లో ఒక విధంగా ఉంది. మినిస్టరు గారు చెప్పేది కాంట్రడిక్టరీగా ఉంది. జీఓలో చాలా క్లియర్‌గా స్పెసిఫిక్‌గా చెప్పారు. The G.O. is very specific. It says " that the Government is of the view that there is a greater need to maintain the irrigation projects." ఇరిగేషన్ మెయిన్‌టెనెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. దానిలో వేరే బేదాభిప్రాయం లేదని చెబుతూ .... it says that the water rates should be enhanced periodically..అనే మాట చెప్పారు. ఖచ్చితంగా ఈ నీటి రేట్స్ పెంచాలని జీఓలో స్పష్టంగా చెప్పారు. మినిస్టరు గారు కాంట్రడిక్టరీగా పెంచడం లేదు అని చెప్పారు. జీఓ కరెక్టా లేక ... whether the Minister is correct ? At this juncture, the Minister has a reposibility to assure the people through this House that the Government is not increasing the rates. మేము రేట్లు పెంచడం లేదు అని చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి:- మేడమ్, 8-12-1977 లో వాటర్ రెగ్యులేటరీ కమీషన్ వచ్చింది. ఆ యాక్ట్ వచ్చిన తరువాత దానిని బేస్ చేసుకుని అది 97 లో ఇస్యూ చేసిన జీఓ. ఇప్పటిది కాదు. ఇప్పటి వరకు ఏ రకమైన ఛార్జెస్ పెంచలేదు. కెనాల్ సిస్టం మెయిన్‌టెనెన్స్ కొరకు అవసరం అయితే ఉంటుందని ఛార్జెస్ పెంచాలని ఈ క్లాజ్‌లో పొందుపరచారు తప్ప ఇంతవరకు ఎలాంటి ఛార్జెస్ పెంచలేదు. వెంటనే పెంచే ఆలోచన కూడా మా దగ్గర లేదు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ10.00

## జీరో అవర్

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి(ప్రొద్దుటూరు):- అధ్యక్షా, పంచాయతీరాజ్ మంత్రి గారికి సంబంధించిన విషయం. కడప జిల్లాలో ప్రొద్దుటూరు మండలంలో గోపవరం పంచాయతీ అనే గ్రామానికి రు.75 లక్షలు డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌కు నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. నామినేషన్ మీద 1997-98 సంవత్సరంలో జీఓ ఎమ్ఎస్ నెం. 480, తేదీ 13.11.98 లో రు.75

లక్షలు శాంక్షన్ అయింది. అప్పటి నుంచి రెండు, మూడు సార్లు టెండర్లు పిలిచారు. గవర్నమెంట్ టెండర్స్ క్యాన్సిల్ చేసింది. ఇక్కడ మంత్రి గారు ఏమి చెబుతున్నారు? అయ్యా టెండర్స్‌కు ఎవరూ రావడం లేదు. కాబట్టి నామినేషన్ మీద ఇస్తున్నాము అని చెప్పారు. మళ్లీ ఇదే గవర్నమెంట్ జీఓ ఎమ్ఎస్ నెంబరు 195, 10.5.99 కేవలం నామినేషన్ మీద ఏ పనీ ఇవ్వకూడదు, టెండర్ బేసిస్ మీద పనులు ఇవ్వాలి అని జీఓ ఇస్యూ చేసింది. ఈ సంవత్సరం మెమో 14115/ఆర్‌డబ్ల్యుఎస్/2ఏ2 -2001 తేదీ 28-9-2001 న పంచాయతీ బోర్డు నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. 195 జీఓ ప్రకారం రు.10 వేలకు ఎక్కువ అయిన ప్రతి పనిని టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేయాలని చెప్పారు. ఈ రోజు గవర్నమెంట్ రు.75 లక్షల విలువగల పనిని నామినేషన్ మీద ఇచ్చింది. గవర్నమెంట్ పారదర్శకత అంటే వారి వారికి ఆ ప్రాంతంలో ఉన్న పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లకు ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జీలకు సంబంధించిన పనిని కట్టబెట్టడానికి ఎక్కువ రేట్లు వేసి ఎస్టిమేషన్స్ కోట్ చేశారు. నేను ఈ హౌస్‌లో చెబుతున్నాను. మీరు గవర్నమెంట్ రేట్లకు పని చేయమన్నారు. దానికన్నా 10 శాతం తక్కువతో పని చేస్తాము. మీరు నామినేషన్ మీద మేము చెప్పిన వ్యక్తులకు ఇవ్వండి. గవర్నమెంట్‌కు రు.7.50 లక్షలు ఆదా అవుతాయి. మా లీడర్ గారు కూడా టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేయమని లెటర్ వ్రాశారు. గవర్నమెంట్ ఒక జీఓ ఇస్యూ చేశారు. టెండర్ బేసిస్ మీద పనులు అన్నీ ఫైనల్ చేయమన్నారు. ఎస్ఇ గారు టెండర్స్ మీద ఇవ్వడం అన్నది కరక్టు కాదు అని వ్రాయడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున భారీగా కుంభకోణం జరుగుతున్నది. ప్రభుత్వం చెప్పేది ఒకటి. చేసేది ఒకటి. పారదర్శకత అంటారు. పారదర్శకత అంటే ఇదేనా? గవర్నమెంట్ రేట్లకన్నా 10 శాతం తక్కువతో చేస్తాము. మేము చెప్పిన వారికి ఇవ్వండి.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- నోట్ చేసుకోవడం కాదు. 10 శాతం తక్కువకు చేస్తాము అంటే చెప్పరే?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి:- అధ్యక్షా, లాస్ట్ సెషన్‌లో కూడా అడిగిన వాటికి ఒక్క దానికి సమాధానం రాలేదు. కైండ్లీ రీ డైరెక్ట్ దెమ్.

శ్రీ టి. వెంకట రమణా రెడ్డి(మెట్‌పల్లి):- అధ్యక్షా, ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ నుంచి సుమారు రు.300 కోట్లు లోన్ తీసుకువచ్చింది ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కోసం, కమ్యూనిటీ సెంటర్స్ అభివృద్ధి కోసం పక్కాభవన నిర్మాణాలు ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని హాస్పిటల్స్‌కు ఈ భవన నిర్మాణాలు ఏర్పాటు చేయడం జరిగింది. హాస్పిటల్స్‌లో డాక్టర్ల కొరత, ఎక్విప్‌మెంట్ కొరత ఉంది. దానిని ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం యూజర్స్ ఛార్జెస్ కలక్టు చేసి ప్రజలకు సేవ చేయాలని ఆదేశాలు ఇవ్వడం సబబే. కరీంనగర్ జిల్లాలోనే కాకుండా , ఇతర జిల్లాల్లో కూడా అనేక మంది శాసన సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్‌పల్లి నియోజక వర్గంలో 7 మంది డాక్టర్లను ప్రభుత్వం అపాయింట్ చేయాలి. నలుగురు డాక్టర్లను మాత్రమే ప్రభుత్వం అపాయింట్ చేసింది. అందులో ఒకరు లాంగ్‌లీవ్‌లో వెళ్లడం జరిగింది. ఉన్న ముగ్గురికి ప్రమోషన్స్ ఇచ్చారు. మెట్‌పల్లిలో డాక్టర్లు లేకుండా ఉన్నారు. ప్రభుత్వం శ్రద్ధ చూపించడం లేదు. ఇక్కడ 7 మంది డాక్టర్లను అపాయింట్ చేసి కోటి రూపాయలతో ప్రభుత్వ హాస్పిటల్‌కు పక్కా భవన నిర్మాణం చేయడం జరిగింది. కాని ప్రస్తుతం డాక్టర్లు లేదు. 50 పడకల హాస్పిటల్‌గా దీనిని గుర్తించి దానికి సంబంధించిన డాక్టర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు:- ఆరోగ్య శాఖా మంత్రి గారి తరఫున గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. వారి దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

جناب سید سجاد۔ محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ پورے آندھرا پردیش میں اردو گھر و شادی خانے تقریباً 90 فیصد نا مکمل ہیں صرف foundation stone ہی رکھے گئے ہیں۔ شادی خانے و اردو گھر کہیں بھی مکمل نہیں ہوئے ہیں۔ حکومت صرف عوام کو دھوکا دے رہی ہے۔ ہم نے شہر حیدرآباد اور آندھرا پردیش میں شادی خانوں و اردو گھروں کیلئے نشاندہی کئے تھے وہ آج تک بھی مکمل نہیں ہوئے ہیں۔ شہر حیدرآباد جو آندھرا پردیش کا capital city ہے یہاں **خلوت** کے مقام پر شادی خانہ بنانے کیلئے نشاندہی کئے تھے لیکن یہ شادی خانہ ابھی تک مکمل نہیں ہوا۔ شہر حیدرآباد میں یہ حال ہے تو بتائے آندھرا پردیش کہ پورے اضلاع میں کیا حال ہوگا۔ ایسا معلوم ہوتا ہے کہ حکومت عوام کو صرف سبز باغ دیکھا کر خوش کر دیتی ہے۔ **خلوت** میں قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کی جانب سے جو شادی خانہ بنایا جارہا ہے وہ ابھی نا مکمل ہے کیونکہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کے پاس فنڈ نہیں ہے۔ لہذا میں حکومت سے خواہش کرتا ہوں کہ فوری اس اتھاریٹی کو فنڈ جاری کیا جائے تاکہ یہ شادی خانہ جلد سے جلد مکمل ہوسکے۔ اس مسئلہ کو کئی بار ایوان میں بھی اٹھایا گیا تھا اس کے باوجود آج تک بھی تعمیری کام مکمل نہیں ہوسکا۔ میں میڈیم اسپیکر صاحبہ آپ کے ذریعہ حکومت کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ **خلوت** کے پاس جو شادی خانہ بنایا جارہا ہے اس کی تعمیر فوری مکمل کی جائے اور سارے آندھرا پردیش میں جو شادی خانے و اردو گھر تعمیر کئے جارہے ہیں ان کو فوری تکمیل کیا جائے۔

**جناب ابن محمد فاروق**۔ اردو گھر و شادی خانوں کے تعلق سے سید سجاد صاحب نے جو کہے ہیں میں اس کو نوٹ کر لیا ہوں اور ممبرس کو بتانا چاہتا ہوں کہ حکومت شادی خانے و اردو گھروں کی تعمیر جلد سے جلد مکمل کر لے گی اور **خلوت** کے پاس جو شادی خانہ کی تعمیری کام مکمل نہیں ہوا ہے اس کو بھی جلد سے جلد مکمل کر لیا جائیگا۔

---

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఇది విద్యార్థులకు సంబంధించిన సమస్య. ఎస్ఎస్సి విద్యార్థులకు కానీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంతకు ముందు ఉన్న పరీక్ష ఫీజుల కంటే పెంచారు. ప్రత్యేకించి ఇంప్రూవ్‌మెంట్‌కు సంబంధించిన ఫీజులు కాని ఇతరత్రా ఫీజులు విపరీతంగా పెంచారు. ఉదాహరణకు – ఇంప్రూవ్‌మెంట్‌కు రు. 70 లు ఉంటే రు.170 కి పెంచారు. ఇంటర్మీడియట్‌లో రు.150 లు ఉన్న దానిని ఇర్రేషనల్‌గా రు. 350, 370 వరకు పెంచారు. ఒక విషయం తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. విద్యార్థుల తలిదండ్రులు అనేక రకాల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పరిస్థితి. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ఉంటే వారిని కూడా ప్రభుత్వం వదిలి పెట్టడం లేదు. ఈ భారాన్ని వారు మోయలేని పరిస్థితి ఉంది. వారు ఆందోళన పడుతున్నారు. అన్ని రకాలుగా విద్యార్థులు ఫీజులు కట్టలేక పాఠశాలలు, కళాశాలలు వదిలేసే పరిస్థితి ఉంది. ప్రభుత్వం వీరిని కూడా వదలడం లేదు. నామినల్‌గా ఇంతకు ముందు ఉన్న ఫీజులనే కంటిన్యూ చేస్తారా? ఇప్పుడు ఒకటికి మూడింతలు పెంచారు. విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. వీసంలో మాసం అన్నట్లుగా ప్రభుత్వం తయారయింది. నాలెడ్జి సొసైటీని తయారు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నది. విద్యార్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని యదావిధిగా ఇంతకు ముందు ఉన్నట్లుగా ఫీజులు ఉంచాలని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు:- గౌరవ సభ్యులు చేసిన సూచనలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి జె. దుర్గాంబ (మాచెర్ల):- అధ్యక్షా, మాచర్ల నియోజక వర్గంలో విజయపురి సౌత్‌లో ఎటువంటి స్థానిక పరిపాలన లేదు. అక్కడ సుమారు 10 వేల జనాభా ఉన్నారు. నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణ సమయంలో వచ్చిన ఉద్యోగులే కాకుండా ఇతరత్రా అనేక రకాలుగా వచ్చిన ప్రజలు ఉన్నారు. జన్మభూమి కార్యక్రమాలకు వెళ్లినప్పుడు రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటలకు సంబంధించి అనేక సమస్యలు గ్రామ సభలలో ప్రస్తావిస్తున్నారు. అక్కడ ఎటువంటి స్థానిక పరిపాలన లేనందువల్ల ప్రజలకు బాధ్యత వహించి సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి ఏర్పడింది. ఏ డిపార్టుమెంట్‌కు ఆ డిపార్ట్‌మెంట్ మాకు సంబంధం లేదని అంటున్నారు. కనుక ప్రభుత్వం స్పందించి అక్కడ ఏదో ఒక స్థానిక పరిపాలన ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే కరెంటు డొమెస్టిక్ క్యాటగిరీకి యూనిట్‌కు రు. 7.00 లు వసూలు చేస్తున్నారు. ఎటువంటి స్లాబ్ సిస్టం లేదు.

ఉ.10.10

ఇంకొక విషయం అక్కడ నీటి వసతి గురించి కొన్ని కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి ఉన్నారు. అయితే అక్కడ నీటి వసతి ఏర్పాటు చేసేందుకు ఏ డిపార్టుమెంట్ ముందుకు రావడం లేదు. దూర ప్రాంతాలకు నీరు దొరకనటువంటి పరిస్థితి ఉంది. బేస్‌మెంట్ వరకు నిర్మించారు కాని ఆ తరువాత మానుకున్నారు. అట్లాగే, అక్కడ ఒక స్కూల్ ఉంది. ఆ స్కూల్‌లో ఉన్న ఆటస్థలాన్ని కొంత మంది ఆక్రమణదార్లు ఆక్రమించుకోవడం వల్ల స్కూల్ పిల్లలకు ఆడుకోవడానికి ఆట స్థలం లేకుండా పోయింది. దీని గురించి లోగడ శాసనసభ సమావేశాలు జరిగిపుడు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ, ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు. ఆక్రమణదార్లను తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా చేయకపోయినట్లయితే, మేము వచ్చే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనే పరిస్థితి లేదు. కాబట్టి ప్రభుత్వం అక్కడ ఏదో ఒక స్థానిక పరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam, I have noted down what the Hon'ble Member has said. We will look into the matter.

శ్రీ ఆర్.రాజశేఖర్‌రెడ్డి (పుత్తూరు): పుత్తూరు టౌన్‌లో గల మేయిన్ హాస్పిటల్ అప్‌గ్రేడేషన్ విషయమై నేను శాసనసభ్యుడిని అయినప్పటి నుండి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నప్పటికీ, ఇంతవరకు దానిని చేయలేదు. చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్‌ల్లో గల హాస్పిటల్స్ యొక్క పడకల సంఖ్యను పెంచి, అప్‌గ్రేడేషన్ చేసినప్పటికీ, పుత్తూరు హెడ్‌క్వార్టర్స్‌లో గల హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేయలేదు. గత శాసనసభ సమావేశాల సమయంలోకూడ మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చినప్పటికీ, ఇంతవరకు ఎట్టి చర్య తీసుకోలేదు. పుత్తూరు పట్టణ చుట్టుప్రక్కల అనేక మంది దారిద్ర్య రేఖకు దిగువున జీవించే అనేక మంది పేద వారు ఎప్పుడూ ఈ హాస్పిటల్‌కు వస్తూ ఉంటారు. కాబట్టి ఈ అవసరాన్ని గుర్తెరిగి, తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత పుత్తూరు టౌన్‌లో డ్రికింగ్ వాటర్ ప్రాబ్లమ్ చాల ఎక్కువుగా ఉంది. అక్కడ ఓవర్ హెడ్ ట్యాంక్‌ల ఆవశ్యకత ఎంతైనా ఉంది. అతి తక్కువుగా నిధుల కేటాయింపుల వల్ల కొన్ని కంప్లీట్ కాలేదు.

డా. కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, హెల్త్ మినిస్టర్‌గారి తరఫున నేను నోట్ చేసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

(శ్రీ ఎన్.రఘువీరారెడ్డి, శ్రీ పి.వేణుగోపాలరెడ్డి, శ్రీ వై. కిష్టారెడ్డిలు అర్జీలను గౌ.సభాపతికి సమర్పించారు)

## ప్రకటన

## ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి

MADAM SPEAKER: I am to announce to the House that I have nominated the following members to be on the panel of Chairmen for the Sixth Session:

Sri M.V.Krishna Rao,
Smt. B.Sobha Nagi Reddy,
Sri K.Jayaram,
Sri C.Muthyam Reddy,
Sri D.S.Reddya Nayak and
Sri K.Haribabu.

## సభాకార్యక్రమము

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల): మేడమ్ నాకు అవకాశం ఇవ్వండి .......

మేడమ్ స్పీకర్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం .ఎం . రత్నం మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది..........

శ్రీ ఆర్.పాపారావు : నాకు ఛాన్స్ ఇవ్వండి మేడమ్ ....

మేడమ్ స్పీకర్ : దయచేసి మీరు కూర్చోండి. ...

శ్రీ ఆర్.పాపారావు : నాకు ఛాన్స్ ఎందుకు ఇవ్వరో చెప్పండి. నేను చెప్పబోయేది చాల ముఖ్యమైనది. సిరిసిల్లలోని పవర్ వర్కర్స్ 350 మంది జీతాలు లేక ఆత్మహత్యలు చేసుకోబోతున్నారు. జీరో అవర్‌లో నాకు అవకాశం ఇవ్వండి. యాజ్ ఏన్ ఇండిపెండెంట్‌గా అడుగుతున్నాను. మీరు నన్ను ఏ మెంబర్‌గా ట్రీట్ చేస్తున్నారో చెప్పండి..

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ ఆర్. పాపారావు : నేను కూర్చోను. నాకు ఛాన్స్ ఇచ్చేవరకు నేను కూర్చోను.

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. మీరు మీ సీటు దగ్గరకు వెళ్లి కూర్చోండి.

శ్రీ ఆర్. పాపారావు : మిగతా వాళ్లు కూడ వాళ్ల వాళ్ల సీట్లోల్లో కూర్చొన్నారా?

మేడమ్ స్పీకర్ : మిగతా వాళ్లు ఎవరూ మాట్లాడతామని అడగలేదు. మాట్లాడేటప్పుడు సభ్యులంతా వారి వారి సీట్లల్లో కూర్చోవలసిందిగా కోరుతున్నాను. ....ఐ విల్ నాట్ అలౌ ఎనీబడీ...ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్

శ్రీ ఆర్. పాపారావు : నేను కూర్చోను. నాకు ఛాన్స్ ఇచ్చేవరకు కూర్చోను. తెలంగాణా ఇష్యూ గురించి మాట్లాడవలసి ఉంది.

మేడమ్ స్పీకర్ : ఆ సబ్జెక్టు ఇప్పుడు డిస్కషన్‌లోకి వచ్చిందా? ఎజెండాలో లేని దేనిని ఇక్కడ డిస్కస్ చేయకూడదు. ప్రతి ఒక్క సభ్యులు ఏది కావాలంటే అది మాట్లాడితే ఎట్లాగండీ? ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్ . ఏ సభ్యుడు అయినా మాట్లాడదలిస్తే, ఆ పార్టీలకు సంబంధించిన విప్‌ల నుండి లిస్ట్ వస్తే, దాని ప్రకారం నేను అవకాశం ఇవ్వడం జరుగుతున్నది. దయచేసి కూర్చోండి.

శ్రీ ఆర్.పాపారావు : నేను కూర్చోను. నాకు ఛాన్స్ ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్ : ఐ విల్ నాట్ ఎలౌ ఎనీబడీ. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

(ఈ దశలో శ్రీ ఆర్. పాపారావు తన సీటు వద్దకు వెళ్లారు)

రాజశేఖర్‌రెడ్డిగారు మీ సభ్యులకు దయచేసి కూర్చోమని చెప్పండి. హౌస్ ఆర్డర్‌లో ఉండాలి కదా !

(సభలో నవ్వులు)

SRI K.R.SURESH REDDY: Madam, every member is under your control.

మేడమ్ స్పీకర్ : అయినప్పటికీ, ఆయా పార్టీలకు సంబంధించిన లీడర్స్ కూడ చెప్పాలి కదండీ. పాపారావుగారూ, మీరు మీ పార్టీ విప్ నుండి పర్మిషన్ తీసుకొని రావాలి. రాజశేఖర్‌రెడ్డిగారూ మీ సభ్యులకు చెప్పండి. పాపారావుగారూ దయచేసి కూర్చోండి. కండోలెన్స్ మోషన్స్ ఉన్నాయి, త్రీనాట్ ఫోర్స్ ఉన్నాయి. దయచేసి కూర్చోండి. ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్.

శ్రీ ఆర్. పాపారావు : జీరో అవర్‌లో కూడ తెలంగాణాకు చెందిన ఇష్యూస్ గురించి మాట్లాడకపోతే ఇక ఎందుకు ఈ అసెంబ్లీ మేడమ్? మీరు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారు.

మేడమ్ స్పీకర్ : ఏమి మాట్లాడుతున్నారండీ? స్పీకర్ మీదనే మోటివ్స్ యాట్రిబ్యూట్ చేస్తారా? వాట్ ఈజ్ దిస్?

శ్రీ ఆర్.పాపారావు : నేను టి.ఆర్.ఎస్.కు చెందిన వాడిని. నాకు అవకాశం ఎందుకు ఇవ్వరోచెప్పండి. ఒక ఇండిపెండెంట్ సభ్యుడిగానైనా నాకు అవకాశం ఇవ్వండి

మేడమ్ స్పీకర్ : ఐ విల్ నాట్ అలౌ ఎనీబడీ. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్ . ఈ రోజు త్రీనాట్ ఫోర్స్, షార్ట్ డిస్కషన్స్ ఉన్నాయి. ప్లీజ్ కోఆపరేట్ విత్ ది ఛైర్.

శ్రీ ఆర్.పాపారావు : మీరు నాకు అవకాశం ఇవ్వకపోతే, నేను పోడియం దగ్గరకు రావలసి ఉంటుంది

(శ్రీ ఆర్.పాపారావు పోడియం దగ్గరకు వచ్చి కూర్చొన్నారు )

నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను తెలంగాణా ఇష్యూ మీద మాట్లాడేందుకు అవకాశం ఇవ్వనందుకు.
ఉ.10.20

శ్రీ వై. రామకృష్ణుడు ః– అధ్యక్షా, జీరో అవర్లో ఒక్కొక్క పార్టీకి అవకాశం అనేది ఉంటుంది. అందరికీ తెలిసిందే. For all practical purposes, Papa Rao Garu belongs to Congress(I) Party so far as House is concerned. It is the responsibility of the leader to sort out the problem within the Congress Party. I request Sri Rajasekhara Reddy Garu to sort out the problem.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి ః– అధ్యక్షా, it is an extraordinary situation. గతంలో మా పార్టీ నుంచి గెలిచి... He is the only member who has been suspended. Earlier also another member faced a similar situation. వారు ఏదో పద్ధతి మీద మైక్ ఎవైల్ చేసుకుంటూ మీ అనుమతితో వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ వచ్చారు. In the X Assembly, similar situation has developed... I am just going to quote a ruling of the Chair.

మేడమ్ స్పీకర్ ః– దయచేసి వినండి. జీరో అవర్లో ఎవరికి అవకాశం ఇస్తున్నాను? పార్టీ మెంబర్స్ కాని వారికి ఎవరికి ఇస్తున్నాను?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి ః– నేను ఒక సజెషన్ చేస్తున్నాను, so that it may facilitate your decision. There was a seminar held in the premises of this Assembly. The Speaker of West Bengal Assembly, who is supposed to be a very seasoned Speaker with Parlimanetary standing of almost twenty years.. వారిని ఒక ప్రశ్న అడగడం జరిగింది. ఇటువంటి సిట్యుయేషను వచ్చినపుడు పార్టీ నుంచి శాసనసభ్యుడుగా ఎన్నికైన సభ్యుడు సభలో ఆయనకు సంబంధించిన ఒక విషయాన్ని రెయిజ్ చేయాల్సినపుడు...though we know the particular rule about it... He said that it is left totally to the discretion of the Chair and it depends upon the Speaker. స్పీకరు గారు వారి అనుభవంతో చెప్పారు. సిమిలర్ సిట్యుయేషన్, మా పార్టీ నుంచి నర్సింహులు గారు కూడ ఎవైల్ చేశారు... His position is very clear. వారు స్పష్టంగా చెబుతున్నారు.

మేడమ్ స్పీకర్ ః– నాకు లీడర్ చెప్పాలి.

SRI K.R.SURESH REDDY: He is a member suspended from Congress. Mr.Narsimhlu was also a member suspended from the party. In the past four or five members were suspended from the Telugu Desam Party.

MADAM SPEAKER: He wrote a letter to me on that issue. I did not receive any letter from Sri Rajasekhara Reddy Garu.

SRI Y.RAMAKRISHNUDU: I don't know whether the Hon'ble Member (Sri Papa Rao Garu) has been suspended from the Legislature Party or not. In the X Schedule as far as anti-defection is concerned there is an ambiguity. As far as House is concerned, he belongs to Congress Party as long as he is a member of this House. అందుచేత, ఒరిజినల్‌గా పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఉండవచ్చు. కాని లెజిస్లేచర్ పార్టీ నుంచి ఆయనను సస్పెండ్ చేయలేదు. అందుచేత, ఈ హౌస్‌కి సంబంధించినంత వరకూ still he belongs to Congress Party. ఇప్పటికే వన్ అవర్ వేస్టు అయిపోయింది. మళ్లీ కాంగ్రెస్ నుంచే మరో గ్రూపు వెల్‌లోకి వచ్చి, మళ్లీ ఒక గంట వేస్టు

చేయడం మంచిది కాదు. I request the Hon'ble Leader of Opposition, Sri Rajasekhara Reddy Garu to sort out the problem.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అట్లాకాదు మేడమ్. గౌరవ సభ్యులు పాపారావు గారు కాంగ్రెసు పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నుంచి ఇంకా మేము చర్య తీసుకునే కార్యక్రమం పూర్తి చేయలేదు. It is in the process. ఆ కార్యక్రమం చేశాక మీకు కమ్యూనికేట్ చేస్తాము. ఇంతలోపు, at your discretion మీరు ఏం చేయాలనుకుంటున్నారో అది చేయండి.

MADAM SPEAKER: Minister for Legislative Affairs, please move the motion for his suspension.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, under rule 300(2), I beg to move:

"That Sri R.Papa Rao, who is in the Well and obstructing the business of the House, be suspended from the service of the House for the rest of the day."

శ్రీ ఆర్. పాపారావు :– తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు. నన్ను చేస్తే తెలంగాణాను సస్పెండ్ చేసినట్లే.

MADAM SPEAKER: Once again I am requesting you please to cooperate with the Chair. It is a sensitive issue.

శ్రీ ఆర్. పాపారావు :– తెలంగాణా ప్రజల నోరు నొక్కుతున్నారు.

మేడమ్ స్పీకర్ :– మీరు మీ సీట్‌లోకి వెళ్లి కూర్చోండి.

శ్రీ ఆర్. పాపారావు :– నాకు అవకాశం ఇవ్వండి. ఇస్తే కూర్చుంటాను. లేకపోతే మార్షల్‌తో లేవతీయండి. ఇప్పటికే అన్యాయం చేశారు తెలంగాణాకు.

మేడమ్ స్పీకర్ :– మీ సీట్‌లోకి వెళ్లి కూర్చోండి. అదర్ ఇష్యూస్ ఉన్నాయి డిస్కషన్‌కి. షార్ట్ డిస్కషన్స్ ఉన్నాయి. అందరూ ప్రజా సమస్యల మీదనే మాట్లాడుతున్నారు. చాలా ఇష్యూస్ ఉన్నాయి. మీరు వెళ్లి కూర్చోండి. There are so many issues to be discussed on the Floor of the House. Please cooperate. చాలా అవకాశాలున్నాయి. You will definitely get the opportunity. దయచేసి వినండి. అర్థం చేసుకోండి. Please cooperate with the Chair.

శ్రీ ఆర్. పాపారావు :– నాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :– ఇంకో ఫాంలో రండి. I will give you opportunity. మీరు వెళ్లి కూర్చోండి. 10 రోజులు ఇంకా ఉన్నాయి. You will get an opportunity.

(Sri R.Papa Rao resumed his seat )

## సంతాప ప్రతిపాదనలు

## కొంతమంది మాజీ శాసన సభ్యుల మృతి పట్ల

మేడమ్ స్పీకర్ ః-'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎం. రత్నం గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ ఎం.ఎం. రత్నం గారు 1972 – 78 సంవత్సరాలలో చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గానికి శాసనసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. మరియు 1981–85 సంవత్సరములలో ఎం.ఎల్.సి.గా పని చేశారు. వీరు 1942 సంవత్సరం ''క్విట్ ఇండియా'' ఉద్యమంలో పాల్గొన్నారు. వీరు అగ్రికల్చరల్ రెగ్యులేషన్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా పని చేశారు. వీరు 2001, అక్టోబరు 19వ తేదీన మరణించారు. వీరి వయసు 81 సంవత్సరాలు.

'' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ వై. సత్యనారాయణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ వై. సత్యనారాయణ గారు 1972–78 సంవత్సరాలలో నిజామాబాద్ జిల్లా కామారెడ్డి నియోజక వర్గానికి శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు ఆంధ్రప్రదేశ్ మత్స్య సహకార సంఘం ఛైర్మన్ గానూ, జాతీయ స్థాయిలో మత్స్య సహకార సమాఖ్యకు ఉపాధ్యక్షుడిగానూ పని చేశారు. వీరు గంగ పుత్రుల సంక్షేమానికి ఎనలేని సేవలు చేశారు. వీరు 2001, నవంబరు 19వ తేదీన మరణించారు. వీరి వయసు 60 సంవత్సరాలు.

ఉ. 10 . 30

'' ఆంధ్రప్రదేశ మాజీశాసనసభా సభ్యులు డా . ఎం .ఎస్ . ఎస్ కోటేశ్వర రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . ''

డాక్టర్ ఎం .ఎస్ . ఎస్ కోటేశ్వర రావుగారు 1983–85, 1985–89 సంవత్సరాలలో గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగా, నాగార్జున యూనివరిటీ పాలకవర్గ సభ్యునిగానూ, వి .జి . టి . ఎం, ఉడా, ఛైర్మన్‌గాను, తుళ్లూరు జడ్ .పి టి .సి సభ్యుడిగా పనిచేశారు . వీరు రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు, చినకాకాని వద్ద క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకు ఎంతో కృషిచేశారు . వీరు గుండెపోటుతో 2001, నవంబరు 21 వ తేదీన మరణించారు . వీరి వయస్సు 58 సంవత్సరములు .

'' ఆంధ్రప్రదేశ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ గుడివాడ గుర్నాధ రావుగారి మృతి పట్ల ఈ భ తీవ్ర సంతాపాన్ని వ్యకత్త చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . ''

శ్రీ గుడివాడ గుర్నాధ రావుగారు 1989 –94 సంవత్సరములలో విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు . వీరు 1998 లో లోకసభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో అనకాపల్లి నియోజకవర్గము నుండి ఎం . పి గా గెలుపొందారు . వీరు పేద మరియు అట్టడుగు వర్గాల అభ్యున్నతికై ఎంతో కృషి చేశారు .

వీరు గుండెపోటుతో 2001, నవంబరు 22 వ తేదీన మరణించారు . వీరి వయస్సు 46 సంవత్సరములు .

“ ఆంధ్రప్రదేశ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ జి వేదాంత రావుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . ”

శ్రీ జి . వేదాంతరావు గారు 1979 –83 సంవత్సరములలో గుంటూరు జిల్లా దుగ్గిరాల నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు శ్రీ టి . అంజయ్యగారి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు . వీరు ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కు, కోస్తా ఆంధ్రప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటీకి ఛైర్మన్‌గా పనిచేశారు .

వీరు గుండెనొప్పితో బాధపడుతూ, 2001, నవంబరు 22వ తేదీన మరణించారు . వీరి వయస్సు 70 సంవత్సరములు .

“ ఆంధ్రప్రదేశ మాజీ శాసనసభ్యులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వావిలాల రామచంద్ర రావుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . ”

శ్రీ వావిలాల రామచంద్ర రావుగారు 1957 –62 సంవత్సరములలో సుల్తానాబాద్ నియోజకవర్గమునకు మరియు 1962 – 67 సంవత్సరములలో మేడ్చల్ నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . నిజాంకు వ్యతిరేకంగా, హైదరాబాద్ విమోచన పోరాటంలో “ వందేమాతరం ” అంటూ ఎలుగెత్తి పలికినందున, స్వాతంత్ర్య సమరయోధుడు వీరసావర్కర్ “ వందేమాతరం ” బిరుదును రామచంద్రరావుగారికి ఇచ్చారు . అప్పటినుండి వీరు “ వందేమాతరం రామచంద్రరావు ” గా ప్రఖ్యాతిగాంచారు . వీరు అధికారభాషా సంఘం అధ్యక్షుడిగా, అంతర్జాతయ తెలుగు సంఘం ఛైర్మన్‌గా, ఇంటర్నేషనల్ ఆర్యన్ లీగ్ అధ్యక్షుడిగా అనేక పదవులు నిర్వహించారు .

వీరు 2001, నవంబరు 28వ తేదీన మరణించారు .వీరి వయస్సు 86 సంవత్సరములు .

“ పూర్వపు హైదరాబాద్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ జి హనుమంత రావు గారి మృతిపట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యకత్ం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . ”

శ్రీ జి హనుమంత రావుగారు 1952–56 సంవత్సరములలో వరంగల్ జిల్లా ములుగు నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు “ ఆంధ్రకేసరి గ్రంధమాల ” పుస్తకాన్ని రచించి 1943 నుండి 1947 వరకు ఆంధ్రకేసరి మాస పత్రికకు సంపాదకులుగా, అనేక సాంస్కృతిక సంస్థలకు సభ్యులు, సలహాదారులుగా పనిచేశారు .

వీరు 2001, డిసెంబరు 5వ తేదీన మరణించారు .వీరి వయస్సు 86 సంవత్సరములు .

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము .

MADAM SPEAKER : Now, Teabreak for 15 minutes.

The motion was adopted nem con all Members standing.

( ఉ . 10 . 35 ని.లకు టీ విరామం కొరకై సభ వాయిదా పడినది )

**( సభ ఉదయం గం . 10.57 ని. లకు తిరిగి సమావేశమైనది)**
**(శ్రీ ఎం.వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)**

ఛైర్మన్ : కాల్ అటెన్షన్స్, మినిస్టర్ ఫర్ హోమ్

## ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయాలు

## 1. జైళ్లలో ఖైదీల సమస్యల గురించి

**శ్రీ టి.దేవేందర్ గౌడ్ :** అన్ని జైళ్లలో అధీకృత వసతి 11,034, తేది 8-12-2001 నాటికి 12,652 మంది ఖైదీలు నిర్బంధంలో వున్నారు. వారిలో 8,372 మంది విచారణ లో వున్న ఖైదీలు కాగా, 4,256 మంది ఖైదీలు శిక్ష అనుభవిస్తున్నారు. తగినంత ఎస్కార్ట్ సిబ్బంది లేని కారణంగా, విచారణలో వున్న ఖైదీలను క్రమంగా కోర్టులో హాజరు పరచలేకపోతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి, హైదరాబాదులోని సెంట్రల్ జైలు నాంపల్లి కోర్టు కాంప్లెక్స్‌ల మధ్య, హైదరాబాదు సెంట్రల్ జైలు, రంగారెడ్డి జిల్లా కోర్టుల మధ్య వీడియో లింకేజి సౌకర్యాలను ఏర్పాటు చేయడమైంది. ఈ సౌకర్యం మూలంగా, విచారణలో వున్న ఖైదీల రిమాండును పొడిగించే సమస్య చాలా వరకు పరిష్కారం అయింది. ఈ సౌకర్యాన్ని రాష్ట్రంలోని అన్ని జైళ్లకు విస్తరించడం జరుగుతుంది. సబ్ జైళ్లలో వైద్య సౌకర్యాలను అందించే విషయమై వైద్య అధికారులను కాంట్రాక్ట్ ప్రాతిపదికపై నియమించుకునే ఒక ప్రతిపాదనను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

చెర్లపల్లి, అనంతపురంల వద్ద ఒక్కొక్కటి వంతున రాష్ట్రంలో రెండు ఓపెన్ ఎయిర్ జైళ్లు ఉన్నాయి. చెర్లపల్లి, అనంతపురంలలో అధీకృత వసతి వరుసగా 150, 300 లుగా వున్నది. ప్రస్తుతం చర్లపల్లిలో 67 మంది ఖైదీలు, అనంతపురంలో 178 మంది ఖైదీలు శిక్ష అనుభవిస్తున్నారు.

ఓపెన్ ఎయిర్ జైళ్లలో నిర్బంధించబడినట్టి ఖైదీలకు అదనంగా 100 గ్రాముల అన్నం, సంవత్సరంలో ఒకసారి పెరోల్‌పై విడుదల, ఒక నెలలో 8 రోజుల రెమిషను వంటి అదనపు సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నది. అంతే కాకుండా, ఒక నెలలో 15 రోజుల రెమిషనును, ఒక సంవత్సరంలో ఫర్లోపై రెండు సార్లు విడుదల, ఓపెన్ ఎయిర్ జైళ్లలో 3 నుండి 4 సంవత్సరాల కనీస కాలం వున్న యావజ్జీవ ఖైదీలను శిక్ష ముగియక ముందే విడుదల చేయడంలో ప్రాధాన్యత ఇవ్వడం వంటి సౌకర్యాలను ఇచ్చే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఖైదీల స్థితిగతులను మెరుగుపరచడానికి క్రొత్త జైళ్లను, ఓపెన్ ఎయిర్ జైళ్లను నిర్మించడానికి ఖైదీల ఆర్థిక కార్యకలాపాలను చేపట్టడానికి, జైళ్లను సంస్కరణ కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి 17-4-2001 న ప్రిజనర్స్ డవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయడమైంది.

ఉ.11.00

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ): ఓపెన్ ఎయిర్ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు విడుదల కావాలంటే సంబంధిత స్టేషన్ ఆఫీసర్‌కానీ, ఎస్.పి కానీ సంబంధిత స్టేషన్‌లకు రిపోర్ట్ పంపించవలసి ఉంటుంది. ఈ తతంగం అంతా పూర్తయ్యేసరికి దాదాపు ఆరు నెలల నుండి సంవత్సరం అవుతున్న మాట వాస్తవమా?

సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు సబ్ జైళ్లలో ఉంటారు కాబట్టి వారి పే రోల్‌కి సంబంధించిన నిబంధనలు సరళీకృతం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమయినా ఉన్నదా? ఖైదీలు 7 సంవత్సరాలు పూర్తి చేస్తే, రివిజన్‌తో10 సంవత్సరాలు పూర్తి అయితే గతంలో 8 సంవత్సరాల లోపల 5సార్లు విడుదల చేశారు. ఈసారి కూడా ఆ ఆలోచన చేసేందుకు ప్రభుత్వానికి ఏమయినా ఉన్నదా? ఈ కండీషన్ పూర్తి చేసిన ఖైదీలను విడుదల చేసే ఆలోచన ఏమయినా ఉందా? దీని మీద హ్యూమన్ రైట్స్ కమీషన్ ఏదయినా ప్రభుత్వానికి అభ్యంతరాలు వ్యక్తం చేసిందా? ఖైదీలు పని చేసేటప్పుడు రోజువారీ భృతి రు.20కు పెంచే ఆలోచన

ప్రభుత్వానికి ఉన్నదా? శిక్షను అనుభవిస్తున్న ఖైదీల కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సహాయ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రెయారిటి క్రింద అమలుచేసేందుకు ఏమయినా ఉన్నదా? రాష్ట్ర వ్యాప్తంగా 140 సబ్ జైళ్లు ఉన్నాయి. కొన్ని చోట్ల కనీస మౌలిక సదుపాయాలు లేని మాట వాస్తవం . అనంతపురం జిల్లాలో బోర్‌వెల్ మోటార్స్, పైప్‌లైన్స్‌కు ప్రతిపాదనలు పంపారు. దానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందా? వీటన్నింటికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కాగిత వెంకటరావు(మత్స్యేరం): ఈ జైళ్లలో పూర్తిగా కనీస సదుపాయాలు లేవు అనే దాని గురించి అన్ని జైలర్లనుండి విన్నపాలు వస్తున్నాయి. ఆహార విషయాల్లో సరయిన సదుపాయాలు వారికి లేవని కావలసిన మినిమం ఫెసిలిటీస్, ప్రభుత్వం తీసుకొన్న కార్యక్రమాలు పూర్తిగా వారికి అందకుండా దుర్వినియోగం అవుతున్నాయని వారు చెబుతున్నారు. వీటన్నింటిని మంత్రిగారు పరిశీలించి తగు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్: యూసఫ్‌అలీగారు...

శ్రీ వై. రామకృష్ణుడు: ఈ రూల్ 74 ఎవరి పేరు మీద ఉన్నప్పటికీ దీని గురించి బిఏసిలో డిస్‌కషన్ వచ్చింది. మనకు సమయం చాలా ముఖ్యం. రూల్ 74 ప్రకారంగా మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఒకటి లేక రెండు క్లారిఫికేషన్స్‌కన్నా ఎక్కువ వద్దు. ఇలా అయితే సమయం కలిసివస్తుందని బిఏసిలో అనుకున్నాము. I request the Hon'ble Chair to follow the decisions taken in the Business Advisory Committee. లేనట్లయితే ఇది ఇలా ప్రొలాంగ్ అవుతూ ఉంటే రాబోయే మిగిలిన అజెండా క్యారిఫార్‌వర్డ్ అయ్యే ప్రమాదం ఉంది. I would like to bring it to the notice of the House.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : గౌరవ విప్ రఘునాథరెడ్డిగారు మాట్లాడారు. పేరోల్ క్రింద అడిగారు. ఆలస్యం అవుతుందని అన్నారు. దీనికి ఒక ప్రొసీడ్యుర్ ఉంటుంది. మొదటిసారి సంబంధిత ఎస్.పిలకు వారి రెకమెండేషన్స్ కోసం నార్మల్‌గా పంపుతుంటాము. అక్కడి నుండి రావడానికి ఆరు నెలలు పడుతుందని చెప్పారు. ఇంకా సింప్లిఫై చేయడానికి టైమ్‌బౌండ్ క్రింద పెడతాము. అన్ని కేసులు ఆ విధంగా జరగడం లేదు. కొన్ని కేసులలో ఆలస్యం అవుతోంది. ఇది వాస్తవం. సింప్లిఫై చేస్తాము. 7 సంవత్సరాల మీద ఉండే ఖైదీలకు ప్రీ మెచ్యూర్ రిలీజ్ క్రింద అడిగారు. ఇక్కడ ఒక కమిటిని వేయడం జరిగింది. ప్రిజనర్స్ బిహేవియర్ ఎవరిదయితే బాగుంటుందో వారికి కొంత పిరియడ్ అయిన తరువాత వారి పేరును రెకమెండ్ చేసేటట్లుగా ఒక అడ్వైజరి బోర్డ్‌ను ఏర్పాటు చేసాము. ఇక్కడ ఎప్పటికప్పుడు రెవ్యూ జరుగుతూ ఉంటుంది. సబ్‌జైళ్ల పరిస్థితి బాగా లేదని అన్నారు. కొంత వరకూ వాస్తవం. కొన్ని సబ్ జైళ్లలో బేసిక్ ఎమినిటీస్ ఇంకా ఇంప్రూవ్ చేయడానికి ఈ మధ్య కాలంలో నిర్ణయం తీసుకున్నాము. దానికి డబ్బు అవసరం ఉంది. ఆ ప్రకారంగానే ఖర్చు పెడుతున్నామని తెలియచేస్తున్నాను.

అనంతపురం జిల్లాలో జైళ్ల గురించి అడిగారు. ప్రపొజల్స్ ఇచ్చారని అన్నారు. మినిమం నీడ్స్ ఏమున్నాయో ఆ పెండింగ్ అంతా వెంటనే క్లియరాఫ్ చేస్తామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఓపెన్ ఎయిర్ జైళ్లలో వర్కర్స్‌కు రు.20 పేమెంట్ చేయడం జరుగుతోంది. మిగతా సౌకర్యాలు కూడా పెంచడానికి గౌరవసభ్యులు కొన్ని సూచనలు చెప్పారు. ప్రిజన్ డెవలప్‌మెంట్ బోర్డ్ కూడా ఏర్పాటు చేశాము. దీని మూలంగా అక్కడివారు ఆవేశాలకు లోను కాకుండా బోర్డ్ నిర్ణయాలు తీసుకొని వెంటనే దానిని అమలుచేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రిజన్స్‌ని మొత్తం మీద ఒక రిఫర్‌మేటివ్ సెంటర్స్ క్రింద అమలుచేయడానికిగాను చాలా కార్యక్రమాలు తీసుకువచ్చి మార్చాము. ఇంకా కొన్ని సంస్కరణలు తీసుకువచ్చి వారిలో సత్ప్రవర్తనను తీసుకురావాలని అనుకున్నాము. చేస్తున్నాము. అవి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఇంకా దానిని పెంచడం జరుగుతోంది. ఓపెన్ ఎయిర్ జైళ్లకు సంబంధించి చూసినట్లయితే, ఎక్కడయితే పాజిబిలిటిస్ ఉన్నాయో,

అక్కడ ల్యాండ్ కొంత అక్వైర్ చేస్తున్నాము. ఈ విధంగా మార్పులు చేసినట్లయితే వారిలో కూడా మార్పులు వస్తాయి. వారు సమాజంలో మంచి పౌరులుగా ఉండడానికిగాను వారిలో మార్పులు తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## 2. సోమశిల ప్రాజెక్టు క్రింద సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించుట గురించి

శ్రీ కడియం శ్రీహరిః నెల్లూరు జిల్లా, అనంతసాగర్ మండలం, సోమశిల గ్రామం వద్ద పెన్నానదిపై 1975వ సంవత్సరంలో సోమశిల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడం అయింది. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.550 కోట్లు. 4,14,000 ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు మొత్తం 78 టిఎంసిల నీటిని నిల్వచేయాలని ప్రతిపాదించడమయింది. దీనిలో 2.75 లక్షల ఎకరాల మాగాణి స్థిరీకరణ, 1,39,000 ఎకరాల కొత్త ఆరుతడిమెట్ట, ఏర్పాటు చేరి ఉంటుంది. సాగునీటి సౌకర్యాన్ని సమకూర్చడానికి అదనంగా, చెన్నై నగరానికి మంచినీటిని సరఫరా చేయడానికి శ్రీశైలం రిజర్వాయరు నుండి 15 టిఎంసిల నీటిని తరలించే విధంగా సోమశిల రిజర్వాయరును రూపొందిచమైనది. ఇప్పటివరకూ ఈ ప్రాజెక్టుపై రూ.360 కోట్లు ఖర్చు అయింది. దీనిలో భూ సేకరణకు ఖర్చు చేసిన రూ.136.57 కోట్లు చేరిఉంటుంది.

ప్లస్ 330 అడుగుల ఎఫ్ఆర్ఎల్ కాంటూర్ లెవెల్‌కుగాను ప్రస్తుతం సోమశిల రిజర్వాయరులో 309 అడుగుల కాంటూర్ లెవెల్ వరకు నిలువ చేయడం జరుగుతున్నది. అది దాదాపు 40 టిఎంసిలు ఉంటుంది. రిజర్వాయరువల్ల మొత్తం 21,984 ఎకరాల పట్టాభూమి ముంపుకు గురిఅవుతుంది. దీనిలో ఇప్పటివరకు 17,494 ఎకరాల పట్టాభూమిని సేకరించడమైనది. 4,490 ఎకరాలు ఇంకా మిగిలి ఉంది. అదే విధంగా 31,489 కట్టడాలను సేకరించాల్సి ఉంది. దీనిలో 26,309 కట్టడాలు మిగిలిఉన్నాయి. మొత్తం 105 గ్రామాలను సేకరించవలసి ఉండగా, 79 గ్రామాలలో భూములను, కట్టడాలను సేకరించడమైనది. మిగిలిన 26 గ్రామాలలో రూ.80 కోట్లు అంచనా వ్యయంతో భూసేకరణను పూర్తి చేయాల్సి ఉంది. పూర్తి నీటి విలువను పొందేందుకు రాబోయే మూడు సంవత్సరాలలో సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషిచేస్తున్నది.

భూసేకరణ చట్టం నిబంధనల క్రింద నష్టపరిహారాన్ని పొందేందుకు మాత్రమే కొందరు అసాంఘిక శక్తులు పట్టా భూములలో నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వానికి అనేక నివేదకలు అందాయి. ఈ నివేదకలను దృష్టిలో పెట్టుకొని, భూసేకరణ నష్టపరిహారం యదార్థమైన ప్రయోజనదారులకు అందే విధంగా చూడడానికి నిర్మాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేయవలసిందిగా ప్రభుత్వం రెవెన్యూ సాగునీటి శాఖల క్షేత్ర అధికారులను కోరింది.

జారీ చేసిన అవార్డుల కోసం చెల్లింపులు చేయవలసి వుందని మదింపులో వెల్లడయింది. ఇది రూ.36.46 కోట్లమేరకు వుంటాయి. అవార్డులను ఇంకా జారీ చేయవలసివున్న కేసులలో దాదాపు రు.43 కోట్ల మేరకు చెల్లింపులు వున్నాయి. కట్టడాల కోసం అవార్డులు జారీ అయిన అన్ని కేసులలో పైకాన్ని పంచడం ద్వారా భూసేకరిణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అవార్డులను జారీచేయని చోట్ల, కట్టడాలను వాటి యదార్థత కోసం, సక్రమమైన విలువ నిర్ధారణ కోసం తిరిగి పరిశీలించడమవుతుందని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఉ. 11.10

నందలూరు మండలంలో 5 గ్రామాలు సోమశిల ప్రాజెక్టులోని మిగిలిన భూసేకరణలో ఉన్నాయని గమనించడమయింది. అవేవంటే, పోతపి, తిమ్మరాజుపల్లి, కోనపురం, కొమ్మూరు, రాచపల్లి, పోతపిగ్రామంలో, 8 రీచ్‌ల కోసం అవార్డులను జారీచేయడమయింది. మిగిలిన రెండు రీచ్‌ల కోసం అవార్డులను జారీచేయవలసి వుంది. అవార్డులను జారీ చేసిన 8 రీచ్‌లలోని

భూముల కోసం రూ. 8.2 కోట్ల మొత్తం అవసరమౌతుండగా, అవార్డులను జారీచేయవలసి ఉన్న రెండు రీచ్‌ల కోసం రూ.2 కోట్ల మొత్తం కావలసి వుంది. తిమ్మరాజుపల్లి గ్రామంలో అవార్డును జారీచేయడమయింది. చెల్లింపు చేయవలసి వుంది. కోనపురంగ్రామంలో, 4 రీచ్‌ల కోసం అవార్డును జారీ చేయడమయింది. రూ.24.00 లక్షల మొత్తాన్ని చెల్లించడమయింది. కొమ్మూరు, రాచపల్లి, గ్రామాలలో, సుమారుగా రూ. 10.00 కోట్ల మొత్తం కోసం అవార్డులను జారీ చేయవలసి ఉంది. ప్రభుత్వం, సోమశిల ప్రాజెక్టు భూసేకరణను సత్వరమే పూరి చేయాలని కృత నిశ్చయంతో వుంది.

Dr. Y.S.RAJASEKHARA REDDY : Another monumental example of gross negligence on the part of the Government. 1995-96వ సంవత్సరంలో ఈ ప్రాజక్టుకి సంబంధించి పది కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. గడచిన ఆరు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. ఈ ప్రాజక్టుకి సంబంధించిన ల్యాండ్ కాంపెన్సేషన్ చెల్లిస్తే, సోమశిల ప్రాజక్టు పూర్తిగా ఉపయోగంలోకి వస్తుంది. ప్రాజక్టు ఉపయోగంలోకి వస్తే లక్షోలాది ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలు కల్గజేయడానికి అస్కారం ఉంటుంది. ప్రభుత్వం డబ్బు రిలీజ్ చేయకపోవడం వల్ల గ్రామస్థులు ఊరు విడిచి పోవడం లేదు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు అపార ప్రాణ, ఆస్థి నష్టము సంభవిస్తోంది. ముఖ్యమంత్రిగారు మూడు సంవత్సరాల క్రితం వచ్చినప్పుడు ల్యాండ్ కాంపెన్సేషన్ వెంటనే చెల్లించడం జరుగుతోందని స్వయంగా చెప్పడం జరిగింది. ఇంత వరకు చెల్లించలేదు. ఈవిధంగా ఆలస్యం జరుగుతుంటే, దళారులు, బ్రోకర్లు కేవలం ల్యాండ్ కాంపెన్సేషన్ మోటివేషన్‌తో వారి వారి పొల్లాల్లో పట్టా భూముల్లో పెద్ద పెద్ద షెడ్లు వేసి, ఇవే వారి వారి ఇళ్లని, వాటికి కూడా కాంపెన్సేషన్ చెల్లించాలని అడుగుతున్నారు. కాంపెన్సేషన్ అట్లూరు మండలంలోని చెండువాయి, గోపవరం, ఒంటిమిట్ట గ్రామాలకు సంబంధించింది. చెండువాయి గ్రామంలో రీచ్ నెం. 6 'ఎ' లో కాంపెన్సేషన్ కోసం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్స్ ఉన్నాయి. అవి చాలా వరకు పడిపోయాయి. ప్రభుత్వంపై వత్తిడి వస్తుంటే ఎదో విధంగా వీటన్నిటికి కాంపెన్సేషన్ పే చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. నాలుగైదు సంవత్సరాల క్రితం దీనికి సంబంధించిన కాంపెన్సేషన్ సొమ్ము, ముప్పై కోట్లు ఇస్తే సరిపోతుందని అన్నారు. ఆలస్యం జరుగుతుండడం వల్ల అది నేటికి రూ. 80 కోట్లకు పెరిగింది. భవిష్యత్తులో ఇంకా పెరుగుతుంది. దీనికి సంబంధించి 1995వ సంవత్సరంలో జాయింట్ కలెక్టర్ మీనా గారు, ఆ రోజు ఉన్న స్ట్రక్చర్స్‌ని ఇంజనీరింగి స్టాఫ్ సహాయముతో ఇన్స్‌పెక్షన్ చేసి, విడియో కెమరా సహాయముతో, ఏ స్ట్రక్టర్స్ ప్రజల వాసానికి ఉపయోగపడుతుంది, ఏ స్ట్రక్చర్ మోటివేటెడ్ స్ట్రక్చర్ అనేది టోటల్‌గా యింక్వయిరీ చేసి నివేదికను వీడియో ఫోటోగ్రాఫ్స్‌తో సహా ప్రభుత్వానికి పంపంచడం జరిగింది. ఆ నివేదిక ప్రకారంగా కాంపెన్సేషన్ చెల్లించినట్లయితే సమస్యలు వచ్చి ఉండేవి కావు. నివేదిక అమలులో జాప్యం జరగడం వల్ల, అలిగేషన్స్ పై యింక్వయిరి చేయాలని, జన్యూన్ ల్యాండ్ లూజర్స్‌కి కాంపెన్సేషన్ చెల్లించాలన్న ఉద్ధేశ్యం ఉన్న దృష్ట్యా, కాంపెన్సేషన్ చెల్లించే కార్యక్రమాన్ని అపడం జరిగిందని ప్రభుత్వం చెపుతోంది. 22-1-2001న సోమశిల ప్రాజక్టు స్పెషల్ కలక్టర్, ఇంజనీర్లు మళ్లీ ఈ స్ట్రక్చర్స్‌ని ఇన్స్‌పెక్ట్ చేయాలని కోరడం జరిగింది. వారు 20-2-2001న రిపోర్టు పంపించారు. టోటల్‌గా రిపోర్టు పంపిస్తే majority of the structures in patta lands were erected to get more compensation and accordingly it was concluded that the structures were motivated with an intention to get compensation and accordingly, requested that the orders may be passed regarding payment of compensation for structures. అంటే even in the motivated structures కి కాంపెన్సేషన్ చెల్లించకుండా, నిజమైన స్ట్రక్చర్స్‌కి మళ్లీ కాంపెన్సేషన్ పే చేయాలని కోరితే, స్పెషల్ కలక్టర్(ల్యాండ్ అక్విజేషన్) రఫత్ అలీ గారు రిపోర్టు రాస్తే, సెక్రెటరీ ఇరిగేషన్ శ్రీ చక్రపాణి గారు అనుకొంటాను, ఆయన అంటారు, ఇవన్నీ ఆలస్యం చేయవద్దని, ఎవరైనా When a person is physically attacked, it is like searching for a legal move. ఆయన ఉద్ధేశ్యమేమిటో నాకు తెలియదు. ఏదైన వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బంది పడతున్నారనో, ఏ పైనా కంప్లయింట్స్ ఉన్నా వాటిని ల్యుఖ చేయకుండా కాంపెన్సేషన్ ఇవ్వాలని అన్నారేమో గానీ నాకు తెలియదు. అల్టిమేట్‌గా ప్రభుత్వం రూ.40-50 కోట్లు అదనంగా చెల్లించే కార్యక్రమం చేయబోతోంది. స్పెషల్ కలక్టర్ ఇది అన్యాయమంటే లేదు, మీరు చేసేయండి, ఏదైనా వస్తే తరువాత చూసుకొందామని గవర్నమెంట్‌కి సంబంధించిన ఒక సీనియర్ ఆఫీసరు పే చేసేయండని అంటున్నారు. I am not atrributing motives to any one of the officers. Still పరిస్థితి చాలా గంభీరముగా ఉంది. 1995వ సంవత్సరంలో మీనా గారు ఏదైతే

రిపోర్టు ఇచ్చారో, ఆ రిపోర్టు తరువాత ఏ ఒక్క స్ట్రక్చర్ వచ్చినా, దానికి మీరు డబ్బు ఇచ్చినా అన్యాయం ఔతుంది. కేవలం బ్రోకర్స్, డాఫర్స్ చేతుల్లో ప్రజలకు చెందిన డబ్బు వెళ్లే ప్రమాదము ఉంటుంది. ఎవరైతే జన్యూన్ ల్యాండ్ లూజర్స్ ఉన్నారో వారికి ఇవ్వాల్సిన కాంపెన్సేషన్ టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ పెట్టి ఇవ్వండి. మీరు చెప్పినట్లు రూ.80 కోట్ల కాంపెన్సేషన్ ఇవ్వాల్సిన పని లేదు. సరైన వారికి ఇస్తే, రూ.40 కోట్లే సరిపోతాయి. జన్యూన్ ల్యాండ్ లూజర్స్‌కే కాంపెన్సేషన్ పే చేసి ఈ సమస్యను ఇకనైనా క్లోజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీ హరి:- అధ్యక్షా, ప్రాజక్టుని 1975వ సంవత్సరంలో ప్రారంభించాము. ప్రాజక్టు పనులు పూర్తి అయ్యాయి. ల్యాండ్ అక్విజేషన్ పనులు పూర్తి కాలేదు. ఆ పనులు పూర్తి కాకపోయినా, 78 టి.ఎమ్.సి.ల నీటిని నిలువ చేసే పరిస్థితిలో 40 టి.ఎమ్.సి.ల నీటిని మాత్రమే నిలువ చేస్తున్నాము. గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు, 1995వ సంవత్సరంలో మీనా గారు రిపోర్టు సబ్మిట్ చేశారు. వాటిని బేస్ చేసుకొని అవార్డు పాస్ చేయడం జరిగింది. అక్కడ భూ నిర్వాశితుల నుండి కూడా తీవ్రమైన వత్తిడి వస్తోంది. అక్కడ మోటివేటెడ్ స్ట్రక్చర్స్ ఉన్నట్టు ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. 1970 నుంచి ఇప్పటి వరకు ఈ కార్యక్రమం జరుగుతోంది. మరో మారు వారు సమర్పించిన రిపోర్టుని వెరిఫై చేయడానికి స్పెషల్ కలక్టర్ ని నియమించాము. వారి రిపోర్టు ఫిబ్రవరి 2001న తీసుకొని అవార్డు పాస్ చేశాము. అవార్డు పాస్ చేసిన వారికైనా పేమెంట్ చేస్తే బాగుంటుందని, రైతులు ఇబ్బంది పడకుండా ఉంటారని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఈ పాస్ చేసిన అవార్డులో కూడా చాలా మోటివేటెడ్ స్ట్రక్చర్స్ ఉన్నాయి. అవార్డు పాస్ చేసిన దాంట్లో 'మీనా రిపోర్టు' లో లేని స్ట్రక్చర్స్ ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి కాంపెన్సేషన్ చెల్లించమని క్యాటగారికల్‌గా చెప్పమని అడుగుతున్నాము. మీనా రిపోర్టుని స్ట్యాండర్డ్‌గా తీసుకోవాలి. మీనా రిపోర్టులో లేని స్ట్రక్చర్స్‌కి మీరు పాస్ చేసిన అవార్డులో కాంపెన్సేషన్ పే చేయబోతున్నారు. అది తప్పు ఔతుందని తెలియజేస్తున్నాను.
ఉ.1120

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, 1995లో జాయింట్ కలెక్టరు మీనా ఈ రిపోర్ట్ సబ్మిట్ చేశారు. ఆ రిపోర్టు తిరిగి వెరిఫై చేయడం జరిగింది. ఫిబ్రవరి, 2001 లో యింకో రిపోర్టు వచ్చింది. ఈ రెండు రిపోర్టులను బేస్ చేసుకుని మేము అవార్డ్ పాస్ చేశాము. వారు స్పెసిఫిక్‌గా అడిగినట్లు, తప్పకుండా మీనా గారి రిపోర్టు సబ్మిట్ చేసిన సందర్భంలో ఏవయితే స్ట్రక్చర్స్ లేవో వాటికి, సబ్సిక్వెంట్‌గా కాంపెన్సేషన్ కొరకు కొత్తగా స్ట్రక్చర్స్ ఏవి వచ్చాయో వాటికి పేమెంట్ చేయవద్దని చెప్పాము. తప్పకుండా వాటిని పరీక్షించి మేము పేమెంట్ చేయడం జరుగుతుంది. అయితే ఇందులో ఒక సమస్య వుంది మనం ప్రాజెక్టు కట్టుకున్నాము. అది మీకు తెలియనిది కాదు. గతంలో కూడా భూమి సేకరణ విషయంలో అనేక తగాదాలు వున్నాయి వాటిని దృష్టిలో పెట్టుకుని యిక్కడ 'డిలే' జరగకుండా అవార్డులు పాస్ చేసిన వాటికి పేమెంట్ చేస్తూ, అవార్డులు పాస్ చేయని చోట, మరొకసారి ఆ స్ట్రక్చర్స్‌ను వెరిఫై చేయాలని మేము నిర్ణయం తీసుకున్నాము. అలా జరిగిన తరువాతనే నష్టపరిహారం యివ్వాలని, అది కూడా జెన్యూయెన్ భూ నిర్వాసితులకు ఈ నష్ట పరిహారం యివ్వాలి తప్ప, మోటివేషన్‌తో వచ్చిన వాటికి పేమెంట్ చేయ కూడదని రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం . ప్రతి పక్ష నాయకులు చెప్పినట్లు మీనా గారి రిపోర్టు ప్రకారం ఏదయితే స్ట్రక్చర్స్ లేక సబ్సిక్వెంట్‌గా ఏవయితే వచ్చాయో వాటికి పేమెంట్ చేసే విషయంలో తప్పనిసరిగా వారి సూచనలను దృష్టిలో పెట్టుకుని యాక్షను తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి . వెంకట రెడ్డి (దుగ్గిరాల) :- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే ఇద్దరు స్పెషల్ కలెక్టర్స్ తమ రిపోర్టులలో కొన్ని అవార్డులు మోటివేటెడ్ స్ట్రక్చర్స్‌గా వున్నాయని యిప్పటికే గవర్నమెంటుకు రాయడం జరిగింది . వెరిఫై చేశారు. మీరు వాటిని ' డిలీట్ ' చేస్తామని చెప్పండి. మోటివేటెడ్ స్ట్రక్చర్స్‌ను గూర్చి ఇద్దరు స్పెషల్ కలెక్టర్స్ గవర్నమెంటుకు

రాశారు. అలా రాసిన తరువాత కూడా సెక్రటరీ చక్రపాణి మొన్న ఒక లెటర్ స్పెషల్ కలెక్టరుకు రాశారు. దానిని మీరు నిలుపుదల చేస్తున్నామని చెప్పండి. పది రోజులు క్రితమే పేమెంట్ యివ్వమని చెప్పారు. ఇద్దరు స్పెషల్ కలెక్టర్సు రాసిన లెటర్స్ మీకు వచ్చాయా?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ఇద్దరు స్పెషల్ కలెక్టర్సు రాసిన లెటర్స్ మాకు వచ్చాయి వారు చెప్పిన ప్రకారం విషయాలను పరిశీలించిన తరువాతనే మీనా గారి రిపోర్టును, ఫిబ్రవరి, 2001 లో వచ్చిన స్పెషల్ కలెక్టర్స్ రిపోర్ట్సును బేస్ చేసుకుని ఆయన మళ్లీ వెరిఫికేషన్ అంటే ఆల్‌రెడీ అవార్డ్ పాస్ చేసిన వాటికి మళ్లీ ప్రెషష్ చేస్తే డిలే అవుతుంది. అవార్డ్ పాస్ చేసిన వాటికి మీరు పేమెంట్ యివ్వాలని , అవార్డులు పాస్ చేయని వాటిని మాత్రం వెరిఫికేషన్ చేయమని మేము ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చిన మాట వాస్తవం . మాకు అటు వైపు నుంచి, రైతుల నుంచి, ప్రజా ప్రతినిధుల నుంచి తీవ్రమయిన ఒత్తిడి వస్తున్నది. చాలా సంవత్సరాలుగా ల్యాండు అక్వయిర్ చేసినప్పటికీ యింతవరకూ నష్టపరిహారం యివ్వడం లేదు అంటున్నారు. మనం 78 టిఎమ్‌సిల నీటిని స్టోర్ చేయడానికి వీలుగా నిర్మించుకున్నాము. నిర్మాణం పూర్తి అయింది. నీటి ఎవయిలబిలిటీ వుంది. కానీ ల్యాండ్ అక్వైర్ చేయకపోవడం వల్ల మనం స్టోర్ చేసుకోలేక పోతున్నాము. వీటిని దృష్టిలో పెట్టుకుని పనిని స్పీడప్ చేస్తున్నాము.

ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా నష్టపరిహారం కోసమే ఎవరయినా కన్‌స్ట్రక్షన్ చేసినట్లయితే వారికి నష్టపరిహారం యివ్వకుండా వుండాలి. ల్యాండు పేమెంట్‌లో అవకతవకలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాము. వాటిని సత్వరమే పూర్తి చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, రిపోర్టులో లేని స్ట్రక్చర్స్‌కు ఇవ్వబోమని వారు ఒప్పుకుంటున్నారు. ఫిబ్రవరి, 2001 లో స్పెషల్ కలెక్టర్ రఫత్ అలీ చెక్ చేసి కొన్ని స్ట్రక్చర్స్ విషయంలో అబ్జెక్ట్ చేశారు. స్పెషల్ కలెక్టర్ లెవల్ ఆఫీసరు, ఇంజనీరింగ్ స్టాఫ్ ఎంక్వయిరీ చేసి చెప్పిన రిపోర్ట్‌ను అంత తొందరగా ప్రభుత్వం కాదని , నాయకులు ప్రజాప్రతినిధులు కన్‌స్ట్రక్షన్ చేయవద్దని చెప్పినా వినలేదు. రఫత్ అలీ రిపోర్టు ఏదయితే వచ్చిందో ఆ రిపోర్టు ప్రకారం ఫలానా స్ట్రక్చరుకు పే చేయవద్దని అంటే అటువంటి వాటికి పే చేయవలసిన అవసరం ఎందుకు వుంది? దానికి కూడా సమాధానం చెప్పండి. Not only the Report submitted by Mr Meena, Joint Collector but రఫత్ అలీ రిపోర్ట్ యిచ్చిన ప్రకారం కంట్రిబ్యూటరీ స్ట్రక్చర్స్‌కు, మోటివేటెడ్ స్ట్రక్చర్స్‌కు ప్రభుత్వం డబ్బు ఎందుకు పే చేస్తుంది? ఒకసారి పొరపాటుగా పే చేస్తే అది తిరిగి వచ్చే అవకాశం ఉందా? జెన్యూయిన్ అయిన వాటికి యివ్వండి . అభ్యంతర పెట్టని వాటికి యివ్వండి. ఎవరు అభ్యంతర పెట్టినా, జాయింట్ కలెక్టరు లెవల్ ఆఫీసరు అభ్యంతర పెట్టినా, Joint Collector level officers along with Engineering Staff ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారు ఎవరు అభ్యంతర పెట్టినా , అభ్యంతరం లేని వాటికి యివ్వండి.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, వాళ్లు చెప్పినట్లుగా మేము అన్ని విషయాలనూ పరిశీలించి చేస్తాము. We will examine it and we will act appropriately.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మన శాసన సభ ఆవరణలో .....

(అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఒకసారి జీరో అవర్ రౌండు అయింది. ఆ రౌండులో సభ్యులు మాట్లాడకుండా మళ్లీ ఒకసారి అవకాశం యివ్వమనడం , స్పెషల్ మెన్షన్ రౌండు ఒకసారి యివ్వమనడం కరెక్టు కాదు. ఈ సెషన్‌లో స్పెషల్

మెన్షనుకు స్పీకరు పర్మిషను యివ్వలేదు. ఏదయినా ఎక్స్‌ట్రార్డినరీ అంశం అయితే స్పెషల్ మెన్షన్ వుంటుంది. లేకపోతే వుండదు. Special Mentions cannot be taken.

(అంతరాయం )

SRI NOMULA NARASIMHAIAH: You have already given the mike.

CHAIRMAN: I don't want to give you the mike now. I have withdrawn it. Let us not deviate from the Rules. Please do not waste the time of the House. You can mention it after the matters posted under Rule 304 are over. Now let us take up the first matter posted under Rule 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

### 1. తోటపల్లి రెగ్యులేటర్‌ను రిజర్వాయరుగా మార్చుట మరియు పెద్దగడ్డ జలాశయ నిర్మాణము గురించి

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, తోటపల్లి రెగ్యులేటరీ రిజర్వాయరు అనేది శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించినది . ఇంతకు ముందు కూడా దీనిని గురించి మేము మాట్లాడటం జరిగింది. అయితే ఈ రెండు జిల్లాలూ పూర్తిగా వెనుకబడి వున్నాయి. అక్కడ వర్షాధారంగా మాత్రమే సన్నకారు, చిన్నకారు రైతులందరూ జీవిస్తున్నారు. అయితే వనరుల విషయంలో మాత్రం ఈ రెండు జిల్లాలు వెనుకబడి లేవు. ఈ తోటపల్లి రిజర్వాయరు వస్తే తప్ప ఈ ప్రాంతంలో త్రాగడానికి నీరు లేని పరిస్థితి వుంది. అయితే ఈ రిజర్వాయరు విజయనగరం జిల్లా , గుర్ల మండలం, తోటపల్లి వద్ద నాగావళి నది మీద 1908లో ఒక రెగ్యులేటర్‌గా నిర్మించబడింది. ఇప్పటికి సుమారు 96 సంవత్సరాలు పూర్తి అయి, 97 వ సంవత్సరం నడుస్తున్నది. ఇప్పుడది అవసాన దశకు చేరుకుంది. పడి పోవడానికి సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. అయితే ఈ రెగ్యులేటరీకి బదులుగా రిజర్వాయరును నిర్మిస్తే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు యిప్పుడు వున్న 64 వేల ఎకరాల భూమే కాకుండా ఇంకో లక్షా 25 వేల ఎకరాల భూమి అదనంగా సాగు కావడానికి, త్రాగడానికి, సాగు చేసుకోవడానికి నీరు లభిస్తుంది. ఈ రిజర్వాయరు కొరకు ప్రతిపాదన అన్నది 1977-78 సంవత్సరంలోనే జరిగింది.

ఉ.11.30

అధ్యక్షా, 15.12.78 నాడు అప్పటి ఒరిస్సా ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక ఒప్పందానికి వచ్చి అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. లక్షా 20 వేల ఎకరాలే కాకుండా లిఫ్టు ఇరిగేషన్ లేదా చెరువులలోకి వెళ్లే నీరు వల్ల కాని ఇంకా అదనంగా 35,40 వేల ఎకరాలకు సాగులోకి రావడానికి అవకాశం వున్నది. 1978 లో ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య అంగీకారం కుదిరి 130 కోట్ల రూపాయలతో పూర్తి చేయాలని అంచనాలు పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు దీని అంచనా 550 కోట్ల రూపాయలు దాకా అయినది. ఇప్పటికైనా పూర్తి చేస్తారని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఉన్న చిన్నకారు,సన్నకారు రైతులు అందరు కూడా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. దీనివల్ల రెండు జిల్లాలో 287 గ్రామాలకు సాగునీరు, త్రాగునీరు సౌకర్యం కల్గుతుంది. శ్రీకాకుళం జిల్లాలో 155 గ్రామలు, విజయనగరం జిల్లాలో 132 గ్రామాలలో ఈ రిజర్వాయర్‌వల్ల పూర్తి అవకాశం దొరుకుతుంది. విజయనగరం జిల్లాలో పది మండలాలల్లో శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాల్లో ఈ నీరువల్ల ఉపయోగం అవుతుంది. శ్రీకాకుళం జిల్లాలో జి.సిగడం, లావేరు, రణస్థలం, రాజం, వంగర అలాగే విజయనగరం జిల్లాలో బొబ్బిలి, తెర్లాం, చీపురుపల్లి,గరివిడి, నెల్లిమర్ల, ఈరకంగా లక్షా, 25 వేల ఎకరాలకు కాలవల వల్ల నీరు వస్తోంది. అది కాకుండా రైట్ కెనాల్ 132 కిలోమీటర్ల పొడవున వచ్చి చంపావతి నదిలో కలసిన తరువాత దాని నుంచి ఎక్సెస్ వాటర్ ఉపయోగించుకోడానికి అవకాశం

ఉంటుంది. మొదటగా ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకారం చేసుకున్నప్పుడు 16 టిఎంసిలు నీరు వాడుకోడానికి కూడా అంగీకారానికి వచ్చారు. 16 టిఎంసిలు నీరు వాడుకుంటే ఎక్కువ భూములు ముంపుకు గురి అవుతాయని దాని అంచనాలు తయారు చేసినప్పుడు 11.5 టిఎంసిలకు కుదించి దానిని ఎస్టిమేటు చేసి లక్షా 20 వేల ఎకరాలకు దీనిని చేయడం జరిగింది. 11.5 టిఎంసిలు నీరు ఉపయోగించుకున్నందువల్ల 6,500 ఎకరాలు మాత్రమే ముంపుకు గురి అవుతుంది. దానిలో రెండు వేల ఎకరాలు ప్రభుత్వ భూమి, మిగిలినది మాత్రమే రైతుల దగ్గర నుంచి తీసుకోవలసిన భూమి. ఈ రకంగా దీని ఖర్చు చూసుకున్నా ఎకరానికి 20, 22 వేల రూపాయలు కంటే ఎక్కువ కాదు. ఇన్ని సదుపాయలు ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టును వెంటనే చేపట్టవలసిన అవసరం ఉన్నది. మనం తయారు చేసిన వినతి పత్రం మీద జపాన్ నుంచి వచ్చిన టీమ్ దీని తాలుకా మంచిచెడ్డలు చూసి ఖర్చు రూపేణా కాని రేషియో రూపేణా కాని ఇది చేస్తే ఉపయోగం ఉంటుందని వాళ్లు అక్కడ పత్రికల వాళ్లకి చెప్పడం కూడా జరిగింది. దాని తరువాత రెండు సార్లు ఎస్టిమేటు చేయడం జరిగింది. సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతికి దీనిని పంపించి దగ్గర దగ్గర 9 నెలలు అయినది. సిడబ్ల్యుసి క్లియరెన్సు వచ్చిందని తెలిసింది. అది ఎంతవరకు వాస్తవమో తమరి ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. దీనికి సాయిల్ టెస్టింగ్ అయిపోయింది. కాబట్టి దయచేసి దీనిని వెంటనే పూర్తి చేయాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే జపాన్ ప్రభుత్వం వారు కూడా రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు అంగీకరించారని తెలిసింది. దాంట్లో ఇది ఫస్టు ఫేజ్‌లో వుందని వింటున్నాము ఇది ఎంతవరకు వాస్తవమో తమరి ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఒక సజెషన్ దీనివల్ల నారాయణపురం చానల్‌కు మాత్రం ఇబ్బంది రాకుండా పూర్తిగా మరొకసారి పర్యవేక్షణచేసి మొదలు పెట్టాలని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సభలో వుంటే బాగుండేది ఎందుకని అంటే 25, 27 సంవత్సరాల క్రితం పునాది రాయివేసి ఆగిపోయిన మద్దివలస, ఆండ్ర, వెంగళరాయిసాగర్, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాతనే వాటిని పూర్తి చేసి నీరు ఇవ్వడం జరిగింది. మద్దివలసకు రెండు మాసాల క్రితమే పది వేల ఎకరాలకు నీరు ఇవ్వడం జరిగింది. ఈ టైములో ముఖ్యమంత్రిగారు సభలో ఉండి వుంటే తప్పనిసరిగా బాగా వుండేదని మేము అనుకుంటున్నాము. తోటపల్లి తరువాత పెద్దగడ్డ రిజర్వాయర్ అనేది పాచిపెంట మండలంలో కేసరి గ్రామం వద్ద వేగానదిపైన ప్రపోజల్ ఉన్నది . దీనికి ప్రస్తుతం చిన్న ఆనకట్ట ఉన్నది . దీనివల్ల 33 గ్రామాలకు 3 మండలాలో ఉన్న రైతులందరికి అవకాశం కల్గుతుంది . ప్రస్తుతం ఉన్న ఆనకట్టవల్ల ఇంచుమించు వెయ్యి హెక్టార్లు సాగు అవుతుంది. దీనిని రిజర్వాయర్ చేస్తే 30, 32 కోట్ల రూపాయల తక్కువ ఖర్చుతో అదనంగా 5,6 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. మా విజయనగరం జిల్లాలో ఉన్న పెద్దగడ్డ, తోటపల్లి రిజర్వాయర్లు త్వరగా పూర్తి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, తోటపల్లి రిజర్వాయర్ ద్వారా 16 టిఎంసిలు నీరు వాడు కొనే విధంగా నాగావళి నదిపైన నిర్మాణం చేయాలని నిర్ణయం జరిగింది. అయితే రివైజ్డు ప్రపోజల్ రిజర్వాయర్ బదులుగా తోటపల్లి బ్యారేజ్ నిర్మాణం చేయాలని అనుకున్నాము. తోటపల్లి బ్యారేజి నిర్మాణంలో 16 టిఎంసిలకు బదులుగా 14.42 టిఎంసిలు మాత్రమే యుటిలైజ్ చేసుకోవాలని ఆలోచన చేయడం జరిగింది. అదే విధంగా రిజర్వాయర్‌కు సంబంధించిన సర్వే పూర్తి చేయడం జరిగింది. సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు కొరకు ప్రతిపాదనలు పంపించడం అయినది. సి. డబ్ల్యు.సి. వాళ్లు తిరిగి కొన్ని కామెంట్సు ఇవ్వమని అడిగారు. మళ్లీ నవంబరు 30 తేదీన పాయింట్సు క్లారిఫై చేసి సి.డబ్ల్యు.సి.కి పంపించడం జరిగింది. ఈ ప్రాజెక్టు మొత్తం 462 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. లక్షా 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు, 64 వేల ఎకరాల ఇప్పుడు ఉన్న ఆయకట్టు స్థిరీకరణ చేసే విధంగా ఈయొక్క స్కీమ్‌ను రూపొందించడం జరిగింది. సిడబ్ల్యుసి క్లియరెన్సు రాగానే తోటపల్లి బ్యారేజి నిర్మాణం పనులు చేపడతామని తెలియచేస్తున్నాను. సిడబ్ల్యుసి క్లియరెన్సుకు మేము ఫాలోఅప్ చేస్తున్నాము. మొన్నటికిమొన్న వాళ్లతో మాట్లాడడం జరిగింది. దీనికి సిడబ్ల్యుసి క్లియరెన్సు తీసుకొని వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ పనులు చేపట్టే విధంగా అన్నీ చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.
పెద్దగడ్డ రిజర్వాయర్‌కు సంబంధించి కూడా అదనంగా 0.96 టిఎంసిలను ఉపయోగించుకొనే విధంగా అదనంగా 4,500 ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పెద్దగడ్డ రిజర్వాయర్ పథకాన్ని రూపొందించడం జరిగింది. దీనికిఅడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్

ఇచ్చాము. ఈయొక్క సర్వే పనులు, ఇతర పనులు చేపట్టడానికి 51 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది. మొత్తం ప్రాజెక్టుకు 31 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించి తోట పల్లి బ్యారేజి నిర్మాణం పనులు కాని పెద్దగడ్డ రిజర్వాయర్ పనులు కాని ప్రయారిటీ బేసెస్‌లో తీసుకొని పనులు చేపడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ గద్దె బాబురావు: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో జపాన్ టీమ్ వచ్చి వెళ్లడం జరిగింది. జపాన్ ప్రభుత్వం నుంచి తోటపల్లి, పెద్దగడ్డ ఈ ప్రాజెక్టులు వేగానది మీద నిర్మించే దాని గురించి పంపించిన రిపోర్ట్సు ఏమిటో ఒకసారి చెప్పాలని దయచేసి మనవిచేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఇప్పుడు ఉన్న కాస్టు ఎఫెక్టువ్‌నెస్‌లో ఎకనమిక్ పాయింట్ ఆఫ్ వ్యూలో తోటపల్లి బ్యారేజి ఎకరానికి 23 వేల రూపాయలు ఖర్చుతో నీరు అందించే అవకాశం వచ్చింది. ఈ ప్రాజెక్టు ఎకనమికల్లీ ఫీజబుల్. అయితే సిడబ్ల్యూసి క్లియరెన్సు వచ్చిన తరువాత ఫండ్సుటైఅప్ కొరకు జె.బి.ఐ.సి. ద్వారా మేము ప్రయత్నం చేస్తున్నాము. సిడబ్ల్యూసి క్లియరెన్సు రాగానే జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ కోపరేషన్ వాళ్లతో కూడా మాట్లాడి ఆ ఫండ్సు టైఅప్ చేసుకొని ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ.11.40

## 2. పనికి ఆహార పథకం అములులో అవకతవకల గురించి

*డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, రాష్ట్రంలో ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో మే, జూన్ మాసాలలో ప్రారంభమయ్యేటువంటి నైరుతి ఋతుపవనాలు జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆ తరువాత 45, 50 రోజులు వరుసగా వర్షాలు లేకపోవటంతో రైతులు విత్తినటువంటి విత్తనాలు మొలకలెత్తి కొంత పెరిగిన తరువాత ఎండిపోయిన పరిస్థితిని మనం కళ్లారా గమనించటం జరిగింది. రైతాంగం పంటలన్నీ ఎండిపోయి తీవ్రమైన కరువుతో బాధపడుతున్న సమయంలో వారంతా ప్రభుత్వానికి మొరపెట్టుకోవటం జరిగింది. దాదాపు అన్ని జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించమని, వ్యవసాయంపై ఆధారపడిన రైతు కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించమనే విన్నపాన్ని వారు ప్రభుత్వానికి చేసుకోవటం జరిగింది. ఆనాడు జరుగుతున్న స్థానికసంస్థల ఎన్నికలవల్ల ప్రభుత్వం కరువును పూర్తిగా నిర్లక్ష్యం చేసి, తదనంతరం మేల్కొని ఒక్క హైదరాబాదును తప్ప మిగిలిన 22 జిల్లాలను కరువు ప్రాం తాలుగా ప్రకటించటం జరిగింది. ఈ 22 జిల్లాల్లో 911 మండలాలను కరువుపీడిత మండలాలుగా ప్రకటించటం జరిగిందని మీతో మనవిచేస్తున్నాను. దాని తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వానికి రాష్ట్రంలోఉండే కరువు పరిస్థితులను వివరిస్తూ దీనిని ఎదుర్కోవటానికి సుమారు రూ.850 కోట్లు అవసరమవుతుందని, ఆర్థిక సహాయం అందించమని కేంద్రాన్ని కోరటం జరిగింది. వారు సమర్పించిన నివేదికలో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచటానికి రూ.400 కోట్లు కావాలని, వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించటానికి రూ.450 కోట్లు అవసరమవుతుందని తెలిపారు. వారు ఈ నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించిన తరువాత కేంద్రప్రభుత్వంనుండి ఒక టీమ్ మన రాష్ట్రంలో ఆగస్ట్ మొదటి వారంలో పర్యటించటం జరిగింది. వారు పర్యటించిన ఒక నెల తరువాత వరకు కేంద్రప్రభుత్వంనుండి ఎటువంటి సమాధానం రాలేదు. అటువంటి సమయంలో సుప్రీంకోర్టు ఒక రూలింగ్ ఇచ్చింది. దేశంలో ఉన్నటువంటి అన్ని గోడౌన్లలో ధాన్యం మూలుగుతోంది. ధాన్యాన్ని వాడుకోనందువల్ల ముక్కపడుతోంది, ఎలుకలు ఈ ధాన్యాన్ని పాడుచేస్తున్నాయి. ఇంకోప్రక్క చాలామంది నిరుపేదలు ఆకలితో అలమటిస్తున్నారు.

* An Asterisc mark before the name indicates confirmation by Member

నీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ ధాన్యాన్ని ''పనికి ఆహార పథకం'' క్రింద పంపిణీచేయాలని సుప్రీంకోర్టు రూలింగ్ ఇవ్వటం జరిగింది. దానిని ఆధారంగా తీసుకుని కేంద్రప్రభుత్వం మనం అడిగిన రూ.850 కోట్లను నగదు రూపంలోఇవ్వకుండా మొదటి దఫాగా మూడు లక్షల టన్నుల బియ్యం రాష్ట్రానికి విడుదలచేయటం జరిగింది. ఈ బియ్యాన్ని ఏవిధంగా వాడుకోవాలో తెలియచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు కొన్ని గైడ్‌లైన్స్ ఇవ్వటం జరిగింది. కేంద్రం ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను ఆధారంగా చేసుకుని ఈ గైడ్‌లైన్స్ తయారుచేయటం జరిగింది. రెం డవ దఫాగా మరొక మూడు లక్షల టన్నుల బియ్యాన్ని మన రాష్ట్రానికి ఇవ్వటం జరిగింది. ఈమధ్యన మరొక రెండున్నర లక్షల టన్నుల బియ్యం మరలా రాష్ట్రానికి కేటాయించటం జరిగింది. మనకు ఇచ్చిన సుమారు ఎనిమిది లక్షల యాభై వేల టన్నుల బియ్యాన్ని నగదు రూపంలోకి కన్వర్ట్ చేస్తే సుమారు రూ.480 కోట్లు ఇచ్చినట్లు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చే బియ్యం కిలో ఒకటికి రూ.5.65 చొప్పున ఇవ్వటం జరుగుతోంది. ఆ లెక్కన చూస్తే ఎనిమిది లక్షల యాభై వేల టన్నుల బియ్యానికి సుమారు రూ.480 కోట్లు మనకు ఇచ్చినట్లు అవుతుంది. వ్యవసాయ కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించే నిమిత్తం నిధులు అందచేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది. ఇచ్చిన బియ్యాన్ని డబ్బు రూపంలోకి మారిస్తే మనం అడిగిన దానికంటే వారు ఎక్కువే ఇవ్వటం జరిగింది.

సుప్రీంకోర్టు నిర్ణయం దృష్టిలో పెట్టుకుని బియ్యం రాష్ట్రాలకు ఇవ్వటం జరిగింది. కేంద్రప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఒక్కసారి గమనించవలసిన అవసరమున్నది. రాష్ట్ర ప్రభుత్వం 5-9-2001 నాడు ఇదే శాసనసభలో టేబుల్స్‌పైన ''పనికి ఆహార పథకం'' గైడ్‌లైన్స్ కాపీని పెట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్లు ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేసి ఎన్.జి.ఓ.ల సహకారం తీసుకుని కట్టుదిట్టంగా దీనిని అమలుచేస్తామన్నారు. వివిధ డిపార్ట్‌మెంట్‌లలో ఆన్‌గోయింగ్ వర్క్స్ మాత్రమే కాకుండా క్రొత్త వర్క్స్‌కు కూడా శాంక్షన్స్ ఇచ్చి వ్యవసాయకూలీలకు ఉపయోగం కలిగేవిధంగా కలెక్టర్స్ ఈ ''పనికి ఆహార పథకం'' కొరకు శాంక్షన్స్ ఇస్తారని వారు చెప్పటం జరిగింది. 20-9-2001 నాడు క్రొత్తగా మరలా గైడ్‌లైన్స్ ఇవ్వటం జరిగింది. మొదటి గైడ్‌లైన్స్‌లో కలెక్టర్‌కు ఈ వర్క్స్ శాంక్షన్ చేసే అధికారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం క్రొత్తగా ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో ఈ అధికారాన్ని సర్పంచ్‌లకు ఇవ్వటం జరిగింది. నూటికి నూరు శాతం బియ్యం తీసుకునే పనులు సర్పంచ్ లెవెల్లో శాంక్షన్ చేసుకునే అధికారం ఉంటుంది. గ్రామాలలో గ్రామసభలు పెట్టుకుని చేసుకోవలసిన వర్క్స్ వారే ఐడెంటిఫై చేసుకోవచ్చని వారు ఇందులో చెప్పటం జరిగింది. 20-9-2001 నాడు ఇచ్చిన గైడ్‌లైన్స్‌కు సప్లిమెంట్‌గా క్రొత్తగా గైడ్‌లైన్స్ ఇచ్చారు. పేరా.17.2కు పేరా 17.3ను యాడ్ చేస్తూ సప్లిమెంట్ గైడ్‌లైన్స్ ఇచ్చారు, "in addition to Sarpanch, Grama Panchayat, the Minister, in-charge-of the district, shall also be competent to sanction works proposed tobe taken up under Food for Work Programme where there is no cash contribution" అనే మరొక పేరాను యాడ్ చేయటం జరిగింది. దాని తరువాత లేటెస్ట్‌గా 27-10-2001 నాడు మరలా రివైజ్డ్ గైడ్‌లైన్స్ ఇవ్వటం జరిగింది. ఈ రివైజ్డ్ గైడ్‌లైన్స్‌లో వర్క్స్ శాంక్షన్ చేసే విషయంలో సర్పంచ్‌కు, జిల్లా మంత్రికి అధికారం ఇస్తామని చెప్పటం జరిగింది.

మ.11.50

ఈ పథకం ముఖ్యంగా వ్యవసాయకూలీలకు ఉపయోగపడేందుకు ఉద్దేశించబడిన పథకం. అటువంటి ఈ పథకానికి కేంద్రం ఇచ్చిన గైడ్‌లైన్స్, రాష్ట్ర ప్రభుత్వం మొదటసారి ఇచ్చిన గైడ్‌లైన్స్ కాదని రాజకీయ లబ్ధితో జిల్లాలో ఉండే ఒక సీనియర్ మంత్రికి ఈ పనులు మంజూరు చేసే అధికారం అప్పచెప్పేవిధంగా మరలా గైడ్‌లైన్స్ మార్చి ఇవ్వటం సరికాదు. చాలాచోట్ల జరిగిన అవకతవకలు చూస్తే మనకు విషయం అవగతమవుతుంది. సర్పంచ్‌కు వర్క్స్ శాంక్షన్ చేసుకునే అధికారం ఇచ్చారు. వర్క్స్ శాంక్షన్ చేసుకునే విషయంలో చాలా చోట్ల వీరు గ్రామసభలు, సదస్సులు పెట్టలేదు. సర్పంచ్‌లకు అసలు ఆ అధికారం ఉన్నదా? వర్క్స్ ఐడెంటిఫై చేయమని ఎక్కడ చెప్పారు? జిల్లాల్లో ఉండే తెలుగుదేశం సీనియర్ మంత్రులకు, ఇన్‌ఛార్జ్‌లకు అధికారం అప్పచెప్పారు. సర్వసభ్య సమావేశంలో సర్పంచ్, ఎమ్.పి.టి.సి., ఎమ్.పి.పి., జడ్.పి.టి.సి., ఎమ్.ఎల్.ఎ., అవసరం ఉన్నచోట్ల ఎమ్.పి.లు మొదలగువారందరూ ఏకగ్రీవంగా పనులు ప్రతిపాదించి కలెక్టర్‌గారికి ఇవ్వటం జరిగింది. కలెక్టర్‌గారినుండి వచ్చిన

ప్రపోజల్స్‌ను జిల్లా మంత్రులు ప్రక్కనపెట్టి వారి కాన్‌స్టిట్యుయెన్సీలకు కేటాయించుకోవటం, వారి ప్రక్కన ఎవరైతే తెలుగుదేశం నాయకులు కూర్చుంటారో వారు చెప్పినచోట్ల పనులు కేటాయించటం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఎమ్.ఎల్.ఎ. ఉన్నచోట ఇన్‌ఛార్జ్‌లు, ఓడిపోయిన ఎమ్.ఎల్.ఎ.లు ఆ ఊరుకు ఆ పని అవసరమా, కాదా, వ్యవసాయ కూలీలకు దానివల్ల ప్రయోజనం చేకూరుతుందా, లేదా అనే విచక్షణ కూడా లేకుండా పనులు మంజూరుచేశారు. అవే ఈనాడు మాకు నోట్ రూపంలో ఇక్కడ ఇచ్చారు. ఉదాహరణకు చెప్పాలంటే నా నియోజకవర్గంలో మండలవారీగా మేము ప్రపోజ్ చేసి పంపిన పనుల తాలూకా ప్రపోజల్స్ ఎన్నో ఉన్నాయి. కిలాఫున్‌పూర్ మండలంలో రూ.45 లక్షలకు ప్రపోజల్స్ పంపిస్తే ఆ వర్క్స్‌కు చాలామటుకు శాంక్షన్స్ రాలేదు. మంత్రిగారు సుమారు రూ.38 లక్షల వర్క్స్‌కు శాంక్షన్ ఇచ్చారు. మేము ప్రపోజ్ చేసిన మండలంలో 20 గ్రామాలు ఉంటే అక్కడ కేవలం 4 గ్రామాలకు రూ.25 లక్షలు శాంక్షన్ చేశారు. మిగిలిన గ్రామాలకు రూ.8 లక్షలు మాత్రమే శాంక్షన్ ఇవ్వటం జరిగింది. మహబూబ్‌నగర్, అనంతపూర్, కడప జిల్లాలు ఈనాడు కరువు విలయతాండవం చేస్తున్న జిల్లాలు. మావద్ద గ్రామాల్లోని ప్రతిఒక్కరూ వ్యవసాయంపైన ఆధారపడినవారే.

ఒక మంచి ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి బియ్యం కేటాయించటం జరిగింది. ఈ పథకం విజయవంతం కావాలంటే జనాభా ప్రాతిపదికపై పంపిణీ జరగాలి. ఆవిధంగా ప్రతిఒక్క వ్యవసాయకూలీకి బియ్యం అందేట్లు చూడాలి. మాకు ఇష్టం ఉన్న గ్రామాలకు బియ్యం ఇస్తాము, మిగిలిన గ్రామాలకు ఇవ్వమంటే ఆయా గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు ఏమి చేయాలి? మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో శాంక్షన్ చేసే అధికారం మంత్రులకు ఇచ్చినట్లు ఎక్కడా చూపించటంలేదు, మంత్రుల ప్రమేయం ఎక్కడా చెప్పటంలేదు. మంత్రిగారు సమాధానం చెప్పేప్పుడు దీనికి కూడా సమాధానం చెప్పాలి. జిల్లా అధికారులు, సర్పంచ్ కాంపిటెంట్ అథారిటీ అని చెబుతున్నారు. స్థానికసంస్థల ఎన్నికలు మొన్నమొన్ననే జరుపుకున్నాము. స్థానికసంస్థలను నిర్వీర్యంచేసి మంత్రిగారికి శాంక్షన్ చేసే అధికారం అప్పచెప్పటంవలన వాటిని నెలకొల్పటం వెనుకగల సదుద్దేశ్యం దెబ్బతినే అవకాశం ఉన్నది.

మీరు ఇచ్చిన నోట్‌లో ఎలాట్ చేసిన వర్క్స్ విషయంలో కొన్ని సంగతులు ప్రస్తావించదలచాను. నోట్‌లో 19-12-2001 వరకుగల పొజిషన్‌ను చెప్పటం జరిగింది. Rice allotted is 8.50 lakh metric tonnes, rice lifted is 6,73,230 metric tonnes, rice distributed to workers is 6,32,073 metric tonnes అనే విషయం చెప్పటం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా Rice lifted, rice distributed పర్సంటేజ్ వర్క్ అవుట్ చేసి చూస్తే 93.89 శాతం పూర్తయినది. అయితే కృష్ణా జిల్లా విషయానికొస్తే rice allotted to this district is 25,700metric tonnes, rice lifted is 21,600 metric tonnes, rice distributed is 30,490 metric tonnes. Rice distributed 30,490 metric tonnesగా ఎట్లా వచ్చింది? అన్ని జిల్లాలవారీగా చూస్తే రైస్ ఎలాట్‌మెంట్ 8.50 లక్షల మెట్రిక్ టన్నులు పూర్తి అయినది. ఈ డిస్ట్రిబ్యూటెడ్ రైస్‌ను ఎక్కడనుండి తీసుకువచ్చి మీరు ఇస్తారు? కృష్ణా, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, ఈస్ట్ గోదావరి, ఆదిలాబాద్, అనంతపూర్, కర్నూలు జిల్లాలన్నింటిలో పర్సంటేజ్ వర్క్ అవుట్ చేస్తే 100% కంటే ఎక్కువగా ఉన్నదని మీకు మనవిచేస్తున్నాను. ఈ విచిత్రం ఏమిటో మంత్రిగారు చెప్పాలి. కూలీ క్రింద కిలో బియ్యం ఒక్కింటికి రూ.5.65 పైసలు చొప్పున ఈనాడు మనం ఇస్తున్నాము. దీనిని మూడు కేటగిరీస్ చేయటం జరిగింది. 10 కిలోల బియ్యంగాని, లేదా 5 కిలోల బియ్యం రూ.30గాని, లేదా 8 కిలోల బియ్యం రూ.10 చొప్పున ఇవ్వాలి. కాని మీరు ఇచ్చిన నోట్‌లో సగం బియ్యం, సగం డబ్బు ఇచ్చినట్లు ఎక్కడా చూపించలేదు. అంతా బియ్యమే ఇస్తున్నట్లు చెబుతున్నారు. వ్యవసాయ కూలీలకు ఇస్తే వారు తింటే అరిగిపోతాయని బియ్యం వారికి ఇవ్వకుండా ఈ బియ్యం అంతా తెలుగుదేశం పార్టీ తరపున పనిచేస్తున్న కార్యకర్తలకే వెళ్లటం జరుగుతున్నది. మరలా ఆ బియ్యం ప్రక్కనున్న మిల్లర్లకు వారు రూ.7.20 పైసలు చొప్పున విక్రయిస్తున్నారు. తిరిగి మిల్లర్లు ఆ బియ్యాన్ని కిలో రూ.9 చొప్పున ఎఫ్.సి.ఐ.కి లెవీ క్రింద ఇస్తున్నారు. ఎఫ్.సి.ఐ.నుండి మరలా మన స్టాక్ పాయింట్స్‌కు వస్తున్నాయి. అక్కడనుండి మరలా యథావిధిగా వ్యవసాయకూలీలకు పంపిణీ చేయటం జరుగుతోంది. వ్యవసాయ కూలీలు ఉదయంనుండి సాయంత్రంవరకు పనిచేస్తే వారికి 3,

4 కిలోలు కూడా ఇవ్వటంలేదు. ఇవన్నీ తిరిగి మిల్లర్లకే వెళుతున్నాయి. అందుకే దీనిగురించి పేపర్లలో వచ్చిన వార్తలు ఈవిధంగా ఉన్నాయి, ''పెద్దపల్లిలో మిల్లర్లకు వరం, పనికి ఆహారం పథకం'' లాంటి హెడ్డింగ్‌లతో వార్తలు వచ్చాయి. అక్కడి నిమ్మనపల్లి రైస్‌మిల్లులో బియ్యాన్ని పట్టుకుని అధికారులకు ఫిర్యాదుచేసినా ఎటువంటి చర్యలూ తీసుకోకపోవటంగురించి అందులో ప్రస్తావించారు.

మ 12.00

పనికి ఆహార పథకం క్రింద అంతో ఇంతో పనులు పూర్తి చేసి పొందిన బియ్యాన్ని కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిథులు అడ్డదారుల్లో అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ''స్వార్థపరులకు వరం పనికి ఆహార పథకం, నల్ల బజారుకు చేరుతున్న బియ్యం, కాంట్రాక్టర్లు, ప్రభుత్వ సిబ్బంది కుమ్మక్కు'' ఇవి నిజాంబాదు నుంచి వచ్చిన వార్తలు. నిజాంబాదు ఆర్ అండ్ బి డివిజను పరిధిలో 50 పనుల కోసం327.1లక్షల టన్నుల బియ్యం మంజూరు అయింది. అందులో 34 పనులు పూర్తి అయ్యాయి. ఈ పనులకు 131.04 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేశారు. అందులో 240 క్వింటాళ్ల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయింది. అదే విధంగా ''అవినీతిమయం పనికి ఆహార పథకం'' అని నడిగూడెం మండలంలో వార్తలు వచ్చాయి. నడిగూడెం మండలంలో 122 పనుల కోసం 76.8లక్షల టన్నుల బియ్యం మంజూరు అయింది. ఇక్కడ జరిగిన పనులలో అవినీతి చోటు చేసుకున్నదని వార్తలు రావడం జరిగింది. ''నేతల పెత్తనం – నీరు గారుతున్న ప్రభుత్వ ధ్యేయం, పనికి ఆహార పథకానికి రాజకీయ చెదలు''అని వార్తా పత్రికలలో వచ్చింది. ఈ మండలంలో కూలీల పేరుతో అందినంత దండుకుంటూ నాయకులు ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నారు. కూలీల స్థానంలో యంత్రాలు యదేచ్ఛగా పని చేస్తుంటే, గుట్టలుగా ఇతర ప్రాంతాలలో ...............

ఛైర్మన్ః ప్లీజ్ కన్‌క్లూడ్, మీరు ఆల్‌రెడీ 20 నిమిషాలు మాట్లాడారు............

*డా. జి. చిన్నారెడ్డి ః దాదాపు రూ.480కోట్ల ఖరీదు అయ్యే బియ్యాన్ని కేంద్రం మన రాష్ట్రానికి ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం తన తరపున ఒక్క నయా పైసా కూడా మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వలేదని మనవి చేస్తున్నాను. కూలీలకు గనుక అయిదు కిలోల బియ్యం, ముప్పై రూపాయలు ఇచ్చే ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగి వుంటే, 480కోట్ల బియ్యానికి మ్యాచింగ్‌గా రూ.480కోట్లు రాష్ట్ర ప్రభుత్వం డబ్బు రూపేనా ఇచ్చింటే ఈ పథకం సద్వినియోగం అయ్యేది. అవినీతికి ఆస్కారం లేకుండా వుండేది. అదే విధంగా మనకు పర్మనెంటుగా అసెట్స్ క్రియేట్ చేయడానికి అవకాశం వుండేది. ఈనాడు మన ప్రక్కన వున్న కర్ణాటక రాష్ట్రాన్ని చూస్తే, అక్కడ కరువు వున్న సందర్భంలో ఆ రాష్ట్రానికి వచ్చిన బియ్యానికి ముప్పై శాతం నిధులు ఆ రాష్ట్రం కేటాయించి పర్మనెంటు అసెట్స్ క్రియేట్ చేయడం జరుగుతోంది. మనకు కొత్తగా నాలుగు లక్షల టన్నుల బియ్యం వస్తున్నట్లు చెప్పడం జరుగుతోంది , కనీసం ఇప్పటికైనా వాటికి కొంత వరకు మ్యాచింగ్ గ్రాంటు ఇచ్చి పర్మనెంటు అసెట్స్ క్రియేట్ చేయాలని కోరుతున్నాను. ఈ సాంక్షనింగ్ అధికారంలో కూడా దయచేసి స్థానిక సంస్థలు, సర్వసభ్య సమావేశాలలో చేసిన తీర్మానాలకు మీరు విలువనివ్వండి. కేవలం ఒక వ్యక్తి ఏదో పార్టీపరంగా చేస్తున్న నిర్ణయాలకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వకూడదని సవినయంగా మనవి చేస్తున్నాను.

గౌరవ మంత్రివర్యులకు తెలుగు సరిగా రాదు, ఇప్పుడు నేను ఒక చిన్న కవితను చెబుతాను, దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. పనికి ఆహార పథకం ఎలా వుందంటే, 'ప' అంటే పని లేని, 'ని' అంటే నియమాలు లేని, 'కి' అంటే కిరాయి వ్యక్తులకు, 'ఏజెంట్లు ' అంటే తెలుగుదేశం కార్యకర్తలకు, పగటి పూట పనికి ఆహార పథకం అంటే 'బియ్యం', రాత్రి పూట చలికి ఆహార పథకం అంటే 'సారాయి', అదే మాదిరిగా పని – యంత్రాలకు, క్లైయిన్లకు, ట్రాక్టర్లకు. డబ్బు ప్రజలకు చేరడం లేదు, తెలుగు తమ్ముళ్లకు తప్ప ఇంకొకరికి చేరడం లేదని మనవి చేస్తూ, ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజుః అధ్యక్షా, పనికి ఆహార పథకం గురించి ఈనాడు మనం 304 క్రింద చర్చించుకుంటున్నాం. దేశంలో, మన రాష్ట్రంలో గతంలో ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ, ఎక్కడా కుడా అమలు జరుపలేదు. మిత్రులు ఆఖరి దశలో మాట్లాడుతూ కర్ణాటక గురించి చెప్పడం జరిగింది. అయితే through you I want to inform the House that the Principal Secretary from Karnataka State is going to come to Hyderabad on 21st December, 2001 to learn about how we are conducting the programme here. He is welcome to the State and we will definitely provide all the information that he requires. We hope that it will be useful to them, Sir. అది అలా ప్రక్కన వుంచితే, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 8.60లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, స్థానిక సంస్థల నిధులన్నింటినీ క్రోఢీకరించి రూ.670.14కోట్లతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము. మనం సివిల్ సప్లయిస్ నుంచి కూడా బియ్యం అప్పుగా తీసుకుని, వాటిని జిల్లాలకు ఇచ్చి ఇంతవరకు మన రాష్ట్రంలో 5,41,091 పనులు శాంక్షన్ చేయడం, అందులో 3,48,795 పనులు గ్రౌండ్ చేయడం జరిగింది. అదే విధంగా మ్యాన్ అవర్స్ చూస్తే ఇంతవరకు 9,75,49,000 చేయడం జరిగింది, అది కూడా within the acounting year. మన రాష్ట్రంలో కరువు రావడం ఇది మొదటిసారి కాదు. ఇంతకుముందు కరువు వస్తే, కరువు వచ్చిన సంవత్సరంలో పనులు శాంక్షన్ చేస్తే, అవి కొన్ని సంవత్సరాల వరకు కూడా పూర్తి గాని అనుభవాలు మనకున్నాయి. అయితే ఇప్పుడు within the accounting year before the next season starts...ఈ విధంగా చేస్తూ మన రాష్ట్రం దేశంలో ఆదర్శంగా వుందని చెప్పడానికి హర్షిస్తున్నా నని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. I am very happy and very proud of this achivement. ఈ స్కీమును మానిటర్ చేయాలని, ఎటువంటి పరిస్థితుల్లో కూడా రాజకీయ జోక్యం వుండరాదని, meaningful transperancy తీసుకురావడానికి we have initiated certain procedures. వివరాలను ఇంటర్నెట్‌లో పెట్టడం జరిగింది. Any member or any officer even from Government of India or even from local body can have acess. It is continuously being updated. That is one measure that we are taking. తర్వాత జిల్లాల స్థాయిలో కూడా ఆల్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. అనెక్జర్-2 ను గౌరవ సభ్యులు చూసే వుంటారని నేను అనుకుంటున్నాను. ఏఏ డేట్స్ నాడు ఏఏ మీటింగులు పెట్టారో డీటెయిల్స్ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో కూడా మేము రెండు సార్లు అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి వారి సలహాలను తీసుకోవడం జరిగింది.

మ. 12.10

అయితే ఎబరేషన్సు ఎవరు అనలేదు. అందరూ మంచివారే, సమాజంలో ఒక దొంగ కూడా లేడంటే నేను నమ్మడానికి సిద్ధంగా లేను. Never before has any Government in its note had detailedly described such a wide range of aberrations. The Government has given even district wise information. జిల్లాల్లో ఎవరిని జైలుకు పంపించామో, ఏ అధికారి పైన, ఏ చర్య తీసుకున్నామో which fair price shop dealer has done which type of mischief .... such things were detailedly given. గౌరవ సభ్యులు చదివి ఉంటారని అనుకుంటున్నాను. We are not hiding anything. If anybody wants to inform us about any mischief occurred in any place, they are invited to do so. We will definitely take stringent possible action available under the law . గౌరవ సభ దృష్టికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను. This is an excellent scheme....అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే దృష్టితో గౌరవ సభ్యులకు కూడా గైడ్ లైన్స్ ఇంతకుముందు ఇచ్చాము, ఇప్పుడు కూడా ఇస్తున్నాము. పనులు ఎక్కువ చేయాలని సాంక్షనింగ్ అథారిటీస్‌ను పెంచాము. ఏ మంత్రి ఏ మి చేసిన అది తప్పు. మేము గవర్నమెంటుకు ఏమి చేసినా తప్పంటే అది కరెక్ట్ కాదు. We are able to generate so much of employment and created so many assets in the villages. Never before such a scheme was implemented in our State. The implementation part is, no doubt, a satisfying one. But it would have yielded much more results, provided the hick-ups as pointed out by Hon'ble Members were not there.

Our State needs this scheme. We will defintely make it going. A lot of works were taken-up and were completed. Works such as Water-shed Development, Water Harvesting, Digging of wells, creating of supply channels, Desilting of Tanks, strengthening of existing bunds and creating of new ones, distribution of water resources, construction of link roads, tree plantation on road-side, sanitation works, construction of school buildings with compound walls etc , have been provided under this programme, not only in Government lands but also in private lands, located in rural areas. The information reached so far indicate that the programme was a very successful one, despite the fact that we have a poor monsoon. In this task, I do not think that local self-governments have been neglected. Even Sarpanch, Dist. Collector and the Ministers were all involved in this programme.

Madam Speaker, with regard to payments, they were being made according to SSR rates. It is a fact that the Central Team had paid a visit and it is also a fact that the Supreme Court is observing the implementation of this programme. We are neither politicising the issue nor we intend to do so. There are certain set guidelines and we are following them.

Madam Speaker, there was an allegation made that the TDP cadres were only taking advantage of the programme. I think this is an uncharitable remark to make. My submission to the Hon'ble Members through you is, wherever they find any irregularity, they are free to bring the same to our notice, and I would assure them we would definitely act on that. ఎక్కడెక్కడ మీరు ఎన్ని విషయాలు లేవనెత్తారో, we will definitely act on that. అయితే గౌరవ సభ దృష్టికి పెద్దలు ఒక విషయం తెచ్చారు. కృష్ణా, నిజామాబాద్, మెదక్, ఖమ్మం, కరీంనగర్, ఈస్ట్ గోదావరి, ఆదిలాబాద్, అనంతపూర్, కర్నూలు జిల్లాలలో ఇచ్చిన బియ్యం కంటే ఎక్కువ ఎలా వాడగలిగారని అడిగారు. Yes, we have given them loan from Civil Supplies Corporation. We have also asked Government of India for additional allotment. We are hopeful that the Government of India will allot us more rice, so that we can generate more employment. So far, we are able to absorb 93.89% of the rice allotted to us. Therefore, it is a good achievement.

Madam Speaker, wherever there is a scope for improvement, we are trying to improve in that area and we are inviting whole-heartedly the suggestions from all sides of the House to help us in making this programme a definite success and also to make it a role model for the country to follow.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నేను లోపల నుండి చిన్నారెడ్డిగారి స్పీచ్ విని వచ్చాను. డబ్బులు లేక చాలా అవస్థ పడుతున్నాము. కరువు క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను నిధులు ఇవ్వమన్నాము.దానికి సంబంధించి సెంట్రల్ కమిటీ వచ్చింది. తరువాత నేను ఢిల్లీ వెళ్లాను. దీనికి సంబంధించి మినిస్టర్సు మీటింగులో పెట్టాము. ఛత్తీస్‌ఘడ్, ఉత్తరాంచల్, జార్ఖండ్ రాష్ట్రాలకు రైస్ ఇచ్చారు. రైస్ అయినా రిలీజ్ చేయండి కనీసం పనులైనా అవుతాయి, పనికి ఆహారం పథకం క్రింద రైస్ అయినా ఇవ్వండని అంటే దానికి వారు ఒప్పుకొని మూడు లక్షల టన్నుల రైస్ ఇచ్చారు. రెండవసారి మూడు లక్షల టన్నులు రైస్ అదనంగా ఇచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో ఇవన్నీ ఖర్చు పెట్టడానికి మొదటి సారి ఐదు కేజీల బియ్యం, రు.30లు మ్యాచ్ చేసి ఖర్చు పెట్టమన్నాము. రు.30లు లోకల్‌బాడీస్, స్టేట్ గవర్నమెంట్ నుండి బేస్ కాంపోనెంట్ పెట్టుకొని మెటీరియల్ కాంపోనెంట్ డబ్బులే ఖర్చు పెట్టాలి. ఇది ప్రైమరీ వేజెస్ అని స్పష్టంగా చెప్పారు. దానికి కూడా మా దగ్గర అంత డబ్బులు లేవు అందుకని ఎక్కువ ఖర్చు పెట్టలేక పోతున్నాము. ఆరువందల కోట్ల చిల్లర వచ్చింది. అందువల్ల చాలా ప్రాబ్లమ్ ఉంది. రాష్ట్రమంతా ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేయాలి. కాబట్టి ఐదు కేజిలు, రు.30లు కాని ఎనిమిది కేజీలు బియ్యం, రు.10లు కాని, పది కేజీల బియ్యం కాని ఫుడ్ ఫర్ వర్క్ పూర్తిగా చేయమని మూడు అడ్వాంటేజెస్ చెప్పాము. ఇవన్నీ ఆలోచించి గోడౌన్సులో రైస్ ఉంది. మీరు భాధలలో ఉన్నారు కాబట్టి ఇస్తామని గైడ్‌లైన్స్ ఇచ్చి దాని ప్రకారం ఇచ్చాము. దీని వల్ల మనకు ఒక బాధ వచ్చింది. డబ్బులు లేని చోట పది కేజీలు బియ్యం ఇచ్చి వర్క్స్ టేకప్ చేయమన్నాము. ఈ విధంగా చేసిన తరువాత మరల మీటింగ్ పెట్టి డబ్బుల

కోసం పి.ఎమ్.దగ్గరకు వెళ్లినప్పుడు ఈ స్కీమ్ అయిపోయిందని మరల రెక్వెస్ట్ చేశాను కాబట్టి ఇంకా కావాలంటే ఈ విషయమై క్యాబినెట్‌లో పెట్టి డిసైడ్ చేశారు. అందువల్ల డిసెంబర్ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.
మ.12.20

డా . ఎం .వి . మైసూరారెడ్డి (కమలాపురం):- సర్, పాయింటు ఆఫ్ ఆర్డర్ –..... మీరు ఒకసారి 304 చూడండి – పనికి ఆహార పథకం అమలులో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావిస్తారు అని వుంది . అవకతవకలు జరిగాయని ఆ మెంబరు అన్నారు . దానికి ఏమైనా వుంటె సమాధానం చెప్పండి? స్కీము గురించి అడుగలేదు . లాస్టు అసెంబ్లి సెషన్‌లో ఈ స్కీము గురించి చెప్పారు . ఇప్పుడు మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదు . అవకతవకల గురించి మీకు తెలిసింది చెప్పండి? బిఎసి. మీటింగు జరిగింది . 304 ప్రకారం ఒక సభ్యుడు లేవనెత్తిన సమస్యకు మంత్రిగారు రిప్లయి ఇచ్చారు . దానికి క్లారిఫికేషన్ అడగాలి . క్లారిఫికేషన్ అడిగినప్పుడు ఏదైనా వుంటె, ఫ్లోర్ లీడర్‌గా ఇవ్వండి నాకు అభ్యంతరం లేదు . కాని, మొత్తం స్కీము అంతా చెప్పుతున్నారు . అందుకు పాయింటు ఆఫ్ ఆర్డర్ అడిగాను .

ఛైర్మన్ : ఇ ట్ ఈజ్ ఎ పార్టు ఆఫ్ ఇట్ ....

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు : ఈ స్కీమును కాంట్రొవర్సి చేయకూడదు . ఆంధ్ర రాష్ట్రంలో ఆప్షన్స్ చాలా స్పష్టంగా ఇచ్చాము . 19 జిల్లాలలో ఏమి ఏక్షన్ తీసుకున్నది మీకు రిపోర్టు ఇచ్చాము . ఇప్పటికే, 23 మంది ఆఫీసర్సును సస్పెండు చేశాము . 27 మందిని డిస్‌మిస్ చేశాము . 14 రైసు మిల్లుల లైసెన్సులు సస్పెండు చేశాము . 15 మందిని అరెస్టు చేశాము . ఇన్‌ఫర్‌మేషన్ చాలా స్పష్టంగా ఇచ్చాము . ఎవరు అయితే ఎంప్లాయిస్ కొల్యూడ్ అవుతున్నారో వారిని సస్పెండు చేయడమే కాక, వారిని డిస్‌మిస్ చేశాము – ఛార్జెస్ ఎస్టాబ్లిష్ చేస్తున్నాము . మిస్‌యూజ్ చేస్తే డిస్‌మిస్ చేస్తున్నాము అని మీకు తెలియచేస్తున్నాని . కాంప్రొమైజ్ సమస్య లేదు . ఎవరు అయినా ఫెర్‌ప్రైస్ షాపు వారు మిస్‌యూజ్ చేసి, సరిగా చేయకపోతే డిస్‌క్వాలిఫై చేసి తీసివేయమన్నాము . రికవరి చేయమని చెప్పాము. అవన్ని చేస్తున్నాము . రైసు మిల్లు వారు ఎవరు అయినాసరె రిసైక్లింగ్‌కు పంపిస్తే అరెస్టు చేసి, టోటల్‌గా ప్రాసిక్యూట్ చేసి, దానికి వుండె రైసు మిల్లు లైసెన్సు పర్మనెంటుగా క్యాన్సిల్ చేయాలన్నాము – వి ఆర్ డూయింగ్. ఇక్కడ చిన్న చిన్న ప్రొగ్రాములు తీసుకున్నప్పుడు 23 జిల్లాలలో ఎక్కడో గ్రామంలో తీసుకున్నప్పుడు, కక్కుర్తి పడతారు కొందరు . వారిపై ఏక్షన్ తీసుకున్నాము . దానిని రాజకీయం చేసి, ఈ స్కీము లేకుండా చేయడం, అపోహలను సృష్టించడం వల్ల చాలా నష్టపోవాల్సి వస్తుంది . రాష్ట్ర ప్రయోజనాలను ఆలోచించి, చెప్పండి? ఇన్‌ఫర్‌మేషన్ వుంటె ఇవ్వండి? కేసు బై కేసు వెరిఫై చేస్తాను . తప్పకుండా చర్యలు తీసుకుంటాను . క్షమించే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాని . నల్లగొండ ఎంఎల్ఏలు వున్నారు – నేను చలకుర్తికి వెళ్లి ఇన్‌స్పెక్టు చేశాను . నేను మీటింగు పెట్టాను . అక్కడ కూడా రాజకీయం చేస్తున్నారు . తెలుగుదేశం వారిపై కాంగ్రెసువారు రాజకీయం చేస్తూ పని చేశారంటె,కాదు అని అన్నారు . పబ్లిక్‌గా మీటింగు పెట్టాము . ప్రజలందరిని నిలబెట్టి ఏమి జరిగిందో చెప్పాలని అడిగితే ఇవారు వాలంటరిగా వచ్చి సార్ మేము ముగ్గరము వున్నాము, 15 రోజులపాటు పని చేశాము, మా ఇంట్లో 450 కిలోల బియ్యం వుంది, ఎంతో సంతోషంగా వుంది అంటె, ఎంతో ఆనందపడ్డాము . నేను ఏమి అంటున్నాను అంటె, అక్కడ వెంకటరెడ్డిగారు కూడా వున్నారు . ఆయన కూడా విన్నారు . తెలుగుదేశం వారిపై కాంగ్రెసువారు కంప్లయింటు చేశారు . అందరిని అడిగాను ఎందుకు కంప్లయింటు చేస్తున్నారు అంటె, ఒక మహిళ వచ్చి పనులు చేసుకున్నాము , బాగా పనులు జరుగుతున్నాయి, కావాలని కంప్లయింటు చేస్తున్నారని చెప్పారు . ఇది వాస్తవం . శ్రీ చిన్నారెడ్డి వెనుక కూర్చున్నారు – నవ్వుతున్నారు ..... మన రాష్ట్రం కోసం ఇవన్ని జరుగకపోతే, మళ్లీ కేంద్రంతో మాట్లాడితే 4 లక్షల టన్నులు కావాలని ప్రయత్నం చేస్తున్నాము . ఇప్పటికే శాంక్షన్ చేసి వర్క్సు చేస్తే మొత్తం కలిసి 5 లక్షల 41 వేల టన్నులు పనులు చేశాము . 3 లక్షల 45 వేల టన్నులు పనులు గ్రౌండు చేశాము . 7 లక్షల

50 వేల టన్నులు ఖర్చు చేశాము . 6 లక్షల 32 వేల టన్నులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ వచ్చాయి . 9 కోట్ల 17 లక్షల మందికి మాన్ డేస్ క్రియేట్ చేశాము . 2 లక్షల 78 వేలు పనులు కంప్లీట్ అయ్యాయి . ఎనిమిదిన్నర లక్షల టన్నులు బియ్యం వచ్చాయి . ఇంకా 4 లక్షల టన్నులు అడిగాము.. దీనికి 15 లక్షల 80 వేలు కావాలి . దానికి కూడా కేంద్రం ఒప్పుకున్నది . మార్చి వరకు ఎక్స్‌టెండు చేశారు . జూన్‌వరకు చేయాలని అడుగుతున్నాము . ఎన్నో అవస్థలు పడి ఈ కార్యక్రమం చేస్తుంటె, దీనికి కూడా రాజకీయం చేసి లేనిపోని సమస్యలు క్రియేట్ చేస్తుంటె, రాష్ట్రం నష్టపోతుంది . దయచేసి, ఎవరి దగ్గర అయినా ఇన్‌ఫర్‌మేషన్ వుంటె, ఇవ్వండి, దానిపై ఏక్షన్ తీసుకోకపోతే అడగండి అని మిమ్మల్ని కోరుకుంటున్నాను . దయచేసి, రాజకీయం చేయవద్దు అని మరొక్కసారి మీద్వారా సభలో వుండే ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను .

*డా. జి . చిన్నారెడ్డి : గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు మనవిచేసినట్లుగా వారు పనికి ఆహారం పథకం పరిశీలించడానికి నల్లగొండ జిల్లాలో దామలచర్ల మండలం పోవడం నేను కూడా న్యూస్‌పేపర్లో చదివాను . అక్కడ చెప్పిన మాటలు ఏమిటంటె, ఈ పనికి ఆహారం పథకంలో ఒక్క కిలో బియ్యం దుర్వినియోగం అయినా నేను ఎవరినీ వదిలి పెట్టను అనే మాట చెప్పారు – చాలా సంతోషం . రాష్ట్రానికి ఈ కరువు పరిస్థితుల్లో కేంద్రం చాలా పెద్ద ఎత్తున మనకు బియ్యం ఇవ్వడం జరిగింది . పనికి ఆహారం పథకంలో కూలీలకు బియ్యం అవసరమే కాదు అనడం లేదు . నేను కోరేది ఏమిటంటె, మనం ఎక్కడ మ్యాచింగు గ్రాంటు ఇవ్వకపోవడం వల్ల 10 కిలోలు బియ్యం ఇస్తున్నారు . కూలీలు చెప్పింది ఏమిటంటె, ఒకే ఒక బియ్యం ఇస్తే ఉప్పు, మిరపకాయలు ఎలా కొనాలి అనే మాట అంటున్నారు . బియ్యాన్ని అమ్ముకునే పరిస్థితిని మనమే కల్పిస్తున్నాము . దయచేసి గమనించండి? ఇప్పటికైనా బియ్యానికి వుండె మ్యాచింగు గ్రాంటును ఇవ్వండి? ఆ మాదిరిగా మీరు చెప్పినట్లుగా 5 కిలోల బియ్యం, 30 రూపాయలు ఇవ్వగలిగితే వారికి చాలా సహాయం అవుతుంది అని మనవిచేస్తున్నాను . మీరు అవినీతికి సంబంధించి లిస్టు ఇచ్చారు . ఈ సంఘటనలు కాకుండా ఇంకా ఎన్నో వున్నాయి . ఒక్క మెదక్ జిల్లాలో పాపన్నపేటలో 3 కోట్ల రూపాయల బియ్యం ప్రక్క రాష్ట్రానికి తరలి పోయింది అని ఈ పత్రికా ప్రకటనలో వున్నాయి . ఇంకా కోకొల్లలు వున్నాయి . వందల్లో వున్నాయి కేసులు . ఎఫ్‌సిఐ నుంచి ముక్కిపోయి వస్తున్న బియ్యాన్ని మిల్లర్లు మళ్లీ ఒకసారి పాలిష్ చేసి, ఓపెన్ మార్కెట్‌లో రు . 16కు అమ్ముతున్నారు . రు . 7.20 కొన్నదాన్ని రు . 16 .00 రూపాయలకు అమ్ముతున్నారు . దాని తరువాత – సాంక్షనింగు అథారిటి గురించి చెప్పారు . మంత్రిగారు ఇచ్చిన నోటులో వుంది . జిల్లా మంత్రిగారు శాంక్షన్ చేయాలని చెప్పారు . అలా కాకుండా, మీరు లోకల్ బాడీస్‌ను ఇన్‌వాల్వు చేయండి? సర్పంచ్‌ను, ఎం.పి.పి., జడ్‌పిటిసి మెంబర్లను ఇన్‌వాల్వు చేయండి? వారికి ఇస్తే, సంతృప్తికరంగా అమలు పర్చడానికి అవకాశం వుంటుంది . ఈరోజు తెలుగు దేశం తరఫున మంత్రిగారు ఇస్తున్నారంటె, మా మంత్రిగారు ఇచ్చారు – మేము చేస్తున్నాము అని తెలుగుదేశం వారు కాంట్రాక్టర్ల లాగా చేస్తున్నారు . దాని వల్ల దుర్వినియోగం అవుతున్నది .

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్ : క్లారిఫికేషన్ అడగండి? ....

*డా. జి . చిన్నారెడ్డి : నేను తప్పులు మాట్లాడడం లేదు . వాస్తవాలు మాట్లాడతున్నాను .

ఛైర్మన్ : గంటల తరబడి టైమ్ వేస్టు చేయకూడదు – క్లారిఫికేషన్ అడగండి?

*డా.జి . చిన్నారెడ్డి : ఇది చాలా ప్రధానమైన సమస్య . పనికి ఆహారం పథకంలో లొలుసుగులున్నాయి .

*

మ.12.30

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్ః నో, నో, గంటల తరబడి టైం వేస్ట్ చేయడం ఏమిటి? ఎన్ని సార్లు రిపీట్ చేస్తారు? చిన్నారెడ్డిగారూ ముగించండి.

*డా. జి. చిన్నారెడ్డి ః ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఒకసారి ఈ రోజున ఇచ్చిన పట్టిక చూడండి. మహబూబ్‌నగర్ జిల్లా కరవు ప్రాంతం. చాలా పెద్ద జిల్లా. వ్యవసాయ కూలీలు ప్రతి సంవత్సరం వలస పోయే జిల్లా. ఇటువంటి చోట ఇచ్చిన బియ్యం 57 శాతమే వినియోగించారు అని ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లోనే ఉంది. కృష్ణా జిల్లాలో 139.12 శాతం వినియోగించుకున్నట్లు ఉంది. ఆ మేరకు పనులు జరిగాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 57 శాతమే వినియోగించుకున్నారు. ఇందుకు కారణాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. తప్పుడు పనులకు మంజూరు ఇవ్వడం తప్ప మరొకటి కాదు. గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్, ఎం.పి.పి వారు చెప్పిన పనులకు మంజూరు ఇవ్వండి. అప్పుడు 100 శాతం కాదు 150 శాతం పనులు అయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు విచారించి తెలుసుకోవాలని కోరుతున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. వాస్తవమే. ముఖ్యమంత్రిగారు పర్యటించినప్పుడు మేము కూడా పాల్గొన్నాము. ముగ్గురు కూలీల ఇళ్లలో 450 కిలోల బియ్యం నిలువ ఉందన్నారు. వాస్తవమే. కానీ ముఖ్యమంత్రిగారికి నేను చెప్పేది, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అక్కడ ఉన్నారు కనుక వర్క్ శాటిస్‌ఫ్యాక్షన్‌గా జరిగింది. మా జిల్లాలో బాగా జరగడానికి కారణం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎక్కువ మంది కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు ఉండడమే. ముఖ్యమంత్రిగారు చెప్పింది వాస్తవమే.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

తెలుగుదేశం వారు రాజకీయం చేస్తే, ముఖ్యమంత్రిగారు వారిని కూడా మందలించారు. అంగీకరిస్తున్నాము. మా జిల్లాలో ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఉన్నందునే వర్క్స్ బాగా జరిగాయి. ఇప్పటికీ పూర్తి చేసిన పనులకు 40 శాతం బియ్యం రాలేదు. పూర్తి చేసిన పనులకు బియ్యం ఇప్పించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. మంత్రిగారు 14 పేజీల నోట్‌ను ఇచ్చారు. చాలా విషయాలున్నాయి. వాస్తవం. 2, 3 విషయాలలో క్లారిఫికేషన్ అడుగుతాను. ఒకసారి ఆలోచిస్తే తప్పు ఎక్కడ జరిగింది అనేది బయటకు వచ్చే వీలు ఉంది. గత శాసన సభలో కరవుకు సంబంధించిన పనులు చేపట్టడానికి రెవెన్యూ మంత్రిగారు ఒక నోట్ సర్క్యులేట్ చేశారు. దాని ప్రకారం కరవుకు సంబంధించి, ఏ పనులు చేపట్టాలి అన్నా, గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్, ఎం.పి.టి.సి, వి.ఎ.వో, ముగ్గురి ద్వారా పనులు గుర్తించి, ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సి, ఎం.ఆర్.వో, ఎం.పి.డి.వో పరిశీలించిన తరువాత గుర్తించబడిన పనులు జిల్లా స్థాయిలో జిల్లా మంత్రిగారు, మిగతా ఎం.ఎల్.ఎలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఫైనలైజ్ చేసిన తరువాత ఆ వర్క్స్ చేపట్టడం వల్ల గుర్తించబడిన పనులు చేపట్టబడతాయి. ఆ వర్క్స్ శాశ్వతమైన పనులుగా మిగిలిపోతాయి అని నోట్‌ను సర్క్యులేట్ చేశారు. దానిని రీకలెక్ట్ చేసుకోవాలని గౌరవ రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. కానీ దీనికి విరుద్ధంగా

చేస్తున్నారని అనను కానీ యాంగ్జైటీ ఉండవచ్చు, కటాఫ్ డేట్ అక్టోబరు, డిసెంబరు వరకూ పూర్తి కావాలని పెట్టి ఉండవచ్చు, వర్క్స్ ఐడింటిఫై చెయ్యడానికి ఒక్క రోజు కూడా ప్రయత్నం చెయ్యలేదు నోట్‌లో చెప్పిన ప్రకారం. ఏ అధికారీ ప్రయత్నం చెయ్యలేదు. శాసన సభ ముగియగానే మరునాడే గ్రామాలకు వెళ్లి చూస్తే, జిల్లా మంత్రికి, స్థానిక మంత్రికి ఇచ్చారు అని పత్రికలలో వచ్చింది. ఏమనుకున్నా సరే కానీ, ఒకే వర్క్‌ను, పంచాయతీరాజ్, ఐ.బి , వాటర్‌షెడ్, ఆర్ అండ్ బి వారు అంతా చూపించుకున్న పరిస్థితి అక్కడక్కడా ఉంది. దానిని అనుగుణంగా మా జిల్లాకు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు వచ్చినప్పుడు కలెక్టర్ చెప్పారు, మంత్రిగారు చెప్పారు. వికేంద్రీకృతంగా ఒక పని అందురూ చూపుకున్నారు అని అడ్మిట్ చేశారు. లోపాలు సరిచెయ్యడానికి కేంద్రీకృతం చేసి శాంక్షన్స్ ఇస్తామన్నారు.  ఉన్న వాస్తవాలను చూడండి. అది చేయడం వల్ల  లోపం వచ్చింది. ఎవరయినా సరే, చేసింది ముఖ్యమంత్రిగారు , ప్రభుత్వం. మనం ఆన్సరబుల్. రెక్టిఫై చేసుకోవలసిన అవసరం ఉందా, లేదా? నాలుగవ పేజీలో చూడండి. ఆకుపచ్చ కూపను గల వారికి 5 కిలోల బియ్యం మరియు రు. 30 నగదు అన్నారు. ముఖ్యమంత్రిగారు వివరంగా చెప్పాలి. పసుపు పచ్చ కూపను వారికి 10 కిలోల బియ్యం అన్నారు. జిల్లా వారీగా ఎన్ని లారీల బియ్యం విడుదల చేశారు? ఎంత మంది కూలీలకు  ఎన్ని కిలోలను పంచారు?  వివరించాలి. నోట్‌లో క్లియర్‌గా ఇచ్చారు. అన్ని పార్టీల వారితో ఎప్పుడెప్పుడు  రాష్ట్రస్థాయిలో మీటింగ్స్ పెట్టాము అనేది ఇచ్చారు.

పేజి 11 – అనెక్జర్ 2 చూడండి. పేజి 11లో వివరంగా ఉంది, ఏ జిల్లాలో ఎన్ని పెట్టారు అనేది ఉంది. నోట్‌లోని పేజ్ 7లో మార్గదర్శక సూత్రాలకు సంబంధించి వివిధ పార్టీలు సలహాలు ఇచ్చినట్లు వ్రాశారు.  ఏ వర్క్ ఎక్కడయితే శాంక్షన్ ఇచ్చారో దానికి సంబంధించి సోషల్ ఆడిట్ ఉండడం కోసం సంబంధిత వర్క్స్ వద్ద బోర్డ్స్ పెట్టాలని అన్నారు. మూడు, నాలుగు లారీల రైస్ తీసుకున్నారు, చాలా తప్పులు జరిగాయి అంటే ఆ వర్క్ ఎవరు ఇచ్చారు అనేది ప్రజలకు తెలియని పరిస్థితి ఉంది. ఇంటర్‌నెట్‌లో పెట్టారు. కాదనను. కానీ దాని గురించి నాకే తెలియదు. ఆయా గ్రామాల పరిస్థితి ఆలోచించే అవసరం ఉందా, లేదా?

(ఇంటరప్షన్స్)

ఇంటర్‌నెట్‌లో పెట్టిన దానిని గురించి అనడం లేదు. దానికి కాదు. కేటగారికల్‌గా చెప్పారు. వినియోగించిన నిధులు, పంపిణీ చేసిన బియ్యం గురించి సైన్‌బోర్డ్స్‌లో ప్రదర్శించడం లేదని అప్పుడు చెప్పారు. అది ఉంటే కొంతయినా సోషల్ ఆడిట్ లాగా ఉంటుంది. దానిలో విఫలం అయినామా, కాదా అనేది ఆలోచించాలి కానీ ఆవేశాలు ఎందుకు? ప్రభుత్వం వారి ఇళ్లలో వేసిందని అంటున్నామా? జరిగింది లోపం. లోపాన్ని లోపంగా గుర్తించడానికి ఏముంది అందులో? నేను అంటున్నాను. ముఖ్యమంత్రిగారికి నా మీద కోపం రావచ్చు. ప్రకాశం జిల్లా నుండి ఒక వినతి పత్రం ముఖ్య మంత్రిగారికి వచ్చింది. నాకూ పంపారు. దాని గురించి యాక్షన్ టేకెన్ రిపోర్టులో లేదు. దానిని కూడా ఆలోచించాలా, వద్దా? మరొకటి అడుగుతున్నాను. అనేక న్యూస్ పేపర్స్ ఉన్నాయి. కొన్నిటి మీద నమ్మకం ఉండవచ్చు, కొన్నిటి మీద ఉండకపోవచ్చు. మనకు అథారిటీగా ఉండే పేపర్ ''ఈనాడు'' లో ఇచ్చారు. నవంబరులో వచ్చింది. ఎక్కడో కాదు, రాజధానిలోనే. ''  ?పేదల పాలిట పచ్చరంగు'' దానికి సంబంధించి,   టేకెన్ లేదా? ఇది వాస్తవమా, అవాస్తవమా? దీనిని మీకు పంపుతున్నాను. ''ఈనాడు'' పత్రికలోనే వచ్చింది. కర్నూలు జిల్లాలో – '' అధినాయకులకు ఫలహారం, పనికి ఆహారం పథకం, స్వంత పార్టీవారికి రోడ్ల నిర్మాణం'' ఇది మీ దృష్టికి రాలేదా? ఐడింటిఫికేషన్ ఆఫ్ వర్క్స్ విషయంలో . . . .

(ఇంటరప్షన్)

మ.12.40

మీరు ఏ విధంగా చిత్రీకరిస్తున్నారంటే, ప్రతిదీ రాజకీయం చేస్తున్నారు. రాజకీయం చేయాలనుకుంటే పద్ధతి కాదని చెప్పాను.  దేశం అంతా, రాష్ట్రం అంతా ఈ మెసేజ్ పోవాలని, ఈ కార్యక్రమం ఆగాలని మీరు అనుకుంటే నేనేమీ చెప్పలేను. జరిగిన మంచి పనులు చెప్పి, లోటుపాట్లు సవరించుకోండి  అంటే ఐ యాం ప్రిపేర్డ్.  మీ ప్రవర్తన ఎలా వుందంటే ప్రతిదీ

భూతద్దంలో చూస్తున్నారు. 5 లక్షల 41 వేల 91 పనులు శాంక్షన్ చేసి, 3 లక్షల 48 వేల 795 పనులను చేపట్టగా వాటిలో 2 లక్షల 78 వేల 632 పనులు పూర్తి చేయడం జరిగింది. జరిగే అన్యాయాలు, కాంగ్రెస్ ఎంఎల్ఏలు వున్న చోట, తెలుగుదేశం ఎంఎల్ఏలు వున్న చోట కూడా జరిగి వుండవచ్చు. దాన్ని భూతద్దంలో చూపించి, ప్రోగ్రామ్ విఫలం అయిందంటే మిమ్ములను ప్రజలు క్షమించరు. నల్గొండ జిల్లాలో, అక్కడ మేక్సిమం నంబర్ ఆఫ్ వర్క్స్ చేపట్టాము. మీ కాన్స్టిట్యుయెన్సీలో కూడా ( శ్రీ నోముల నర్సింహయ్య గారిని వుద్దేశించి) పెట్టాము. అన్ని చోట్ల పనులు జరిగాయి. ఎక్కడా వివక్ష చూపలేదు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎంఎల్ఏలు మేక్సిమం వున్నారు. కమ్యూనిస్టులు వున్నారు. తెలుగుదేశం ఎంఎల్ఏలు ముగ్గురే వున్నారు. నల్గొండకు 62 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం యిచ్చాము. అందులో 45,500 మెట్రిక్ టన్స్ బియ్యం రిలీజ్ చేయగా అందులో 42 వేల మెట్రిక్ టన్స్ బియ్యాన్ని వర్కర్స్‌కు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. అంటే 92. 67 శాతం ఖర్చు చేయడం జరిగింది. వివక్ష ఎక్కడా లేదు. కావాలని లేనిపోనివి కల్పించి, ఈ స్కీము రాకూడదని, రాష్ట్రం ఈ స్కీము వల్ల బాగుపడుతుందని, పేదవారికి ఉపాధి లభిస్తుందని, అడ్డుకుందామని అనుకుంటే ఇంతకంటే ఏమీ చెప్పలేను. సభ్యులు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. దయచేసి సహకరించండి. వర్క్స్ జరగడంలో ఎక్కడైనా అన్యాయం జరుగుతే చెప్పండి, ఎంక్వయిరీ చేయిస్తాను. కానీ యాక్షన్ తీసుకుంటాను అంటే మీరు భయపడతారు. ఈనాడు మీరు చూసినట్లయితే యాక్షన్ తీసుకున్న వివరాలు స్పష్టంగా చెప్పాము. ఎన్ని జిల్లాలలో ఏ యాక్షన్ తీసుకున్నామో, మొత్తం 19 జిల్లాలలో తీసుకున్న చర్యల వివరాలు చెప్పాము. నర్సింహయ్యగారు ప్రకాశం జిల్లా నుండి ఒక లెటర్ వచ్చినట్లు చెప్పారు. నా పేషీలో ఒక సెల్ క్రియేట్ చేశాము. సియం ఆఫీస్‌లో కంప్లయింట్ సెల్, జిల్లా కలెక్టర్స్ ఆఫీస్‌లో క్వాలిటీ సెల్, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ వారికి కూడా చెప్పాము. ర్యాండంగా 10 శాతం పనులను ఎగ్జామిన్ చేయిస్తున్నాము. వచ్చిన రిపోర్టులన్నింటినీ మీ ముందు పెడతాము. స్టడీ చేయండి. ప్రతిదీ రాజకీయం చేసే ప్రోగ్రామ్ ఆపవలసిందిగా కోరుతున్నాను. వర్క్స్ ఆపే ప్రయత్నం చేయవద్దని మరొక సారి కోరుతున్నాను. డబ్బుకు సంబంధించి చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, డబ్బు లేదని అంటున్నారు. రు. 671 కోట్ల రూపాయలు, మన దగ్గర వున్నది ఖర్చు చేశాము. డబ్బు లేకనే బియ్యం యిచ్చే కార్యక్రమం మొదలుపెట్టాము. డబ్బు వుంటే మొత్తం డబ్బే యిచ్చేవారము. కావాలంటే యింకా గవర్నమెంట్ ఆఫ్ యిండియాను బియ్యం అడుగుదాము.

( ఇంటరప్షన్స్ )

సభ్యత వుండవలసిన అవసరం వుంది. నేను సమాధానం చెబుతున్నాను. మంచి వుంటే చెప్పుకుందాము. ఏవయినా అమలులో యిబ్బందులు వుంటే సరిచేస్తాము. కావాలని పథకం విఫలం అయిందంటే లాభం లేదు. అందరం ప్రజలలోకి పోదాము. వారే సమాధానం చెబుతారని తెలియజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు )

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా ఆవేశంగా చెప్పారు. వారు అంత ఆవేశపడవలసిన అవసరం ఏమిటో నాకు అర్థం కాలేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: రాజశేఖరరెడ్డి గారిని చెప్పనీయండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మీరు మాట్లాడేటప్పుడు మేము మాట్లాడకూడదు. మేము మాట్లాడుతూ వుంటే మాత్రం మీరు మాట్లాడవచ్చు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: మాట్లాడవద్దని, గొడవ చేయవద్దని మా పార్టీ వారికి చెబుతున్నాను. మీరు మాట్లాడండి. నేను అప్పీలు చేస్తున్నాను. ఆవేశం కాదు, నాది ఆవేదన, బాధ . నేను 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కోసం ఢిల్లీలో కమిషన్ ఏర్పాటు చేయడమే కాకుండా ఒక్కొక్క మినిస్టర్ దగ్గరకు పంపించడం జరిగింది. వారి దగ్గరకు పదిసార్లో, పాతిక సార్లో తిరిగి, ఫోన్లు చేసి, వారి దగ్గరకు వెళ్లి రాష్ట్ర అవసరాల కోసం పనిచేయడం జరిగింది. దయచేసి పథకానికి గండి కొట్టే ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను. ఈ పథకం ప్రజల కోసం అని తెలియజేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారిని సజెషన్ యివ్వమనండి.మేము, వారు కూడా నిశ్శబ్దంగా వుండాలి.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: ముఖ్యమంత్రిగారి బాధ, ఆవేదన, ఆవేశం, అన్నీ అర్థం చేసుకున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

నేను మాట్లాడాలా, వద్దా? మీరు మాట్లాడమంటేనే మాట్లాడుతున్నాను. సభానాయకుడు బయటకు పొమ్మంటే పోతాను. బయటకు పొమ్మంటారా, వుండమంటారా?

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరపషన్స్ )

ఇది ఏమి డిసిప్లిన్? హౌస్ ఆర్డర్ లోకి తీసుకుని రండి. అప్పుడు మాట్లాడతాను.

చైర్మన్: దయచేసి నిశ్శబ్దంగా వుండండి. రాజశేఖరరెడ్డిగారూ, మాట్లాడండి .

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, దయచేసి మా ఆవేదనను కూడా అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రజలకు వున్న యిబ్బందులను దయచేసి పట్టించుకోమని కోరుతున్నాను. పాపం ఆయన చాలా కష్టపడ్డారు. ఢిల్లీకి పోయారు. ప్రధానమంత్రి దగ్గరకు పోయారు. ఆహార మంత్రి దగ్గరకు పోయారు. ఇంకొకరి దగ్గరకు పోయారు. ఆర్థికమంత్రి దగ్గరకు పోయారు. మాకు అభ్యంతరం లేదు. ఆయన వున్నది రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చడానికి. ఆయన ఛారిటీ చేయడం లేదు. నేనల్లా చెప్పేది ఏమిటంటే కేంద్రప్రభుత్వం దగ్గర కూడా ప్రస్తుతం బియ్యం మురిగిపోతున్నందున, వారు వదిలించుకుంటున్నారు, ఫైన్. ఆ వచ్చిన బియ్యాన్ని సక్రమంగా వినియోగించుకొని ఈ రాష్ట్ర ప్రజలకు కొన్ని ఎసెట్స్ క్రియేట్ చేస్తే, కొన్ని పనులు జరుగుతే, ఆ పనుల వల్ల ప్రజలకు మేలు జరుగుతే మంచిదే అంటున్నాను. మేము మాట్లాడగానే ‘ ఈ పనంటే మీకు యిష్టం లేదు. మేము పనికి ఆహార పథకం క్రింద 8 లక్షల టన్నుల బియ్యం తెస్తూ వుంటే, పనులు చేయిస్తూ వుంటే, రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తూ వుంటే మీకు బాధగా వుంది’ అని మీరు అంటున్నారు. కాదు స్వామీ, మహానుభావా, అది కానే కాదు. ఈ వచ్చే బియ్యం సక్రమంగా ఉపయోగపడితే మీరు ఎంతగా సంతోషపడతారో, అంతో, యింతో, కొంచెం ఎక్కువో, తక్కువో మేము కూడా సంతోషపడతాము. ప్రజలపై వుండే ప్రేమ కూడా, వారికంటే కాస్త ఎక్కువో , తక్కువో మాకు కూడా వుంటుంది. రాజకీయం చేయాలనే వుద్దేశం మాకు లేదు. ఆయన మాట్లాడితే చాలు ‘రాజకీయం’ అంటారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

ఎందుకు అనవసరంగా మాట్లాడతారు? బంజారా హిల్స్ రోడ్ నంబర్ రెండులో అదే ట్రైనింగ్ యిస్తున్నారా?

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

చైర్మన్: ప్లీజ్, నిశ్శబ్దంగా వుండండి. రాజశేఖరరెడ్డిగారూ, మాట్లాడండి.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: కర్నాటకను చూసి నేర్చుకోండి. మా విమర్శలు సద్విమర్శలుగా అర్థం చేసుకోండి ముఖ్యమంత్రిగారూ. వారు ఎసెట్స్ క్రియేట్ చేసుకుంటున్నారు. వారు లోకల్ బాడీస్‌ను పూర్తిగా యిన్‌వాల్వ్ చేస్తున్నారు. పూర్తిగా డిసెంట్రలైజ్ చేశారు. అక్కడి సర్పంచ్‌ని, యంపిటిసి సభ్యులను, యంపిపి సభ్యులను , జడ్‌పిటిసి సభ్యులను, ఎంఎల్‌ఏలను కూడా వర్క్స్ ఐడెంటిఫికేషన్‌లో యిన్‌వాల్వ్ చేస్తున్నారు. ఆ విధంగా యిక్కడ కూడా చేయండని కోరుతున్నాను. ఇక్కడ జరుగుతున్నది ఏమిటంటే జిల్లా యిన్‌ఛార్జ్ మంత్రి వర్క్స్ ఐడెంటిఫై చేస్తున్నారు. కర్నాటకలో ఎలెక్ట్ అయిన ప్రజాప్రతినిధులు వర్క్స్ ఐడెంటిఫై చేసి, ఫలానా వర్క్స్ చేయండంటే దాన్ని చేస్తున్నారు. మీరు దాన్ని పట్టించుకోవడం లేదు. ఇక్కడ నూటికి నూరు శాతం ఫుడ్ ఫర్ వర్క్ కొరకు బియ్యం యిస్తామని అంటున్నారు. అధ్యక్షా, ఇందులో కూడా ఎంత అన్యాయమైన పరిస్థితులు వున్నాయంటే, ఒక మట్టి రోడ్డుకు గ్రావెల్ వేయడం ఒక పని అట. మట్టి రోడ్డుకు గ్రావెల్ వేయడం అనే పని ఎంత సక్రమంగా జరుగుతుందనేది చరిత్ర చూడండి. పనికి ఆహార పథకం అనేది క్రొత్తగా రాలేదు. గడచిన 30, 40 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో జరుగుతూనే వున్నాయి. మట్టి రోడ్ల కార్యక్రమం సక్రమంగా జరగడం లేదనేది యిప్పటికి కూడా మనం తెలుసుకోలేకపోతే మనలను చరిత్ర క్షమించదు. దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను. కర్నాటకలో ఈ పథకం ద్వారా పర్మనెంట్ ఎసెట్స్ క్రియేట్ చేశారు. అక్కడ ఫుడ్ ఫర్ వర్క్ పథకానికి నూటికి నూరు శాతం బియ్యం యివ్వడం లేదు. కనీసం 50 శాతం డబ్బు యిస్తున్నారు. లేయింగ్ ఆఫ్ పైప్ లైన్ ఫుడ్ ఫర్ వర్క్ క్రింద శాంక్షన్ చేస్తారు. 70 నుండి 80 శాతం వరకు డబ్బు వెచ్చించి పైప్స్ కొనాలి. అది కూడా ఫుడ్ ఫర్ వర్క్ క్రింద శాంక్షన్ చేసి నూరు శాతం బియ్యం యిస్తే బియ్యం అమ్ముకున్నారంటే, కేసు పెట్టవలసింది పని వారి మీద కాదు, సాక్షాత్తు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిమీదే.

( అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

అవసరమైన మేరకు 50 శాతమో, 60 శాతమో, 70 శాతమో డబ్బు యివ్వకపోతే, క్యాష్ కాంపొనెంట్ యివ్వకపోతే పనులు జరగవు. లోకల్ లెవెల్‌లో ఐడెంటిఫికేషన్ ఆఫ్ వర్క్స్ జరగాలి. అంతే కాకుండా వర్క్ యింప్లిమెంటేషన్ కూడా వీరితో చేయించాలి. పెద్ద పెద్ద వర్క్స్‌కు సంబంధించి, రు . 50 వేలు దాటితే గైడ్‌లైన్స్ పెట్టండి. పెద్ద వర్క్స్ టెండర్స్ ద్వారా, కాంట్రాక్టర్స్ ద్వారా చేయించడంలో అర్థం వుంది. ఇప్పుడు జరుగుతున్నది ఆర్ అండ్ బి వర్క్స్ మరియు పిడబ్ల్యుడి వర్క్స్ , పిఆర్ వర్క్స్ .

మ.12.50

ఆ పనులకు సంబంధించి వాటర్ పైప్ లైన్ వేయాలంటే 70 శాతం వరకు క్యాష్ కాంపొనెంట్ యివ్వవలసి వుంటుంది. మరికొన్ని రకాల పనులకు 30 శాతం వరకు, 50 శాతం వరకు క్యాష్ కాంపొనెంట్ యివ్వవలసి వుంటుంది. బిటుమిన్ రోడ్డు వేయాలంటే బిటుమిన్ కొనడానికి ఎక్కువ క్యాష్ కాంపొనెంట్ యిచ్చి, కాంట్రాక్టర్‌తో చేయించండి. అప్పుడు సమస్య వుండదు. కాంట్రాక్టర్స్‌తో చేయించలేని చిన్న పనుల విషయంలో లోకల్‌గా ఎలక్టయిన గ్రామ సర్పంచులను, స్థానిక సంస్థల ప్రతినిధులను

యిన్‌వాల్వ్ చేయించండి. కర్నాటకలో ఆ రకంగా చేస్తున్నారు. అల్టిమేట్‌గా డిపార్ట్‌మెంట్ వర్క్స్ ఎగ్జిక్యూషన్ గురించి యిక్కడున్న అందరికీ తెలుసు. డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్ ఆఫ్ వర్క్ ఎక్కడయినా జరుగుతోందా? డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఎఇ, జెఇ, వర్క్స్ ఎగ్జిక్యూట్ చేసే పరిస్థితి వుందా? 50 రకాల పనులు చేయించి డబ్బు యిచ్చే కార్యక్రమం సక్రమంగా జరుగుతోందా? అది ఎక్కడా జరగదు. ఒక్క ఎఇ 300 రకాల పనులు చేయించడం యింపాజిబుల్. డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్ ఆఫ్ వర్క్స్ జరుగుతున్నాయని ఈ ప్రభుత్వం సభకు చెప్పడం అనేది " పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగడం వంటిది " తప్ప మరొకటి కాదు. ఐడెంటిఫికేషన్ ఆఫ్ వర్క్స్ విషయంలో స్థానిక సంస్థలను యిన్‌వాల్వ్ చేయండి. ఖచ్చితమైన పద్ధతుల్లో వర్క్స్ క్రియేట్ చేసి చేయించండి. మట్టి రోడ్డు మీద గ్రావెల్ వేసే కార్యక్రమం చేయకండి. మీరు ఐడెంటిఫై చేసిన 5 లక్షల పై చిలుకు వర్క్స్‌లో 3 లక్షల వర్క్స్ మొదలుపెట్టారట. రెండు లక్షల పైచిలుకు పనులు అందులో పూర్తయ్యాయట. ఇంతకుముందే రఘువీరారెడ్డిగారు చెప్పారు. అనంతపురం జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా 20 కోట్ల మొక్కలను పెంచడం కోసం పంపకం చేశారట. ఆ రకంగా మొక్కలు పంపిణీ చేస్తే అనంతపురం జిల్లా ఎలా వుందో చూడండి. ఎక్కడ చూసినా చెట్లే కనబడుతున్నాయా? ఆ జిల్లా చూస్తే అడవి చూసినట్లే వుంటోందా?

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఎవరికి చెబుతారు ఆయన? అధ్యక్షా నేను ఒకటే కోరుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

చైర్మన్: దయచేసి నిశ్శబ్దంగా వుండండి. రాజశేఖరరెడ్డిగారూ, త్వరగా ముగించండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: ఈపని సక్రమంగా జరపబడాలి. దీనికి సంబంధించిన అవకతవకలు అసెంబ్లీలో చర్చించబడాలి. ప్రభుత్వం సరిగా సమాధానాలు చెప్పాలి. మేము చేసే సద్విమర్శలను అర్థం చేసుకోవాలి. కరువుతో, వరదలతో పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతాలలోని రైతులకు, రైతు కూలీలకు అన్ని రకాల మేళ్లు జరిగేటట్లు చూడండి. ఇప్పుడు వచ్చిన 8 లక్షల టన్నుల బియ్యమే కాకుండా మరొక 8 లక్షల టన్నుల బియ్యమో, 16 లక్షల టన్నుల బియ్యమో తెచ్చి, డబ్బు కూడా ప్రొవైడ్ చేసి రాష్ట్ర ప్రజలకు పనులు కల్పించండి. స్థానిక సంస్థలను కూడా యిన్‌వాల్వ్ చేసి డోవ్‌టెయిల్‌గా చేయండి. స్టేట్ గవర్నమెంట్ 100 శాతం పనులు వుంటే 150 శాతం పనులు చేపట్టవచ్చు. ఎక్కువ పనులు చేపట్టి రాష్ట్రానికి ఎక్కువ ఎసెట్స్ క్రియేట్ చేయండి. ఇది కేవలం తెలుగుదేశం కార్యకర్తల కోసం చేపట్టిన భోజన పథకంగా కావద్దని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

చైర్మన్: ముఖ్యమంత్రిగారూ, మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: మాకు మాట్లాడడానికి టైమ్ యివ్వరా? వాట్ ఈజ్ దిస్?

చైర్మన్: ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత, క్లారిఫికేషన్ కొరకు అవకాశం యిస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను మాట్లాడుతూ వుండగా, మధ్యలో ముఖ్యమంత్రిగారు లేస్తే నన్ను కూర్చోమన్నారు. ఇప్పుడు మరలా కూర్చోమంటున్నారు. కనీసం రెండు నిముషాలన్నా చెప్పనీయండి.

CHAIRMAN: You have to seek only clarification. You cannot advise.

శ్రీ నోముల నర్సింహయ్య: వాస్తవాలు చెప్పకుండా గొంతు నొక్కే పద్ధతి యిది. దయచేసి అవకాశం యివ్వండి.

CHAIRMAN: I have given you permission. You have covered a number of points.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది బాగా లేదు.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, వారు మాట్లాడుతూ వుంటే నేను యింటర్‌వీన్ అయినాను. వారికి పర్మిషన్ యివ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను రెండు నిముషాల్లో ముగిస్తాను. అవకాశం యివ్వండి. మీ విధానాల వల్ల మేము డెకోరం మెయిన్‌టెయిన్ చేయలేని దయనీయమైన పరిస్థితి ఏర్పడుతోంది. అపోజిషన్ లీడర్‌కు అవకాశం యిచ్చారు. నేను రెండు నిముషాల్ల కంక్లూడ్ చేస్తాను. అవకాశం యివ్వండి.

( ఇంటరప్షన్స్ )

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, జరిగిన సీక్వెన్స్ కొంచెం గుర్తు తెచ్చుకోండి. నర్సింహయ్యగారు మాట్లాడుతున్నారు. మధ్యలో ముఖ్యమంత్రిగారు యిన్‌టర్‌వీన్ అయినారు. ఆయన మాట్లాడిన తరువాత నర్సింహయ్యగారు మాట్లాడవలసి వుండగా నేను యింటర్‌వీన్ అయినాను. నాకు తమరు అవకాశం యిచ్చారు. వారు కంప్లీట్ చేయాలా, వద్దా? లెట్ హిం కంప్లీట్. ఇదెక్కడి అన్యాయం? ఆయనను పూర్తి చేయనీయండి.

చైర్మన్: ముఖ్యమంత్రిగారు, మీరు యింటర్‌వీన్ అయినారు. నేను కూడా అదే చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ విధంగా మా గొంతు నొక్కలేరు.

చైర్మన్: నర్సింహయ్య గారు మాట్లాడుతూ వుండగా ముఖ్యమంత్రిగారు యింటర్‌వీన్ అయినారు. తరువాత రాజశేఖరరెడ్డిగారు యింటర్‌వీన్ అయినారు. Now the Chief Minister wants to say something. I am giving you a chance. If you are not satisfied, you seek clarification. I am not objecting to it.

శ్రీ నోముల నర్సింహయ్య: రెండు నిముషాలు యివ్వండి. నా దురదృష్టం ఏమిటోఅరుస్తే గాని మైక్ రాదు. నేను ఏదయినా తప్పుగా మాట్లాడితే వెనక్కి తీసుకోవడానికి సిద్ధంగా వున్నాను. నేను చెప్పినవి వాస్తవాలవుతే ముఖ్యమంత్రిగారు పరిశీలన చేయడానికి ఆలోచిస్తే బాగుంటుంది. నా వినతిని ఆలకించకపోతే నేను చేయగలిగింది ఏమీ లేదు. ఇంతకుముందు రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లుగా గత శాసనసభలో వర్క్స్ ఐడెంటిఫికేషన్‌కు సంబంధించి తీసుకున్న నిర్ణయాలను డీవియేట్

చేయడం జరిగింది. వర్క్స్ ఐడెంటిఫికేషన్ ఎవరు బడితే వారు చేయడం వల్ల పనులు యిష్టం వచ్చినట్లుగా జరుగుతున్నాయి. ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి, ప్రజల దృష్టికి ఈ అంశం తీసుకురాదలచుకున్నాను. ఈ వర్క్స్ వల్ల రాష్ట్రం బాగుపడలేదని ఎవరూ చెప్పలేదు. ఎప్పుడూ కాని పనులు, కార్యక్రమాలు కూడా అయినాయి. మేము ఒకటే కోరుతున్నాము. లాభంలో అందరము భాగస్వాములమే. సభానాయకుడుగా ముఖ్యమంత్రి కూడా భాగస్వామియే. వారు కష్టపడి తెచ్చారు. దానిలో వున్న లొసుగులను గురించి చెబితే మేము వద్దన్నట్లుగా ముఖ్యమంత్రిగారు భావిస్తే ఐ యాం ఎక్స్‌ట్రీమ్లీ సారీ . I am whole-heartedly co-operating with the House. ఒక్క విషయం ముఖ్యమంత్రికి చెప్పదలచుకున్నాను. మా జిల్లాకు సంబంధించి పంచాయతీరాజ్ గారి సమక్షంలో ఒక విషయం చెప్పాను. శాశ్వతమైన వర్క్స్‌ను చేపట్టాలి. ఎంతో కొంత ఆ సాయం కూడా కలిసి వచ్చింది. వంద మీటర్ల వెడల్పు వాగులు, 50 మీటర్ల వెడల్పు వాగులు వున్నాయి. సిమెంట్ డిజైన్ చేసి వేయడంవల్ల 20 నుండి 30 శాతం వరకు క్యాష్ కాంపొనెంట్ వస్తుంది.

ను.1.00

కొన్ని పనులకు క్యాష్ కాంపోనెంట్ వస్తే, మిగతా పనులన్నింటిని రైస్‌తో చేయడానికి వీలు ఉంది. మిగతా ఏరియాల్లో హోర్డింగ్ చేస్తే, నీరు నిలువ ఉంటుంది దాని వల్ల లాభం జరుగుతుంది. నేను నా నియోజకవరంలో మూడు ప్రతిపాదనలు చేశాను. నా ఆందోళన ఏమిటంటే, ఈ విషయంలో రాజకీయం చేయవద్దని. ఐ యామ్ టోటల్లీ అగెనెస్ట్ ఇట్. అయితే మనమంతా రాజకీయం చేసి ఇక్కడకు వచ్చిన వాళ్లమే. అయితే నా విధానాలేమిటో నేను చెప్పాను, మీ విధానాలేమిటో మీరు చెప్పారు. వాటన్నింటిని ప్రజలు చూస్తున్నారు. నేను ముఖ్యమంత్రిని కోరేదేమిటంటే, అయ్యా నేను ఇచ్చిన పేపర్ కటింగ్స్ చూడండి. పనుల ఐడెంటిఫికేషన్‌లో వచ్చిన లొసుగుల్ని , మంజూరులో జరిగిన అవకతవకల్ని గుర్తించండి. దీనికి మీరు అవును అన్నా, కాదన్నా, ప్రభుత్వం యొక్క రెస్పాన్సిబిలిటీ ఉంది. అందుకని మీరు తప్పు చేశారని చెప్పడం లేదు. మీరు రోజుకి 18 గంటలు కృషి చేస్తూనే ఉన్నారు. మీరు కృషీవలులు. కాని పనుల ఐడెంటిఫికేషన్స్‌ల్లో తప్పులు జరిగాయి. అది చెపుతుంటే మీరు ఇబ్బంది పడతారేమిటండీ? వేసిన తాళం వేసినట్లుగానే ఉంది కాని ఏదో జరిగింది అన్నట్లుగా ఉంది. దయచేసి ముఖ్యమంత్రిగారిని కోరేది రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పిన దానిని, ఇతర ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విషయాల్ని అర్థం చేసుకోండి. ఈ పథకాన్ని వచ్చే సంవత్సరం మారి నెలాఖరు వరకే కాకుండా, వచ్చే జూన్ వరకు పొడిగింపబడేటట్లు చర్యలు తీసుకోండి. ఎందుకంటే, మనకు సాధారణంగా జూన్ నెల వరకు వర్షాలు కురవవు. అది మీకు తెలుసు. కాబట్టి వచ్చే సంవత్సరం జూన్ వరకు ఈ పథకాన్ని ఎక్స్‌టెండ్ చేయవలసందిగా కేంద్రాన్ని కోరుతూ మనం ఒక రిజల్యూషన్ పాస్ చేసుకొందాం . మీరు ఈ పథకం క్రింద పనులు జరిగాయని అంటున్నారు. కాని అందులో డబుల్ చూపించారు. దయచేసి అర్థం చేసుకోవలసిందిగా సవినయంగా కోరుతున్నాను. ఐడింటిఫికేషన్ ఆఫ్ వర్క్స్‌లో తేడా వచ్చింది. ఆఖరుకు మీ కార్యకర్తలు కూడ మిమ్మల్ని మోసం చేయడానికి వీలుంది. మిమ్మల్నే కాదు, అధికారంలో ఎవరు ఉన్నా మోసం చేయడానికి వీలు ఉంది. దానిని మీరు అర్థం చేసుకోండి. నేనేమి వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని అనుకోవద్దు. ఇటీవలనే సుప్రీంకోర్టు కూడ చెప్పింది--పండిన పంటను దాచుకోవడానికి ఒక వైపున గోదాములు సరిపోవడం లేదంటున్న కేంద్ర ప్రభుత్వం, మరో వైపున కొన్ని లక్షల మంది ప్రజలు ఆకలి చావులకు గురి కావడం చాల విషాదకరమని వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టే డైరక్షన్ ఇచ్చింది....

(ఈ దశలో శ్రీ కె.సత్యనారాయణ, శ్రీ కె.హరిబాబు మరియు శ్రీ ఎం .ధర్మారావుల నుంచి అంతరాయం )

అది కోర్టు ఆర్డర్. అంత ఆందోళన పడవలసిన అవసరం లేదు తమ్ముడు సత్యనారాయణ. మీరు అధికారంలో ఉంది ఈ రెండు సంవత్సరాలే. అంతకు ముందు అందరూ ఉన్నారు. కాబట్టి కాస్త మీరు తగ్గండి. ఓపిక పట్టండి. ఈ సోదరులు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు? మిమ్మల్ని నిలిపింది ఇక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీయే. మీ ఛైర్‌కు ఉన్న నాలుగు కాళ్లల్లో ఒక కాలు తెలుగుదేశం పార్టీదే కాబట్టి వాళ్లకు ఈ విషయం చెపుతున్నాను మీరు ఎందుకు తొందర పడుతున్నారు సోదరా? నేను ఒకటే

చెప్పదలచుకున్నాను-- దీనిని కూడ రాజకీయం చేస్తే ఎట్లా? ఎవరు రాజకీయ చేస్తున్నారో, ఎవరు చేయడం లేదో ప్రజలు చూస్తూనే ఉన్నారు. ముఖ్యమంత్రిగారు అఖిలపక్ష సమావేశం నిర్వహించినపుడు కూడ ప్రతిపక్ష నాయకులు కొన్ని సూచనలు చేశారు. మా సూచనల్ని తు. చ . తప్పకుండా అమలు చేస్తామన్నారు. అయితే పనుల ఎగ్జిక్యూషన్‌లో 100 పర్సెంట్ ఎక్కువ వేసి చూపించి వర్క్స్ చేస్తున్నారు. కాబట్టి ఎం .పి.టి.సి., జెడ్.పి.టి.సి., సర్పంచులను అందర్నీ విశ్వాసంలోకి తీసుకోండి. అప్పుడు ఫ్రాడ్ జరగదు. మీరు దయచేసి ఆలోచించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఇంతకు మునుపే కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, మ్యాచింగ్ గ్రాంట్ గురించి చెప్పారు. కర్ణాటక రాష్ట్రం చాలా బాగా పనిచేస్తున్నది, కర్ణాటకను చూసి నేర్చుకోమని ప్రతిపక్ష నాయకులు కోరారు. చాల సంతోషం . ఎందుకంటే ఎక్కడ మంచి ఉన్నా దానిని చూసి నేర్చుకోవలసిన అవసరం ఉంది. తప్పకుండా నేర్చుకుంటాం . కాని ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను--- అక్కడ వారి గవర్నమెంటే ఉంది. వారికి తెలియదు పాపం . తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడటం వల్ల ఇటువంటి తప్పులు చేస్తూ ఉంటారు. నవంబర్ 21వ తేదీన కర్ణాటక రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి మీరు చాలా బాగా చేయగల్గుతున్నారు, మేము అయితే ఇంతవరకు లక్ష టన్నుల బియ్యం వరకే ఖర్చు పెట్టాం, మిగతాది ఇంతవరకు ఖర్చు పెట్టలేదని చెప్పి వెళ్లారు. ఇక్కడ జరుగుతున్న దానిని చూసి నేర్చుకొందామని కర్ణాటక రాష్ట్రం నుండి వస్తూ ఉంటే , ఈ రోజున వాళ్లను చూసి నేర్చుకోమని మాకు సలహా ఇస్తున్నారు. ఇంతకంటె దారుణం మరొకటి ఉండదు. మీరు చెప్పిన దాంట్లో ప్రాక్టికల్‌గా గాని, రియల్‌గా గాని వాస్తవాలు కాని కొంత వరకు ఉంటే మీరు చెప్పిన దానిని ఆచరించడానికి అవకాశం ఉంటుంది. అట్లా కాకుండా రాజకీయం చేయడానికే ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు మెచ్చుకోరు. నరసింహయ్యగారు చెప్పారు. 24 గంటలూ రాజకీయం చేయవచ్చు గాని, రాజకీయాలే చేసి ఇక్కడకు రావాలంటే ప్రజలు ఎప్పుడూ దానిని ఆదరించరు. ఎవరయితే ఈ రోజున అభివృద్ధి కార్యక్రమాలు చేసి, ప్రజల బాగోగులు చూసి పని చేస్తారో వారిని ప్రజలు గెలిపిస్తారు తప్ప రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల్ని ఎవరూ గెలిపించారు. ఇంతకు ముందే ప్రతిపక్ష నాయకులు చెప్పారు. నేను ఇదే సభలో ఇక్కడే ఉండి మీకు చెప్పాను -- మీరు రాజకీయం చేయవద్దు, రాబోయే రోజుల్లో మీరు ఇక్కడకు రారు అని. అదే జరిగింది. ఆ విషయం దివాకర్‌రెడ్డిగారికి కూడ బాగా తెలుసు. నేను దాని గురించి వివరంగా మాట్లాడదలచుకోలేదు. రాజకీయాల్లో కూడ కొన్నిటికి లిమిటేషన్ ఉంటుంది. రాష్ట్ర ప్రయోజనాలు వచ్చినపుడు, ప్రజల ప్రయోజనాలు వచ్చినపుడు, రాజకీయాలకు అతీతంగా ఎవరయితే అభివృద్ధికి పాటుపడతారో వారినే ప్రజలు అప్రిషియేట్ చేస్తారు తప్ప ఇంకొకటి కాదు అని మీకు తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ స్కీమ్ యొక్క ఆరిజన్‌ను కూడ మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. దానిని అర్థం చేసుకోకుండా ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు మెచ్చుకొంటారని అనుకోవడం కరెక్టు కాదు. ఇందులో కొన్ని గైడ్‌లైన్స్ కూడ ఉన్నాయి. ఆ గైడ్‌లైన్స్ అన్నింటిని చాల డిటేల్డ్‌గా మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో మీ ముందు పెట్టడం జరిగింది, వాటిని ఫాలో అవ్వండి అని చెప్పడం జరిగింది. ఎవరయినా అధికారులు ఒప్పుకోకపోతే, జి.ఓ.లు కూడ ఉన్నాయి కాబట్టి మీరు డిమాండ్ చేసి పనులు చేయించుకోమని ఆ రోజున అసెంబ్లీలో చెప్పడం జరిగింది. అదే మాదిరిగా అధ్యక్షా, ఈ రోజు చాల మంది మాట్లాడుతూ, మ్యాచింగ్ గ్రాంట్ లేకుండా ఎట్లా ఇస్తారు అని అడిగారు. నేను ఆ విషయం గురించి కూడ చెప్పాను. 671 కోట్ల రూ.లను లోకల్ బాడీస్ గాని, స్టేట్ గవర్నమెంట్ పనులు గాని, కేంద్ర పథకాలు గాని వీటన్నింటికి మ్యాచింగ్ గ్రాంట్ క్రింద మనం ఇచ్చాం . ఆ విధంగా ఆ డబ్బు అంతా మొబిలైజ్ చేస్తే 600 కోట్ల రూ.ల వరకు మనం చేయగల్గుతాం, 70 పర్సెంట్ మెటీరియల్ ఇస్తే మనం చేయగల్గుతాం కాబట్టి దాని గురించి మనం ఆలోచించాలి. ఈ రోజున కరవు కాలంలో పనికి ఆహార పథకం వచ్చింది. ఆ ఫండమెంటల్‌ను మనం మరచిపోతున్నాం . కరవులో వచ్చినపుడు 20 లక్షల హెక్టార్లల్లో మనం ఖరీఫ్ కాలంలో పంటలు వేసుకోలేదు. దాని వల్ల చాల మంది వ్యవసాయ కూలీలకు పనులు దొరకలేదు. ఎప్పుడయితే వ్యవసాయ కూలీలకు ఖరీఫ్ కాలంలో పనులు దొరుకుతాయే అప్పుడు వాళ్లు నాలుగు రూపాయలు సంపాదించుకొని, వేసవి కాలంలో కాలం గడిపి, మళ్లీ

ఖరీఫ్ వచ్చేసరికి వ్యవసాయ పనులకు పోతారు. ఎప్పుడూ కూడ రబీ కాలంలో ఉపాధి ఉండదు. కేంద్రాన్ని మనం రిక్వెస్టు చేశాం డబ్బులు ఇవ్వమని. అయితే వారు ఫుడ్ ఫర్ వర్క్ ఇచ్చారు. ఈ రోజున నరసింహయ్యగారు చెప్పారు. ఏదో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని. ఆ ఆదేశాల్ని కేవలం మన ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే ఇవ్వలేదు. దేశం మొత్తం వాటిని పాటించాలని చెప్పడం జరిగింది. మొట్టమొదటిసారిగా కేంద్రం మూడు లక్షల టన్నుల బియ్యాన్ని మన రాష్ట్రానికి ఇచ్చిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

మ.1.10

ఈ ఫుడ్ ఫర్ వర్క్ గురించి ఆలోచిస్తే రూరల్ మినిస్ట్రీ వారు ఫుడ్ మినిస్ట్రీకి డబ్బు పే చేయాలి. వాళ్ల బడ్జెట్‌లో పే చేసుకుని ఆ బియ్యం మనకిస్తున్నారు. ఆ ఫుడ్‌కి కూడా బిపిఎల్ రేటు పే చేశాక మనకు వచ్చింది.

రెండవది, మ్యాచింగ్ గ్రాంట్ అన్నారు. అంటే మీ ఉద్దేశం రూ.671 కోట్ల డబ్బు ఉంది కాబట్టి దానికి సరిపోయే 5 – 6 లక్షల టన్నుల బియ్యానికి పని చేయండి, దాని కంటే ఎక్కువ చేయవద్దని అంటున్నారు. నా ఉద్దేశం అది కాదు.

( డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

ఫుడ్ ఫర్ వర్క్ మీద కాంగ్రెస్ స్టాండ్ ఏమిటో, తెలుగుదేశం పార్టీ స్టాండ్ ఏమిటో, మీరు ఏ విధంగా చేస్తున్నారో I want to have a thorough debate on this. ఎంత డిబేట్ జరిగితే అంత మంచి జరుగుతుంది ప్రజలకు. ఈ పథకం కింద ఎవరు దొంగతనం చేస్తారో వాళ్లలో ఛేంజ్ వస్తుంది. మీ నిజస్వరూపం ప్రజలకు తెలుస్తుంది. మేము భయపడటం లేదు.

డా. జి. చిన్నారెడ్డి :– కాంగ్రెసు వాళ్లు అమ్ముకున్నట్టు చూపించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– చూపిస్తాను. కొన్ని వందలున్నాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే ఇప్పుడే పంపించారు. వాళ్ల అసెంబ్లీ సెగ్మెంటులో 50 : 50 శాతం సిసిరోడ్సు లో చాల వరకు రూ.50 లక్షలతో చేశామని , అదే మండలంలో కాంగ్రెసు ఎం.పి. పనికి ఆహార పథకంలో అవకతవకలు చేస్తే యాక్షను తీసుకుంటున్నారు. ఎంక్వయిరీ జరుగుతోంది. పటాన్‌చెరులో జరిగింది పంపించారు, రెడీగా వుంది. నేను రాజకీయ పార్టీల పేర్లు చెప్పలేదు. ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పాను. సర్పంచి తెలుగుదేశం పార్టీవాడైనా, కాంగ్రెసు పార్టీ వాడైనా, కమ్యూనిస్టు అయినా ఎవరు తప్పు చేసినప్పటికీ రుజువు అయితే డిస్‌క్వాలిఫై చేయమన్నాం. దానికంటే పెద్ద పనిష్మెంటు ఉండదు. ఏ పార్టీ అయినా సరే, తెలుగుదేశం అయినా డిస్‌క్వాలిఫై చేయకపోతే అడగమని చెబుతున్నాను. భరించే పరిస్థితి లేదు. అదే మాదిరిగా అధికారులు ఎవరైతే ఈ స్కీములో ఇన్‌వాల్వు అయి, అవకతవకలు చేశారో వారిని డిస్‌మిస్ చేయమన్నాం. ఆర్డర్సు కూడా స్పష్టంగా ఇచ్చాం. ఎంక్వయిరీ కండక్టు చేయమన్నాం. తప్పకుండా చర్యలు తీసుకుంటున్నాం. రైస్ మిల్లర్లు రీ సైకిల్ చేస్తే వారిని ప్రాసిక్యూట్ చేసి, పెర్మనెంటుగా లైసెన్సు క్యాన్సిల్ చేయమంటున్నాం. అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం.

మనుషుల్లో ఒక్కోసారి ఆశ పుట్టి కావాలని చేయవచ్చు. అటువంటివారిని వదిలిపెట్టే పరిస్థితి లేదు. ఈరోజు ఈ పథకం ఛత్తీస్‌ఘడ్‌లో వచ్చింది. రాజస్థాన్‌లో వచ్చింది. అక్కడ అవకతవకలు జరిగితే మరి వాళ్లు ఏం యాక్షను తీసుకుంటున్నారో తెలియదు గానీ, ఇక్కడ మాత్రం ఫర్మ్ యాక్షను తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాం.

మ్యాచింగ్ గ్రాంట్ గురించి మాట్లాడేరు. నేను ఈ విషయంలో మరీ మరీ రిక్వెస్టు చేస్తున్నాను. మన వద్ద మెటల్ రోడ్సు, సిమెంటు రోడ్సు, బిటి రోడ్సు – వీటిల్లో సమస్యలున్నాయి. మన వద్ద ఉండే డబ్బు ఎంత పెట్టినా 60–70 శాతం మెటీరియల్‌కు కావాలి. ఆ విధంగా పెట్టే కంటే 30 – 35 శాతం బియ్యం మ్యాచింగ్‌గా పెట్టుకునే అవకాశం ఉంటుంది. నర్సింహయ్య గారు చెప్పినట్లు ఆర్ అండ్ బిని, పంచాయతీరాజ్‌ను, ఇరిగేషను డిపార్టు మెంటు వాళ్లను ఇన్‌వాల్వు చేశాము. ఈ పథకం కింద 40 – 50 శాతం ఉపయోగించుకున్నట్లయితే 50 శాతం డిపార్టుమెంటులో మిగులుతుంది. ఆ డబ్బుతో అదనంగా పనులు చేసుకోమని అన్ని డిపార్టుమెంట్సుకూ ఆదేశాలు ఇచ్చాం. అవసరమైన అన్ని రోడ్లనూ తీసుకోమని చెప్పాం. టేకెన్ ఓవర్‌గా ఫుడ్ ఫర్ వర్క్ కింద తీసుకుని చేయమన్నాం. ఇరిగేషన్ కాలవలన్నీ ఫుడ్ ఫర్ వర్క్ కింద తీసుకుని పని చేసి ఆ డబ్బులో మిగిలినవి లైనింగ్ చేసుకుని, చిన్న చిన్న స్ట్రక్చర్సు కట్టుకోమన్నాం. ఈరోజు వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు ఫుడ్ ఫర్ వర్కు కింద చేసి, ఆ డబ్బుతో అదనంగా స్ట్రక్చర్సు కట్టుకోమని స్పష్టమైన ఆదేశా లిచ్చాము. హౌసింగ్‌లో ఒక ఇంటికి సుమారు రెండు బస్తాల బియ్యం ఇచ్చి, దానికి వచ్చే డబ్బుని కామన్ పూల్‌గా తీసుకుని, అదే కాలనీలో ఫుడ్ ఫర్ వర్కుగా 50 శాతం రోడ్సు వేసుకోమన్నాం. డ్రెయిన్స్ వేసుకోమన్నాం. ఈరోజు ప్రభుత్వం యొక్క ఆలోచన మాగ్జిమం ఈ పనులలో ఎంత వరకూ ఉపయోగించుకుని శాశ్వతమైన ఆస్తులను క్రియేట్ చేసుకోగలుగుతామని, ఎంత ఉపాధి కల్పించ గలుగుతామని. అయితే ఎన్నోసార్లు కరువు వస్తే చరిత్రలో చూస్తే చెరువులు కట్టారు, రోడ్సు వేశారు, ఇంకా అనేక కార్యక్రమాలు చేశారు. నేను అడుగుతున్నాను ఈ సభలో అందరినీ. అవసరమైతే మీరందరూ రూ.50 లక్షలతో పెద్ద వర్క్సు తీసుకుని దానిలో ఫుడ్ ఫర్ వర్కు కింద మ్యాచింగ్ పెట్టి ఏ విధంగా చేయగలుగుతారో ఆ విధంగా చేయండి. ఆదర్శంగా చేసి, శాశ్వతమైన ఆస్తులను క్రియేట్ చేస్తూ ముందుకు రావాలని ఈ సభలో మీ అందరినీ కోరుకుంటున్నాను. ఇదే సమయంలో మ్యాచింగ్‌లో మాత్రం మళ్లీ మళ్లీ చెబుతున్నాను. ఈరోజు చూస్తే, 5 కేజీలు రూ.30. 8 కేజీలు, రూ.10. 10 కేజీలు. ఎక్కడా కంపల్సరీ లేదు. లేబరును ఫోర్సు చేయడం లేదు. ఎక్కడ డబ్బు ఉందో, లేబరు ఎక్కడ కావాలనుకుంటారో అక్కడ ఈ కాంబినేషనుతో చేయమన్నాం. డబ్బు లేని చోట పని నిలిచిపోకుండా అక్కడ 10 కేజీల బియ్యంతో 100 శాతం వర్కుతో ముందుకు రమ్మని చెబుతున్నాం. నరసింహయ్య గారు ఒక మాటన్నారు. పనులు చాలా జరిగాయి అని ఒప్పుకుంటూ, ఎప్పుడూ జరగని పనులు జరిగాయని అన్నారు. అంటూనే కొద్దిగా రాజకీయం ఉందంటున్నారు. మనస్సాక్షిగా చెబితే తప్పు చెప్పే పరిస్థితి లేదు. రాజకీయం చేయాలని మాట్లాడుతున్నాడు.

లోకల్ బాడీస్‌ని పూర్తిగా ఇన్‌వాల్వు చేశాము. కాంగ్రెసు, తెలుగు దేశం అని ఎక్కడా డిఫరెన్సు పెట్టుకోవడం లేదు. ఈరోజు కొన్ని సజెషన్సు చేశారు. అర్జెంటు వర్క్సు అని ఐడెంటిఫై చేశారని. నేను ఇంతకు ముందే చెప్పాను. ఈరోజు పనులన్నీ శాంక్షను చేసి పంచాయతీరాజ్‌కు ఇచ్చాము, మండలాలకు ఇచ్చాము, జడ్‌పి లకు ఇచ్చాము. ఆర్ అండ్ బి లకు ఇచ్చాము, ఇరిగేషనుకు ఇచ్చాము. అంతేకాకుండా స్థానిక సంస్థలను వాళ్లనే చేసుకోమన్నాం 100 శాతం పని వారు చేసుకునే అధికారం వారికిచ్చాం. ఇంకా సెల్ఫ్ సర్వీస్ గ్రూప్సుకు ఇచ్చాం. వాటర్‌షెడ్స్‌కి, వనసంరక్షణ సమితులకి, సాగునీటి సంఘాలకి, డ్వాక్రాకు ఇచ్చాం. ఏ ఊరులో పని చేసుకోడానికి ఆ ఊరికి బాగా చేసుకోవడానికి ఇచ్చాం. అంతేకాని ఇండివిడ్యువల్సుకి ఎవరికీ నామినేషను ఇవ్వలేదు. ఆర్గనైజేషన్సుకే తప్ప మరెవ్వరికీ ఇవ్వలేదు. డిపార్టుమెంట్సుకి, ఆర్గనైజేషన్సుకి ఇచ్చాం. స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాం.

ఈరోజు బోర్డ్సు గురించి చెప్పారు. ఇంటర్నెట్‌లో ఇచ్చాం. స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రతి ఒక్క వర్కు వద్ద బోర్డు పెట్టమన్నాం. డీటెయిల్సు పెట్టమన్నాం. దేనికింద ఎంత సాంక్షను చేశారో, ఎంత డబ్బు ఇచ్చారో, ఎంత బియ్యం ఇచ్చారో, ఎంత మ్యాండేస్ క్రియేట్ చేశారో, ప్రతి ఒక వర్కు దగ్గరా పెట్టమన్నాం. ఎక్కడైనా పెట్టకపోతే ఇన్‌సిస్ట్ చేయండి. తప్పకుండా పెట్టించాల్సిన అవసరం ఉంది. రేపు జన్మభూమిలో ఆ ఊరిలో ఎన్ని పనులు అయ్యాయో ఊరి సెంటరులో ఒక బోర్డులో రాయమన్నాం.

ఈరోజు చెక్ డ్యామ్స్ గురించి చెప్పారు. ఇలాంటి ఆలోచనలు రావాలి. మనస్పూర్తిగా దీనిని అభినందిస్తున్నాను. చిన్న చిన్న వాగులు, పెద్ద వాగులు ఉన్నాయి. కొద్ది కొద్దిగా రాళ్లతో కట్టడాలు కటుకోమన్నాం. కొద్దిగా సిమెంటు మిక్సు చేసి, రాక్ఫిల్ డ్యామ్సు వంటివి కట్టుకోగలిగితే నీళ్లు నిలుస్తాయి. ఊట పెరుగుతుంది. ఇది మంచి ఆలోచన. ఇది కూడా చేయమని వారిని అడుగుతున్నాను.

ఈరోజు కొంతమంది మాట్లాడుతూ, జూన్ వరకూ తెప్పించండి, మాకు అభ్యంతరం లేదు, మేము మాత్రం రాజకీయం చేస్తామని అంటున్నారు.

(డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

నరసింహయ్య గారు చెప్పినట్లు ఎవరు తప్పు చేసినా కరెక్టు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. నేను ఒకటే అడుగుతున్నాను. మీరు రిటెన్గా ఇవ్వండి. వెరిఫై చేసి, యాక్షను తీసుకోకపోతే అడగండి. ఏ పార్టీ అయినా సరే, తెలుగుదేశం పార్టీ చేసిందని మీరనుకున్నా, మీవద్ద ఉన్న ఇన్ఫర్మేషను ఇవ్వండి. ప్రతి దాని మీద చర్య ఉంటుంది. ఎందుకంటే, పనికి ఆహార పథకం ఒక మంచి పథకం. పేదవాళ్లకు సహాయం చేయడానికి తీసుకువచ్చాము.

మ . 1. 20

ఇంత పెద్దఎత్తున పనులు చేపట్టినపుడు ఒకటి రెండు తప్పులు జరుగుతాయి . కాంగ్రెస్ వాళ్లు చేస్తారు, కమ్యూనిస్ట్ వాళ్లు చేయవచ్చు, బిజెపి, టిడిపి చేయవచ్చు . దానిపై యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది . తప్పకుండా తీసుకుంటాము . నేను ఒకటే కోరుతున్నాను . గైడ్లైన్స్ పంపాము . ఇందులో కన్జంప్షన్ రేటు గురించి చాలా మంది సూచనలు ఇచ్చారు . సిమెంటు మాన్యూఫ్యాక్చరర్లను పిలిపించాము . వారితో చర్చించాము . రు 96 అవుతుంది. రు 100 లకు ఇవ్వగలుగుతాము, ఎక్స్ట్రాక్ట్ బిల్ ఇస్తామని అన్నారు, సేల్స్ ట్యాక్స్గా, మనకు ఉండే మైనింగ్ సెస్ గాని తీసివేయాలని అంటున్నారు మొత్తం రు 118 లకు ఎక్స్ట్రాక్ట్ బిల్ ఇస్తాము . నో లాస్ నో ప్రాఫిట్ అంటున్నారు . అవసరం అయితే సిమెంట్ తీసుకుని 35 శాతం పనికి ఆహారం కన్జంప్షన్ వస్తుంది . 65 శాతం డబ్బులు పెట్టుకోవాలి . దీనికి ఈ బడ్జెట్లోనే ఎక్కువ పెట్టుకుని మార్చిలో కూడా కొంత ఎక్కువ పెట్టుకుంటే , ఆ విధంగా మ్యాగ్జిమం సిమెంట్ పనులు, చెక్డ్యాంలు చాలావరకు చేయాలని ముందుకు పోతున్నాము . చాలా రకాల పనులు చేసుకోవచ్చు . ఆ విధంగా చేసుకుని దీనిని సద్వినియోగం చేయాలని . దుర్వినియోగం కాకుండా చూడాలని, ఈ హౌస్లో ఉండే శాసనసభ్యులం కలిసి ముందుకు పోవాలని మిమ్మలను కోరుకుంటూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను .

CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 26th Annual Report of Sponge Iron India Limited for the year 2000-2001, in compliance with Section 619-A of the Companies Act, 1956.

2. A copy of the 15th Annual Report of Andhra Pradesh Electronics Development Corporation Limited for the year 1995-96, in compliance with Section 19 (4) of the Companies Act, 1956 along with reasons for delay.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on the 19th December, 2001.

## ప్రభుత్వ బిల్లు

## 2001, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు

SRI P. ASHOKGAJAPATHI RAJU ( Deputising the Chief Minister), Mr. Chairman, Sir, with your kind permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Second Amendment) Bill, 2001"

CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Second Amendment) Bill, 2001"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

## లఘు చర్చ

## వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురించి

CHAIRMAN: Now Short discussion on 'Minimum support price for agricultural produce'.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ముఖ్యమంత్రిగారు చర్చ జరగాలని అంటున్నారు . డిబేట్ కావాలని అన్నారు . డిబేట్ అంటే ఆయనగారు మాట్లాడితే పూర్తవుతుందా ? చర్చ అంటే రెండువైపులా జరగాలి . కర్ణాటకకు సంబంధించి చీఫ్ సెక్రటరీగారు వచ్చారు, ఆయనకు తెలియనివి ఇక్కడ నేర్చుకుంటే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు గానీ కర్ణాటక చీఫ్ సెక్రటరీగారు ఇక్కడకు వచ్చింది లారీలు లారీలు బియ్యం ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్నాయి , ఎందుకు వస్తున్నాయి అని తెలుసుకోడానికి వచ్చారు తప్ప ఇంకొకదానికి కాదు .

ఆయనగారు అంటారు ప్రజలు మమ్ములను పూర్తిగా చూస్తున్నారు . మాకు వోట్లు వేసి వేసి పెడతారు . గుద్దీ గుద్దీ గుద్దీ వోటు వేస్తున్నారు అంటున్నారు . మొన్న జరిగిన జడ్ పి ఎన్నికల్లో మాకు ఎన్ని జడ్పిలు వచ్చాయి, టిఆర్ఎస్ కు ఎన్ని వచ్చాయి ?

CHAIRMAN: I will not allow anything further on this issue.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అపోజిషన్ పార్టీ అన్నప్పుడు మైక్ కట్ చేయాలని ఉందా ? మూడు నాలుగు నిముషాలు మాట్లాడిన తరువాత కట్ చేస్తారా ? ఇది పద్ధతి కాదు . రాజశేఖర రెడ్డి అపోజిషన్ లీడర్ అవునా కాదా అన్నది సమస్య కాదు . అపోజిషన్ లీడర్ మాట్లాడేప్పుడు మైక్ కట్ చేసే పద్ధతి నాకు తెలిసి పార్లమెంటులో గానీ, ఏ రాష్ట్ర శాసనసభలో గానీ లేదు . కొన్ని పద్ధతులు మనం కూడా నేర్చుకోవాలి . ఈ పద్ధతి పార్లమెంటులో ఉందా, మరే స్టేట్‌లో నైనా ఉందా ? మీరు చెప్పండి . ఇదేమి పద్ధతండీ ? కొన్ని పద్ధతులు ఉంటాయి . డిబేట్ అంటే ఒకరే మాట్లాడిన తరువాత పూర్తి కాదు . మేము కూడా మాట్లాడాలి . మేము స్పెసిఫిక్‌గా అడిగే క్లారిఫికేషన్ ఏమిటంటే, మీరు ఏ విధంగా నయినా డిస్ట్రిబ్యూట్ చేయండి మాకు అభ్యంతరం లేదు . పంచాయతీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి పనులు , పనికి ఆహారం పథకం క్రింద పనులు ఏ విధంగా ఎలాట్ చేస్తారు ? టెండర్ల ద్వారా ఇస్తారా ? ఎక్కడయితే డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్‌తో పనులు ఇస్తున్నారో అది సక్రమంగా జరగడంలేదు . ముఖ్యమంత్రిగారు అన్నారు మేము ఇవ్వనివ్వడంలేదని, డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూషన్‌తో కేవలం కొన్ని ఆర్గనైజేషన్స్‌కు ఇస్తున్నామో అవి తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేషన్లు . మీరు ఒక పద్ధతి పెట్టండి . గ్రామ పంచాయతి సర్పంచులకు ఇస్తామని రూల్ పెట్టండి . మాకు అభ్యంతరం లేదు . కాంగ్రెస్‌గానీ, టిడిపి గానీ, బిజెపి గానీ ఇవ్వండి సమస్య లేదు . పనులు ఎక్కడయితే సక్రమంగా జరుగుతాయో అపోజిషన్ పార్టీవారు చేసేచోట పనులు బాగా జరుగుతున్నాయి . రూలింగ్‌పార్టీ చేసేచోట దోపిడీ జరుగుతోంది, పనులు సక్రమంగా జరగడంలేదు . అది ఆపడానికి తగువిధమైన చర్యలు తీసుకోవాలని చెబుతున్నాము . వేరే ఉద్దేశ్యం కాదు . సో కాల్డ్ డిపార్ట్‌మెంటల్ ఎగ్జిక్యూషన్ సక్రమంగా జరగడంలేదు . ముఖ్యమంత్రిగారు ఆర్గనైజేషన్స్‌కు ఇస్తామని అంటున్నారు . అది కాకుండా ప్రతిచోట పార్టీతో ప్రమేయం లేకుండా గెలిచిన గ్రామ సర్పంచులకు ఇవ్వండి . ఇంతకంటే అడగడంలేదు .

శ్రీ కె హరిబాబు : అధ్యక్షా, రాష్ట్రంలో కరువు పరిస్థితి తీవ్రంగా ఉన్న సమయంలో పేదప్రజలను ఆదుకోవాలని , పని కల్పించాలనే ఆలోచనతో రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని సహాయం చేయమని కోరినమీదట మొదటి విడతగా ఒక మూడు లక్షల టన్నుల బియ్యాన్ని మంజూరు చేస్తే, గత శాసనసభ సమావేశాలలో మరొక మూడు లక్షల టన్నులు కావాలని దీనిని మరల పొడిగించాలని ఏకగ్రీవ తీర్మానం చేస్తూ, కేంద్రప్రభుత్వాన్ని అభినందించిన వాస్తవాన్ని మీ దృష్టికి తెస్తున్నాను . మ.1.30

కేంద్ర ప్రభుత్వం 6.00 లక్షల టన్నుల బియ్యాన్ని ఇంతకు ముందు ఇచ్చి, మరల 2.50 లక్షల టన్నులను ఇప్పుడు అదనంగా ఇస్తుంటే, ఈ చర్చ సందర్భంగా కొందరు సభ్యులు చేసిన వ్యాఖ్యలు ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపిస్తాయని నేను

మనవి చేస్తున్నాను. ఇదేదో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి ఇచ్చారు, లేకపోతే కేంద్ర ప్రభుత్వం దగ్గర ధాన్యం మురిగిపోతున్నాయి కాబట్టి ఇచ్చారు, లేకపోతే వారు దాచుకోడానికి గొడౌన్స్ లేవు కాబట్టి ఇచ్చారు అని కొందరు గౌరవ సభ్యులు చేసిన వ్యాఖ్యలు సరియైనవి కావని, అటువంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని నేను మనవి చేస్తున్నాను.

ఈ రోజున కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయాన్ని హర్షించకపోగా మురిగిపోయినవి, గొడౌన్లలో మిగిలిపోయినవి అని చేసిన వ్యాఖ్యలు రాజకీయం కోసం చేసినవి కాకపోతే ఎందుకు చేసారో వారు స్పష్టం చేయాలని మనవి చేస్తున్నాను. ఈ రోజు 5 లక్షల పనులు జరిగితే అందులో అవకతవకలు జరిగితే, జరిగిన అవకతవకలపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అట్లాగే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఇందులో భాగస్వామ్యం కల్పించాలనే విషయంలో కూడా భేదాభిప్రాయం లేదు. కాని నేను మీ అందరికీ మనవి చేసేది, ఈ రోజున 8.50 లక్షల టన్నుల బియ్యాన్ని ఈ రాష్ట్ర ప్రజలను ఆదుకోడానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తే, కాంగ్రెస్ పార్టీ వారు వేరే విధంగా వ్యాఖ్యానం చేయడాన్ని నేను నిరసిస్తున్నాను. నేను ఇంకొక విషయం అడుగుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మీరే అన్నారు, మురిగిపోయాయి కాబట్టి ఇస్తున్నారు, ప్రజలపై ఆప్యాయత లేదు, ప్రజల కోసం ఇవ్వడం లేదు, మురిగిపోయాయి కాబట్టి ఇస్తున్నారని అన్నారు. ఇంకొక సభ్యులేమో గొడౌన్స్‌లో దాచుకోడానికి చేతకాక కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తోందని మాట్లాడుతున్నారు. ఇదేనా మనం మాట్లాడవలసింది, ఈ విధంగానేనా మనం మాట్లాడవలసింది? కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ రాష్ట్ర శాసన సభలో ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, ఈ రోజున బియ్యం మురిగిపోయాయి, గొడౌన్స్ లేక ఇస్తున్నారు అనే వ్యాఖ్యలను, అధ్యక్షా, మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, కావాలంటే మీరు రికార్డులను పరిశీలించండి. మురిగిపోయాయి కాబట్టి ఇచ్చారని అన్నారు, లేకపోతే గొడౌన్స్‌లో దాచుకోవడానికి చోటు లేక ఇచ్చారని వారు చేసిన వ్యాఖ్యలను మీరు రికార్డ్స్ చూడండి. బాధ్యత కలిగిన సభ్యులు ప్రభుత్వం చేసే సహాయాన్ని గురించి ఈ రకంగా మాట్లాడడం ఏ విధంగా కూడా సమంజసం కాదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ రోజు నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. తప్పులు జరిగి వుండవచ్చు. జరిగిన తప్పులపై విచారణ చేయమని అడగవలసిన అవసరం కూడా వుంది. తప్పు చేస్తే చర్య తీసుకోవలసిన అవసరం కూడా వుంది. ఈ రోజున ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన భారీ సహాయాన్ని గత 50 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కూడా అధికారంలో వుండి ఎన్నడైనా అందించిందా అని నేను అడుగుతున్నాను. మంచి పనులు జరుగుతున్నపుడు ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. మంచిని మంచిగాను, చెడును చెడుగాను మాట్లాడుకుందాము. ఈ రాష్ట్రాభివృద్ధి కోసం ఏక కంఠంతో మాట్లాడుకుందాము. మనకి ఇంకా కావాలంటే, కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయం తీసుకుందాము కాని వక్ర పద్ధతులలో వ్యాఖ్యానాలు చేయడం ఈ రాష్ట్రానికి మంచిది కాదు, ప్రజాస్వామ్యానికి మంచిది కాదు, రాష్ట్రాభివృద్ధికీ మంచిది కాదని మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

**శ్రీ సి.ముత్యం రెడ్డి (దొమ్మట):** అధ్యక్షా, ' పనికి ఆహారం పథకం ' అనే కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం. గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ కొన్ని పిట్ట కథలు చెప్పి దానిని వక్రీకరించగా, పెద్దలు రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ ' పనికి ఆహారం పథకం ' కార్యక్రమంలో కన్‌స్ట్రక్షన్ వర్క్స్ వంటి మంచి పనులు చేయలేదని, ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు

మాత్రమే ఉపయోగపడుతున్న కార్యక్రమమని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈ ' పనికి ఆహారం పథకం 'లో ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లయితే, వారు ఏ పార్టీవారైనా సరే, చర్యలుతీసుకుంటామని అన్నారు.

ఈ సందర్భంగా నేను ఒక విషయం అడగదలచుకున్నాను. మా మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా వున్నారు. కాంగ్రెస్‌కు 21 జడ్.పి.టి.సి.లు, టి.ఆర్.ఎస్.కు 10 జడ్.పి.టి.సి.లు, తెలుగుదేశం పార్టీకి 10 జడ్.పి.టి.సి.లు వున్నారు. ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ క్రింద రు.3.00 లక్షల రూపాయలు, జనరల్ ఫండ్స్ క్రింద రు.2.00 లక్షలతో స్కూల్ బిల్డింగులకు మెయిన్టెనెన్స్ చేపట్టకుండా నిధులను దుర్వినియోగం చేసారు. జడ్.పి.టి.సి.లు, ఎం.పి.టి.సి.లు మొత్తం బియ్యాన్ని అమ్ముకున్నారు. స్థానిక సంస్థలకు అధికారాలు కావాలని కోరుతున్న ఈ సందర్భంలో మా జిల్లాలో అధికారంలో వున్న వారు ఏ విధంగా అధికార దుర్వినియోగాన్ని చేస్తున్నారో చూడవలసిందిగా కోరుతున్నాను. అందుచేత ఈ విషయాలపై తప్పనిసరిగా ఎంక్వైరీ చేయించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను.

**డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి :** అధ్యక్షా, గౌరవ సభ్యులు ముత్యం రెడ్డిగారు నా పేరు తీసుకున్నారు. మా ఉద్దేశ్యం, ఈ పని సక్రమంగా జరగాలి. ఏదో ఒక విధంగా బియ్యం వస్తున్నాయి, ఆ వచ్చిన బియ్యం సక్రమంగా వాడబడాలి, దాని వల్ల కొన్ని పర్మనెంట్ అసెట్స్ క్రియేట్ కావాలి, తద్వారా ప్రజలకు మేలు చేకూరాలి. ఇదే మా ప్రధానోద్దేశ్యం తప్ప మరొకటి కానే కాదు. ఒక చోట ఒక ఇర్రెగ్యులారిటీ జరిగింది, దానిపై విచారణ జరిపించమని ముత్యం రెడ్డిగారు కోరుతున్నారు. నూటికి నూరుపాళ్లు ఎంక్వైరీ చేయించాలి. కాంగ్రెస్ పార్టీ అయినా, తెలుగుదేశం పార్టీ అయినా, లేక మరొక పార్టీ అయినా, తప్పు చేసినపుడు, తప్పనిసరిగా చర్య తీసుకోవాలి, ఎంత పెద్ద శిక్ష వుంటే అంత పెద్ద శిక్ష వేద్దాము. అందులో ఇబ్బంది లేదు.

రాష్ట్రం మొత్తం మీద ఇప్పుడు అమలు జరుగుతున్న ' పనికి ఆహారం పథకం ' కార్యక్రమానికి సంబంధించి, మొన్న జరిగిన జన్మభూమి కార్యక్రమాలకు సంబంధించి ఎక్కడెక్కడైతే ఇర్రెగ్యులారిటీస్ జరిగాయో, లోతుగా స్టడీ చేయడానికి దయచేసి ఒక హౌజ్ కమిటీని వేయడానికి ఒప్పుకోమనండి. లెట్ ది హౌజ్ కమిటీ బి అపాయింటెడ్. మీ సభ్యులే అంటున్నారు అవకతవకలు పెద్ద ఎత్తున జరిగాయని. ఈ హౌజ్ కమిటీలో కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులే ఎక్కువ మంది వుంటారు. ' పనికి ఆహారం పథకం ' కార్యక్రమాన్ని కేవలం పంచాయతీలలోనే కాకుండా మునిసిపాలిటీలలో కూడా అమలు చేయమనే రిక్వెస్ట్ కూడా వుంది. వ్యవసాయం పైన ఆధారపడిన వారు 30% మంది మునిసిపాలిటీలలో కూడా వున్నారు.

' పనికి ఆహారం పథకం ' కార్యక్రమం ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ అన్నారు, ఇంతకు ముందు ఎప్పుడైనా జరిగాయా ఇటువంటి ' పనికి ఆహారం పథకం ' కార్యక్రమాలు అని. 1978లో నేను కొత్తగా శాసన సభ్యునిగా వచ్చినపుడు, అప్పుడే గవర్నమెంట్ ఫ్రీగా .............

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ లేదు.

మ.1.40

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: 1978లో కాంగ్రెస్ లేదని వారన్నారు. అసలు వారు అప్పుడు శాసనసభ్యులు కాదు. నేను మొట్టమొదట శాసనసభ్యుడిగా అప్పుడు అయినాను. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః  సెంట్రల్ నుండి అంటే మా ప్రభుత్వం ఇచ్చిందని చెబుతున్నాను....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః  మన ఆర్థిక శాఖామాత్యులు యనమల రామకృష్ణుడు నియోజకవర్గంలోని కోటనందురు మండలంలో స్వయంగా తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు 200 బస్తాల బియ్యం దోపిడి చేయడాన్ని యంఆర్‌వో పట్టుకున్నారా లేదా దయచేసి చెప్పమనండి.  ముఖ్యమంత్రిగారు అక్రమాల మీద విచారణ జరిపిస్తామని చెప్పారు.  బాగుంది.  వారి సొంత నియోజకవర్గం కుప్పంలో పనికి ఆహార పథకం బియ్యం కర్ణాటకకు అక్రమంగా రవాణా అయింది.  ఒకటిన్నర నెలల క్రితం ఫిర్యాదు అందితే ఇంతవరకూ ఎవరూ పట్టించుకోలేదు.  అందుకేనండీ కర్ణాటకకు సంబంధించిన చీఫ్ సెక్రటరి  వచ్చారు.  లారీ లారీల బియ్యం కర్ణాటకకు వస్తోంది అది ఏమని వారు కనుక్కోడానికి వచ్చారు. ముత్యంరెడ్డిగారు చెప్పినట్లు చాలా రకాల ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయి.  మెదక్ జిల్లాలో  జరిగాయి.  మిగిలిన 22 జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉంది.  దయచేసి హౌజ్ కమిటిని వేయమనండి.  ఈ పనికి ఆహార పథకం ఇంకా ఆరు మాసాలు కాదు.  వీలుంటే ఆరు సంవత్సరాలు కొనసాగాలి.  డబ్బు ఉంటే ఇంకా 30 శాతమో, 40 శాతమో అడిషనల్ పనులు జరిపించడానికి అవకాశం ఉండాలి.  డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వర్క్స్ ఇప్పుడు ఏ విధంగా జరుగుతున్నాయో అవే ఇంకా కొంచెం ఎక్స్‌ట్రా జరిగితే చాలా బాగా ఉంటుంది. కాని నామినేషన్లకు ఇచ్చే వర్క్స్ గురించి ముఖ్యమంత్రి చెబుతున్నారు.  ఇండివిడ్యుల్స్‌కి ఇవ్వడం లేదు.  ఆర్గనైజేషన్స్‌కి ఇస్తున్నామనిఅన్నారు.  ఆర్గనైజేషన్ అంటే తెలుగుదేశం ఆర్గనైజేషన్ కాదు.  చిన్న పనులయితే  ప్రతి చోటా ఎలక్టడ్ పంచాయితీబోర్డ్ సర్పంచ్‌కి ఇవ్వమనండి , పెద్ద పనులయితే టెండర్ ప్రకారంగా ఇవ్వమనండి, ఏ అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః  మా దగ్గర ఏవయితే వర్క్స్ సాంక్షన్ అయ్యాయో, ఆ సాంక్షన్ అయిన వర్క్స్ అక్కడ ఉండే ఎలక్టడ్ సర్పంచ్ ఎవరు ఉన్నారో వారు రెక్టిఫై చేసిన తరువాత రెజల్యూషన్ ఇచ్చిన తరువాత ఆ పనులు తీసుకుంటున్నారు. ..

( అంతరాయం )

కాంగ్రెస్ వారికి తెలియకపోతే రమ్మనమనండి, నేను చూపిస్తాను.  తెలుసుకోమనండి, నేను చూపిస్తాను.  డైరెక్టగా నా దగ్గరకు రమ్మనమనండి, నేను చూపిస్తాను.

( అంతరాయం )

అది వారి ఆర్గ్యుమెంట్ కావచ్చు.  నా విషయం నేను చెబుతున్నాను.  వారికి నమ్మకం లేకపోతే రమ్మనమనండి.  కాంగ్రెస్ సర్పంచ్ రెజల్యూషన్ ఇచ్చిన తరువాత వర్క్స్ టేకప్ చేయడం జరిగింది...

( అంతరాయం )

వారున్న దగ్గర అలా జరిగి ఉండవచ్చు.  నేను నా నియోజకవర్గం గురించి చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీసర్పంచుల గురించి చెబుతున్నాను.

( అంతరాయం )

వారెందుకు అలా మాట్లాడుతున్నారు.  కావాలంటే చేవెళ్ల వెళదామనండి.  అక్కడున్న కాంగ్రెస్ సర్పంచులను అడుగుదాము.  నేను ఈ సందర్భంగా ఒక్కటే చెబుతున్నాను.  వారిని మాతో రమ్మనమనండి.  ఆ తరువాత వారు చెప్పిన చోటకి వెళదామని చెప్పండి.  ఈనాడు ఈ స్కీమ్ చాలా మంచి స్కీమ్.  ఈ మంచి స్కీమ్‌కు అడ్డుపడాలనే ఉద్దేశ్యంతో, డెవలప్‌మెంట్ అయితే వారి ఇన్‌ఫ్లుయన్స్ పోతుందనే ఉద్దేశ్యంతో అంటున్నారు. ఈనాడు కేంద్రప్రభుత్వంలో వాజ్‌పేయిగారు ప్రవేశపెట్టిన ఈ పథకానికి చాలా మంచి స్పందన వస్తోంది.  ఎక్కడయినా పొరపాట్లు జరిగితే సంబంధించినవారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

కొన్ని చోట్ల అధికారులు మిస్‌యూజ్ చేస్తున్న సంగతి తెలుసు. మావద్ద ఒక అధికారి ఆ విధంగా చేస్తే ఆయనను పట్టించాము. సస్పెండ్ చేశాము. కాబట్టి జనరల్ ప్రిన్సిపుల్‌ని ఎలా ఇంప్లిమెంట్ చేయాలి. లోకల్ సర్పంచులను ఎలా ఇన్‌వాల్వ్ చేయాలిఅని చూడాలి. త్వరగా పని చేయించడం చూడాలి. ఆ విధంగా చేయాలి. ఈ సందర్భంగా ఒక విషయం చెబుతాను. బార్యాభర్తలు ఇద్దరు పని చేస్తే రోజుకు 20 కిలోల బియ్యం వస్తుంది. నెలకు 6 బస్తాల బియ్యం వస్తుంది. లోకల్‌గా వారు ఏమి చేస్తున్నారనేది ఆలోచన చేయాలి. ప్రాక్టికల్‌గా అర్థం చేసుకోవాలి. స్కీమ్‌ను అడ్డుపెట్టి ఇది జరగకుండా ముందుకు పోవాలి, దీని మీద బురద చల్లాలని చేయడం మంచిది కాదు. ఇంతకు ముందు మా సభ్యులు మాట్లాడినది, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే ఈ స్కీమ్ వచ్చిందని చెప్పారు. కేంద్రంల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంత డబ్బు ధాన్యానికి కట్టించలేదని వారు గుర్తుంచుకోవాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఇక్కడ కొన్ని విషయాలు చెప్పారు. నేను ఇంతకుముందు స్పష్టంగా చెప్పాను. ఇప్పటివరకూ 23 మంది ప్రభుత్వ ఉద్యోగులపై చర్య తీసుకొని వారిని సస్పండ్ చేయడం జరిగింది. అన్ని ఎంక్వయిరీలు జరుగుతున్నాయి. నేనొక డెడ్‌లైన్ ఇచ్చాను. ఒక నెల లోపల ఎంక్వయిరీ పూర్తి చేసి డిస్‌మిస్ చేయమన్నాము. ఉద్యోగం నుండి తీసివేయమన్నాము. క్రిమినల్ కేసులు పెట్టమంటున్నాము. 27 చౌకధర దుకాణాల డీలర్లను సస్పెండ్ చేసాము. వారిని ప్రాసిక్యూట్ చేసి పర్మనెంట్‌గా వారి నుండి చౌకధర దుకాణాలను తీసివేస్తున్నాము. 14 రైస్ మిల్లులకు శాశ్వతంగా లైసెన్సులు క్యాన్సిల్ చేస్తున్నాము. వారిని ప్రాసిక్యూట్ చేస్తున్నాము. 15 మందిని ఇప్పటికే అరెస్ట్ చేశాము. ఈనాడు కొంత మంది మాట్లాడారు. హరిబాబుగారు మాట్లాడారు. గోడౌన్ లేకుంటే కేంద్రప్రభుత్వం పెట్టుకోలేకఇచ్చారని నోముల నర్సింహయ్య చెప్పారు. ఇందులో వాస్తవం లేదు.

ఈ రోజు మన రాష్ట్రంలో బాయిల్డ్ రైస్ 17 లక్షల టన్నుల స్టాక్ ఉంది. రా రైస్ లేదు. పని అవుతునే కూపన్ ఇస్తున్నాము. దానిని తీసుకువెళ్లి చౌకధర దుకాణంలో చూపించి బియ్యం తీసుకుంటున్నారు. ప్రతి ఒక పనికి ఎస్టిమేట్ తయారుచేయడం తరువాత ఎంత బియ్యం ఇస్తారు, ఎంత డబ్బు ఇస్తారు, ఎంతవరకూ మొదలైనవన్నీ వ్రాసుకోవడం జరుగుతుంది. సర్పంచ్‌కుగాని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌వారికిగాని కూపన్స్‌ఇస్తాము. ఆ కూపన్స్ లేబర్స్‌కు ఇస్తారు. వారు చౌకధరల దుకాణాలలో బియ్యం తీసుకుంటారు. మళ్లీ అవన్నీ యంఆర్‌వొ దగ్గరకు వెళతాయి. ప్రతి ఒక వర్క్‌కి కొంత డబ్బు ఇచ్చాము, ఇన్ని కూపన్స్ ఇచ్చామని ఉంటుంది. అన్ని కూపన్స్ అకౌంట్‌ఫర్ చేసి ఎక్కడా ఒక్క కిలో కూడా మిస్‌యూజ్ కాకూడదని చాలా స్పష్టంగా చెప్పాము. ఈ రోజు రాష్ట్రంలో బియ్యం లేక చాలా చోట్ల ఇవ్వలేకపోతే కావాలనే రాజకీయంగా ఏదో మాట్లాడవచ్చునని నోముల నర్సింహయ్యగారు మాట్లాడడం మంచిది కాదు.

రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, ఎప్ప టినుండో ఫుడ్ ఫర్ వర్క్ ఉంది, కొత్తది కాదని అన్నారు. ఈ సంవత్సరం కరువు క్రింద ఫుడ్ ఫర్ వర్క్ ఇచ్చారు. ఏ రాష్ట్రంలోనూ ఫుడ్ ఫర్ వర్క్ లేదు. మనకు ఇచ్చిన తరువాత కర్ణాటకవారు క్లెయిమ్ చేశారు. వారికి ఒక లక్ష టన్నులు ఇచ్చారు. దానిని ఇంకా వారుఖర్చు పెడుతున్నారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే, మంచి పని చేసినప్పుడు కూడా ఒక్క మంచి మాట వారి నోటి నుండి రాకపోవడం ఎంత బాధాకరమో ప్రజలందరూ చూస్తున్నారు. నోముల నర్సింహయ్యగారు ప్రతిరోజూ పేదవారు, పేదవారని అంటారు. ఇదేనాఅని వారిని తమ ద్వారా అడుగుతున్నాను. ఊరికే అబ్‌స్ట్రక్షన్ ఉందనిఅంటూ, కేంద్రంలో ఉండే బిజెపి గవర్నమెంట్ గురించి ఏమో మాట్లాడాలిఅని తెల్లవారితే, మధ్యాహ్నం, రాత్రి ఇదే పని తప్ప వారు ఏమీ చేయలేకపోతున్నారు. ఊరికే అక్కసు మంచిది కాదు. వారి ఆరోగ్యం పడిపోతుంది. దయచేసి అర్థం చేసుకోమని నోముల నర్సింహయ్యగారిని తమద్వారా కోరుతున్నాను.

మ. 1.50

నేను చాలా స్పష్టముగా చెప్పాను. ఈ రాష్ట్రములో, కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు వెళ్లి పని అడిగితే, వారికి పనివ్వలేదని ఎక్కడైనా చెప్పమనండి. నేను రెండు నిమిషాల్లో పని ఇప్పిస్తాను. ఏ పార్టీ సర్పంచులైనా సరే తప్పకుండా చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. డిపార్ట్‌మెంట ల్ వర్క్స్ కూడా ఇచ్చి వారినే చేయమన్నాము. 'ఆర్గనైజేషన్ ' అన్నందుకు, పదే పదే తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేషన్ అని వారంటే ప్రజలు నమ్ముతారని అనుకొంటే పొరపాటు. వారు ఆ విధంగా వక్రీకరించి మాట్లాడడం చాలా బాధాకరంగా ఉంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, త్రాగునీటి సంఘం, వనసంరక్షణ సమితి, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీల్లో చాలా పనులు ఉన్నాయని, వారికి పని ఇచ్చామే తప్ప ' ఆర్గనైజేషన్ ' అంటే వేరే ఆర్గనైజేషన్ కాదు. ఈవెన్ ఎన్.జి.ఓ. కాదు, కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, కమూనిస్ట్ పార్టీ కాదని మరోసారి చెపుతున్నాను. పర్మనెంట్ వర్క్స్ చేయాలని అనుకొంటున్నాను. మన దగ్గర ఉన్న డబ్బులతో టై అప్ చేశాము. ఇంకా ఎక్కువ టై అప్ చేసి, శాశ్వతంగా పెద్ద పనులు చేయాలని అనుకొంటున్నాము. ప్రతిపక్ష నేత మాట్లాడుతూ, ఏదైనా మ్యాచింగ్ గ్రాంటు ఉండి, పర్మనెంట్ వర్క్ ఉంటే తప్ప ఖర్చు చేయడం లేదని అన్నారు. పనికి ఆహార పథకంలో రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి ఆస్థులు క్రియేట్ చేయడం, రెండవది పేదవారికి సహాయం చేయడం. ఈ రోజు అందరికి ఉపాధి లేదు. కేంద్రం రైస్ ఇస్తామని అన్నా, మీరు మాత్రం ఖర్చు చేయకుడదు, ఖర్చు చేస్తే, మీకే మంచి పేరు వస్తుందనేమో, మేము ఇప్పుడు అడ్డు పడతామనే ఆటిట్యూడ్ మీకు (కాంగ్రెస్) ఉండడం మంచిది కాదు. మన దగ్గర ఉన్న డబ్బు ఉపయోగించుకొని మ్యాచింగ్ గ్రాంటు పెట్టుకొన్నాము. ఎక్కడైన సరే, డబ్బు లేకపోతే రోడ్లు ఫామ్ చేసుకొంటున్నాము. తప్పేమిటి ? రోడ్లు, అప్రోచ్ రోడ్లు లేవు. వీటిని చేసుకోవచ్చు. ఇటువంటి పనులు చేసుకొని, శాశ్వత ఆస్థులను క్రియేట్ చేయవచ్చు. రెండు, మూడు మాసాలు పని చేసుకొంటే, కొంత బియ్యము మిగులుతుంది. బియ్యము ధరలు కూడా కంట్రోలౌతాయి. రాబోయే రోజులో పేద వాడు రెండు పూటల తిండి తింటాడు. అది నచ్చని పరిస్థితి వారిలో ఉంటే చాలా బాధకరమని తెలియజేస్తున్నాను. శాశ్వతముగా ఆలోచిస్తే, 120 కోట్ల రూపాయిలు వరల్డ్ బ్యాంకు ఎ.పి.ఆర్.పి. క్రింద నాలుగు వేల చెరువులకు గాను ఇచ్చింది. పోయిన సంవత్సరం కొంత చేశాము. ఇంకా చేయాల్సి ఉంది ఆ విధంగా మ్యాచింగ్ గ్రాంట్ క్రింద రిక్వెస్ట్ చేశాము. వరల్డ్ బ్యాంకు వారు ఒప్పుకొన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో పర్స్యూ చేస్తున్నాము. అది వస్తే, రెండు మ్యాచింగ్ క్రింద పెట్టుకొని, మైనర్ ఇరిగేషన్ క్రింద పనులు చేయడానికిఅవకాశం ఉంటుంది. 'నాబార్డు' ద్వారా పోయిన సంవత్సరం వంద కోట్ల రూపాయలు తీసుకు వచ్చాము. రూ. 20 కోట్లు ఖర్చు అయ్యాయి. ఇంకా రూ. 80 కోట్లు ఉంది. పంచాయితీరాజ్ చెరువులు రేపేర్స్‌కి పెట్టుకొంటున్నాము. అవసరమైతే మ్యాచింగ్ గ్రాంటు క్రింద రైస్ పెట్టుకొంటామని తెలియజేస్తున్నాను. మనం కొన్ని పనులను ఆర్గనైజేషన్స్‌కి ఇచ్చాము. ఒక ప్రొఫెషనల్ బాడీగా గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వారికి అప్పజెప్పి పది శాతం వర్క్స్ ర్యాండమ్‌గా రాష్ట్రం మొత్తం మీద వెరిఫై చేయమన్నాము. ఆ రిపోర్టు హౌజ్‌లో పెట్టమంటే కూడా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. ఎక్కడా, ఎవరూ, మోసం చేయడానికి ఆస్కారం లేకుండా పనులు చేస్తున్నాము. విజిలెన్స్‌ని, ఇంటెలిజన్స్‌ని యాక్టివైజ్ చేశాము. క్వాలిటీ సెల్ చూడడానికి కలెక్టర్‌కి బాధ్యతలను అప్పజెప్పాము. కంప్లయింట్స్ సెల్ ఏర్పాటుచేసి నేనూ పర్యవేక్షిస్తున్నాను. ఈ ఏజన్సీల ద్వారా వెరిఫై చేయిస్తున్నాము. ఈ విధంగా మేము చేస్తుంటే మీరు హౌజ్ కమిటి అడుగుతున్నారంటే ఈ స్కీమ్ రాకూడదనే ఉద్ధేశ్యం మీకు ఉన్నట్లు కనిపిస్తోంది. ముత్యంరెడ్డి గారు, చిన్నారెడ్డి గారు ఏవో రెండు, మూడు కేసుల గురించి చెప్పారు. హౌజ్ కమిటి వేయమంటే ఎట్లా ? కాంగ్రేస్ ఎమ్.ఎల్.ఏ. లు మా దగ్గరకు వచ్చి మా జిల్లాల్లో మంచి పనులు చేశామని, ఇంకా బియ్యం రాలేదని, బియ్యం ఎప్పుడు వస్తాయని అడిగారు. మీ ఎమ్.ఎల్.ఏ.ల మనస్సులో ఒక మంచి అభిప్రాయం ఉంది. కానీ కాంగ్రేస్ పార్టీ, రాజశేఖరరెడ్డి గారు ఒక స్టాండ్ తీసుకొన్నారు, కాబట్టి వారు ఆ విధంగా మాట్లాడుతున్నారు. రేపు,ఈ శాసనసభ సమావేశాలు ముగిసిన వెంటనే మీరు మీ మీ నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలు ఏ విధంగా అపార్ధము చేసుకొంటారో మీరు చూస్తారని తెలియజేస్తున్నాను. 8 లక్షల 50 వేల టన్నుల బియ్యం రూ.8 చొప్పున తీసుకొంటే సుమారు రూ.650 కోట్ల విలువైన బియ్యము మనకు వచ్చాయి. బి.పి.ఎల్. రేటు తీసుకొన్నా, రూ. 500కోట్ల విలువైన బియ్యం మనకు వచ్చాయి. ఈ రోజు మనం చూస్తే, 5 లక్షల 41 వేల పనులకు గాను 3లక్షల45 వేల పనులు మంజూరు చేశాము. 2 లక్షల 78 వేల పనులు కంప్లీటైనాయి. 7 లక్షల 50 వేల టన్నుల బియ్యం ఉపయోగించుకొన్నాము. 9 కోట్ల 17 లక్షల పని దినాలను పేద వారి కోసం క్రియేట్ చేశాము. ఆ విధంగా మనం ముందుకు

పోతున్నాము. ఇటువంటి కార్యక్రమాలు జరిపినప్పుడు, ఒకరో ఇద్దరో కక్కుర్తి పడడం వాస్తవం. అటువంటి వారిని వదిలే పరిస్థితి లేదు. ఈ కార్యక్రమంలో 23 మంది ఆఫీసర్స్ని సస్పెండ్ చేశామంటే, దీన్ని బట్టైనా మా చిత్త శుద్ధిని మీరు అర్థం చేసుకోవచ్చు. మీరు ఇన్ఫర్మేషన్ ఇవ్వండి, తప్పకుండా యింక్వయిరీ చేయించి తప్పు చేసిన వారిపై యాక్షన్ తీసుకొంటాము. కరువు వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి ప్రజలు కోల్పోయారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏమిచేసిందంటే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ రూరల్‌డెవలప్‌మెంట్ వారు ఈ రైస్‌ని కొని, వారి బడ్జెటులో అడ్జస్టు చేసుకొని, రైస్‌ని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తున్నారు. ఇలా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడానికే ఇది గానీ, అర్బన్ ఏరియాస్‌కి కాదు. వేరియస్ యాక్టివిటిలు అర్బన్ ఏరియాస్‌లో ఉన్నాయి. మేము కూడా అర్బన్ ఏరియాలకు ఇవ్వాలని అడిగాము. కానీ, వీలు కాలేదు. అర్బన్ ఏరియాల్లో కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టాలా అని ఆలోచిస్తున్నాము. ప్రభుత్వ పరంగా ఎట్లా ఆదుకోవాలో అట్లా ఆదుకొంటామని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం మనకు సహాయం చేసింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- కాంట్రిబ్యూషన్ 35శాతం కాకుండా 30 చేస్తే బాగుంటుంది.

## ప్రభుత్వ తీర్మానము
## పనికి ఆహారం పథకాన్ని వచ్చే వర్షాకాలం వరకు కొనసాగించాలని కోరుతూ

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- మీ సజషన్ గురించి ఆలోచిస్తాము. నేను ఇప్పుడు మీ అనుమతితో ఒక తీర్మానం ప్రవేశ పెడతున్నాను. ఈ తీర్మానాన్ని యునానిమస్‌గా అడాప్ట్ చెయ్యవలసిందిగా ఈ శాసనసభను కోరుతున్నాను.

''కరువు సహాయక చర్యలలో భాగంగా, 8లక్షల50వేల టన్నుల బియ్యాం కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, తక్షణమే నాలుగు లక్షల టన్నుల బియ్యం కేటాయించాల్సినదిగా, పనికి ఆహారం పథకాన్ని వచ్చే వర్షా కాలం వరకు కొనసాగించాలని, అందుకు కావాల్సిన అదనపు బియ్యాన్ని కేటాయించాలని, ఈ శాసనసభ కోరుతున్నది.''

CHAIRMAN: Resolution moved. The question is:

''కరువు సహాయక చర్యలలో భాగంగా 8లక్షల50వేల టన్నుల బియ్యాం కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, తక్షణమే నాలుగు లక్షల టన్నుల బియ్యం కేటాయించాల్సినదిగా పనికి ఆహారం పథకాన్ని వచ్చే వర్షా కాలం వరకు కొనసాగించాలని అందుకు కావాల్సిన అదనపు బియ్యాన్ని కేటాయించాలని, ఈ శాసనసభ కోరుతున్నది.''

(Pause)

The Resolution was adopted .

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.59 P.M to meet again at 8.30 A.M on Friday, the 21st December, 2001.)